

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

# ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

మంగళవారం 10-6-2025 పేజీలు: 20


## తాగునీటికి ఢోకా లేనట్టే..




- భవిష్యత్తు నగర అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు
- శరవేగంగా మూడు సర్వీస్ రిజర్వాయర్ల నిర్మాణం
- మూడు నెలల్లో అందుబాటులోకి వచ్చే అవకాశం
- బల్క్ వాటర్ మీద భారీగా పెరిగిన ఆదాయం
- మెట్రో నగరాలకంటే తక్కువకే పంపిణీ..
- అయినప్పటికీ నెలకు రూ.7 కోట్లు మేర ఆదాయ వృద్ధి

### భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా..



విశాఖలో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తాగు నీటి సరఫరాపై దృష్టిపెట్టాం. ఒకవైపు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల సామర్థ్యం పెంపుపైనే కాకుండా నీటి సరఫరా పైప్‌లైన్ మరమ్మతులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. పైప్‌లైన్లలో ఏదైనా సమస్య తలెత్తినా క్షణాల్లోనే వాటి మరమ్మతుకు చర్యలు చేపడుతున్నాం.

**మురళీకృష్ణ**, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
జీవీఎంసీ నీటి సరఫరా విభాగం

## ఉత్తరాంధ్ర టీడీపీలో ముసలం!





- పార్టీలో భగ్గు మంటున్న విభేదాలు..!
- పార్టీ వ్యవహార శైలిపై సీనియర్ల అసంతృప్తి
- పార్టీలోకి కొత్తగా వచ్చిన వారి వైపే అధిష్టానం మొగ్గు
- కీలక సమావేశాలలో సీనియర్లకు తగ్గిన ప్రాధాన్యత
- పార్టీ తీరుపై బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్న నేతలు
- తమకు న్యాయం జరగడం లేదంటూ వాపోతున్న వైనం
- ఉత్తరాంధ్రలో తప్పని వర్గ పోరు..!

(మేజర్ న్యూస్, విశాఖ బ్యూరో)

ఉత్తరాంధ్ర టిడిపిలో ముసలం ప్రారంభమైంది. టిడిపికి కంచుకోటగా ఉన్న ఉత్తరాంధ్ర లో సీనియర్ నేతలకు ప్రాధాన్యత తగ్గడంతో ఆ పార్టీలో లుకలుకలు మొదలయ్యాయి. పార్టీలో యువతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడంతోనే అసలు సమస్య మొదలయ్యింది. పార్టీ అధికారంలోకి వస్తే తమ రాజకీయ భవిష్యత్తు బాగుంటుందని ఆశించిన పార్టీ సీనియర్లకు మొండి చేయి ఎదురయింది. కనీసం పార్టీలో కూడా సరైన గుర్తింపు ఇవ్వకపోవడం పట్ల సీనియర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వీరిలో మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, దాడి వీరభద్ర రావు, బండారు సత్యనారాయణమూర్తి, కిమిడి కళా వెంకట్రావు వంటి నేతలు ఉన్నారు. వీళ్లంతా టిడిపిలో బాగా సీనియర్లు. కానీ దాడి వీరభద్రరావు మాత్రం వైసీపీలో చేరి అనంతరం తిరిగి టిడిపి గూటికి వచ్చారు. ఇందులో కొందరు పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు నమ్మకమైన వ్యక్తులుగా ఉండేవారు. వారితో ఎప్పటికప్పుడు టచ్ లో ఉండేవారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు తిరిగి పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు అందరు కలిసి పనిచేయాలని చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. ఆ పిలుపుతో టిడిపి నేతలు అందరూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. అయితే పార్టీ పరంగా కొన్ని ప్రజా ఉద్యమాలు చేసే సమయములో వైసీపీ ప్రభుత్వం ఉద్యమాలను ఎక్కడకక్కడ అణచివేసి టిడిపి నేతలపై కేసులు పెట్టి అరెస్టులు చేయించింది. దీంతో ఉత్తరాంధ్రకు చెందిన కొందరు టిడిపి నేతలు సైలెంట్ అయిపోయారు. ఒకానొక సమయంలో విశాఖ వస్తున్న చంద్రబాబు నాయుడుని వైసీపీ క్యాడర్ అడ్డుకొని తిరిగి వెనక్కి పంపించిన సంఘటన కూడా చోటు చేసుకుంది. అటువంటి పరిస్థితులలో వైసిపిని ఒంటరిగా ఎదుర్కోవడం కష్టమని భావించి జనసేన అలాగే బిజెపి పార్టీలతో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు సిద్ధమైంది. ఈ మూడు పార్టీలు ఏకం కావడంతో ఊహించిన విధంగా ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి టిడిపి నేతలకు అసలు కష్టాలు మొదలయ్యాయి. (తరువాయి 2వ పేజీలో)

## నకిలీ పోలీసుల దోపిడీ





- యువ జంటపై దాడి..!
- యూనిఫామ్‌లో వచ్చి మరి బెదిరింపులు..!
- అరెస్టులు చేస్తాం, బైక్ సీజ్ చేస్తామని బెదిరించిన నకిలీ పోలీసులు
- బలవంతంగా బాధితుల నుంచి రూ. 5000 లు తీసుకున్న పోలీసులు
- పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసిన జంట
- కేసు నమోదు చేసిన పోలీసులు
- ఇటీవలే పోలీసు అవతారంలో అనేకమంది కేటుగాళ్ళు బాగోతం వెలుగులోకి..!
- సీపీ దృష్టి సారించాలని బాధితుల వినతి

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

ఎక్కడ జరగలేని దారుణాలు, ఘోరాలు విశాఖలోనే చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రభుత్వం అధికారంలో ఉన్న జరగాల్సిన ఘోరాలు జరుగుతున్నాయి, నేరాలు కొనసాగుతున్నాయి. మహా విశాఖ నగరంలో మాయగాళ్లు మరింత రెచ్చిపోతున్నారు. మరి ముఖ్యంగా విశాఖ లో నకిలీ పోలీసుల హడావుడి ఎక్కువయ్యింది. కానిస్టేబుల్ నుండి ఐపీఎస్ అధికారుల పేరులతో అనేకమంది నగరంలో నకిలీ గాళ్ళు తిష్ట వేసుకొని కూర్చున్నారు. ఇటీవలే.. నకిలీ పోలీసు ఇన్స్పెక్టర్లు పేరుతో అనేకమంది భయభ్రాంతులకు గురిచేసి దోపిడీ కి తెగబడ్డారు. నిర్మానుష్య ప్రాంతాలను టార్గెట్ చేసుకొని ఆ ప్రాంతాలలో వెళ్లే వారిని బెదిరించి భయపెట్టి వారి వద్ద ఉన్న వెలువైన నగలను వస్తువులను నగదును దోచుకుంటున్నారు. గట్టిగా నిలదీసి అడిగితే అరెస్టు చేసి జైలుకు పంపిస్తాం అని బెదిరిస్తున్నారు. భౌతిక దాడులకు కూడా చేస్తున్నారు. (తరువాయి 7వ పేజీలో)

## గిన్నిస్ రికార్డ్ లక్ష్యంగా విశాఖలో యోగా ఏర్పాట్లు: కృష్ణబాబు



**విశాఖపట్నం, జూన్ 9, మేజర్ న్యూస్:** విశాఖలో వచ్చేనెల 21వ తేదీన జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని విశాఖపట్నం జిల్లాలో విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఆరోగ్య, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి. కృష్ణబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ జీ. వీరపాండియన్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌ల (తరువాయి 2వ పేజీలో)

## పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు షైనింగ్ స్టార్స్: మంత్రి డోలా



**విశాఖపట్నం, జూన్ 9, మేజర్ న్యూస్:** పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు సరికొత్త వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన షైనింగ్ స్టార్స్ -2025 కార్యక్రమని నిలుస్తుందని, జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఎంతో కసరత్తు చేసి, ఉన్నతంగా ఆలోచించి అందుబాటులోకి తీసుకొచ్చిన బృహత్తర కార్యక్రమని గుర్తు చేశారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కోసం ఉద్దేశించిన షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవం (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

## యెగా ఏర్పాట్లు: కృష్ణబాబు

సమక్షంలో, వచ్చే 21వ తేదీన జరిగే "యోగాంధ్ర" కార్యక్రమానికి సంబంధించి జిల్లాస్థాయి అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ, ఈ భారీ యోగా కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్లో స్థానం దక్కించుకునే అవకాశం ఉందని, అందుకే ప్రతి ఒక్కరు సమన్వయంతో బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. ప్రధాన వేదిక నుంచి భీమిలి వరకు జరిగే ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు విద్యుద్దీకరణ, ఇంటర్నెట్, ఎల్ఇడి స్క్రీన్‌లు, సీసీ కెమెరాలు, డ్రోన్లు, రవాణా, పార్కింగ్, త్రాగునీరు తదితర ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

## షైనింగ్ స్టార్స్: మంత్రి డోలా

విశాఖపట్టణం ఆంధ్రా యూనివర్శిటీ అంబేద్కర్ అసెంబ్లీ హాలులో సోమవారం అట్టహాసంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, విశిష్ట అతిథులుగా ఎంపీ శ్రీభరత్, విప్ గణబాబు, ఏపీ గ్రోవర్స్ అండ్ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హాజరయ్యారు. అతిథులంతా ముందుగా విద్యార్థులు ఏర్పాటు చేసిన డ్రీమ్, గ్రాటిట్యూడ్ వాల్స్ ను సందర్శించి అందులో విద్యార్థులు పేర్కొన్న అంశాలను పరిశీలించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం, అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని పేర్కొన్నారు. పిల్లల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు ఏ విధంగా తపన పడతారో విద్యాశాఖ మంత్రి లోకేశ్ కూడా అంతే తపన పడతారని, ఉత్తమ విద్యాభ్యాసం చేసిన ఆయన విద్యార్థుల కోసం షైనింగ్ స్టార్స్ అవార్డుల కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. పేద పిల్లల అభ్యున్నతి కోసం ఎన్నో చర్యలు చేపడుతున్నామని, ఇప్పటికే ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు నెల నెలా రూ.6వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు బట్టీ చదువులకు స్వస్తి పలకాలని, కాన్సెప్ట్ ఓరియెంటెడ్ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. తాత్కాలిక లక్ష్యాలపై కాకుండా దీర్ఘకాలిక లక్ష్యాలపై దృష్టి సారించాలని, వాటి సాధన కోసం కృషి చేయాలని హితవు పలికారు. విప్ గణబాబు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచీ విద్యాభ్యాసంలో చురుగ్గా ఉండి.. ఆక్స్ ఫర్డ్ లాంటి విద్యా సంస్థల్లో ఉన్నత విద్యను చదివిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ రూపొందించిన షైనింగ్ స్టార్స్ కార్యక్రమం బృహత్తరమైనదని అన్నారు. కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ విద్యా రంగంలో మౌలిక వసతులు కల్పించటంతో పాటు ఫలితాల సాధనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. విద్యార్థులను అభినందించేందుకు, సత్కరించేందుకు.. వారిలో ఆత్మ విశ్వాసం నింపేందుకు షైనింగ్ స్టార్స్ ను ప్రవేశపెట్టిన విద్యా శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మండలానికి ఆరుగురి చొప్పున అన్ని వర్గాల నుంచి మొత్తం 121 మందిని ఎంపిక చేశామని చెప్పారు. వారిలో పదో తరగతి వారు 83 మంది, ఇంటర్మీడియట్ వాళ్లు 38 మంది ఉన్నారని వివరించారు. ఒక్కొక్కరికి రూ.20వేల చొప్పున మొత్తం రూ.24,20,000 అందజేశామని వెల్లడించారు.

## పట్టణంలో యోగాంధ్ర ర్యాలీ



**చీపురుపల్లి జూన్ 9 మేజర్ న్యూస్:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలో భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమై మూడు రోడ్ల కూడలి వద్దకు చేరుకొని అనంతరం మానవహారం నిర్వహించారు. ర్యాలీలో యోగా చేయడం ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో డి ఎల్ డి ఓ హేమసుందర్రావు, ఎంపీడీవో ఎల్ త్రినాధరావు, ఏవో ప్రవీణ్ కుమార్, సచివాలయం సిబ్బంది, వెలుగు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటికి ఢోకా లేనట్టే...

(మేజర్ న్యూస్, విశాఖ బ్యూరో)

విశాఖలో తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా జీవీఎంసీ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసింది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్లాన్లు రూపొందించింది. ఇందుకోసం ప్రత్యేకంగా మూడు సర్వీస్ రిజర్వాయర్ల నిర్మాణ ం చేపట్టింది. దీంతో పాటు పైప్‌లైన్ మరమ్మతు సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అన్ని సౌకర్యాలను మెరుగుపర్చుకుంటోంది. ఒకవైపు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేయడమే కాకుండా మెట్రో నగరాల కంటే తక్కువకే బల్క్ వాటర్‌ను సరఫరా చేస్తూ గణనీయమైన ఆదాయ వృద్ధిని నమోదుచేసుకుంటోంది.

### శరవేగంగా సర్వీస్ రిజర్వాయర్లు నిర్మాణం

విశాఖ తాగునీటి అవసరాలకు రోజుకు 15 ఎంజీడీ నీరు అవసరం. ఈ నీరు తాటిపూడి, మేహాద్రిగెడ్డ, గోదావరి నుంచి సరఫరా అవుతోంది. అయితే భవిష్యత్తులో తాగునీటి అవసరాలకు అనుగుణంగా గాజువాక, ఎండాడ, పెందుర్తిలలో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఆరు నెలల్లో పూర్తి చేసే లక్ష్యంతో పనులు చేపడుతున్నారు. అలాగే త్వరలోనే నగరమంతా 24 గంటలు తాగునీటి సరఫరాకు జీవీఎంసీ నీటి సరఫరా విభాగం అధికారులు చర్యలు చేపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన అమృత్ 2.0లో పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే మురళీనగర్, మాధవధార ప్రాంతాల్లో ట్రయల్ రన్ కింద 24/7 నీటి సరఫరా చేస్తున్నారు. ఇంటింటికీ మీటర్లు ఏర్పాటు చేసి నీటి వినియోగాన్ని బట్టి బిల్లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ రెండు ప్రాంతాల్లో సరఫరా సక్రమంగా ఉండడంతో దీన్ని జిల్లా అంతటా అమలు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఆ అమృత్ స్కీం పనులు తుది దశకు చేరుకున్నాయి. త్వరలోనే నగరంలో ప్రతి ఇంటికీ ఈ కనెక్షన్ ఇచ్చే ఆలోచనలో అధికారులు ఉన్నారు.

### బల్క్ వాటర్‌తో ఆదాయం

ఒకవైపు తాగునీటి సరఫరాపై దృష్టి సారించిన జీవీఎంసీ నీటి సరఫరా అధికారులు.. మరోవైపు బల్క్ వాటర్‌పై ఆదాయాన్ని పెంచుకునే పనిలో నిమగ్నమయ్యారు. 2015 నుంచి గతేడాది వరకు బల్క్ వాటర్‌పై ధరలు పెంచలేదు. 2024లో స్వల్పంగా పెంచిన ధరతో జీవీఎంసీకి నెలకు రూ.7 కోట్ల మేరకు ఆదాయం పెరిగింది. 2015 నుంచి 2024 వరకు డిమెస్టిక్, బల్క్ వాటర్ వెయ్యి లీటర్లు రూ.60కి సరఫరా చేసేవారు. 2024 తరువాత 200 కిలో లీటర్ల వరకు రూ.60, 200 కేఎల్ నుంచి 400 కేఎల్‌కు రూ.70, 400 నుంచి 600కు రూ.80, 600 కేఎల్‌కు మించితే రూ.90 వసూలు చేస్తున్నారు. 2024 ముందు వరకు పాత ధర ప్రకారం బల్క్ వాటర్ మీద జీవీఎంసీకి రూ.60 ప్రకారం నెలకు రూ.13.5 కోట్లు ఆదాయం సమకూరేది. కొత్త రేట్ల ప్రకారం ఇపుడు రూ.రూ.19 నుంచి 20 కోట్లు వస్తోంది. ముంబాయి, హైదరాబాద్, బెంగుళూరు, ఢిల్లీలతో పోల్చుకుంటే తక్కువ ధరకే బల్క్ వాటర్ సరఫరా చేస్తున్నారు. అక్కడ రూ.140 నుంచి రూ.160 వరకు ఉంది. సగం ధరకు ఇస్తున్నా ఏడాదికి రూ.78 కోట్ల మేర గతంలోనే కంటే ఎక్కువ ఆదాయాన్ని సమకూర్చుకుంటోంది.

### తక్కువ సమయంలోనే మరమ్మతులు

గతంలో నగరానికి సరఫరా అయ్యే పైప్‌లైన్ మరమ్మతు చేయాలంటే ప్రహసనంగా మారేది. ప్రధానంగా కృష్ణాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ తాటిపూడి మధ్య, మేహాద్రిగెడ్డ రిజర్వాయర్‌కు సంబంధించి నరవ-కంపరపాలెం మధ్య సరైన రోడ్డు లేదు. దీంతో వాటి మధ్య పైప్‌లైన్ మరమ్మతు చేయాలంటే సిబ్బంది ఇబ్బందులు పడే వారు. అలాగే మరమ్మతులకు ఎక్కువగా సమయం పట్టేది. ఈ సమస్య పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టి వాటి మధ్య రూ.5 కోట్లతో బీటీ రోడ్లను అభివృద్ధి చేశారు. దీంతో గంటల్లోనే మరమ్మతులు పూర్తవుతున్నాయి. నీటి సరఫరాకు ఇబ్బందులు తొలగుతున్నాయి.

# ఉత్తరాంధ్ర టీడీపీలో ముసలం!

(మొదటి పేజీ తరువాయి)

చాలావరకు మంత్రి పదవులు అలాగే నామినేటెడ్ పోస్టులు జనసేన అదేవిధంగా బిజెపి నాయకులకు కేటాయించడం వలన కొంతమంది టిడిపి సీనియర్లలో అసంతృప్తి మొదలైంది.తమ వర్గానికి ఎటువంటి మేలు జరగలేదని టిడిపి సీనియర్ నేతలు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తుండటం విశేషం.పొత్తు ధర్మంలో భాగంగా టిడిపి కూడా కొన్ని త్యాగాలు చేయవలసిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే దీనికి సంబంధించి టీడీపీ కేడర్ కు చంద్రబాబు నాయుడు నచ్చ చెప్పడం జరిగింది.ఆయన ముందు అందరూ కూడా ఏమీ మాట్లాడకుండా తలాడించారు.తర్వాత మాత్రం స్థానిక పార్టీ సమావేశాలలో సన్నిహితులతో మిత్రులతో కుటుంబ సభ్యులతో తమ బాధను వ్యక్తపరుస్తూ పార్టీ తమను సరిగ్గా గుర్తించకుండా పూర్తిగా పక్కన పెట్టిందని అందరి వద్ద వాపోతున్నారు. అసలు గంటా శ్రీనివాసరావుకు మంత్రి పదవి కచ్చితంగా వస్తుందని అందరూ భావించారు. కానీ ఇక్కడ సీన్ రివర్స్ అయింది.హోం మంత్రిగా వంగలపూడి అనితకు ప్రాధాన్యత ఇవ్వడంతో గంటా శ్రీనివాసరావుకు మంత్రి పదవి కోసం లేకుండా పోయింద ని కింద నేతలే గుసగుసలు లాడుతున్నారు. చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పీకర్ పదవి ఇవ్వడం వల్ల కూడా విశాఖకు సంబంధించి మరొకరికి ఎటువంటి మంత్రి పదవి కూడా ఇచ్చే అవకాశం లేదని స్పష్టమైనది.అటు కిమిడి కళా వెంకటరావు పరిస్థితి కూడా అలాగే ఉంది.ఆయనకు పార్టీలో అసలు ప్రాధాన్యత లేదు. పార్టీ అసలు తనను గుర్తించడం లేదని ఆయన వాపోతున్నట్టు తెలుస్తుంది. ఇక వైసీపీ నుంచి టిడిపిలోకి వచ్చిన దాడి వీరభద్రరావు పరిస్థితి కూడా అలాగే ఉంది.అయితే ఆయన ఎటువంటి హామీతో టిడిపిలోకి చేరలేదని,వైసీపీ సిద్ధాంతాలు ఆ పార్టీ అధికారంలో ఉండగా చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాల నచ్చక దాడి వీరభద్రరావు ఆ పార్టీ నుంచి టిడిపిలోకి చేరారు. పార్టీ అధికారంలోకి వచ్చాక సీనియర్లను మాత్రం పూర్తిగా పక్కన పెట్టినట్లు చెప్పవచ్చు.పైన ఉదాహరించిన నలుగురు సీనియర్ నేతలే కాకుండా ఇంకా చాలామంది ఉత్తరాంధ్రలో సీనియర్ నాయకులు పార్టీ అధిష్టానం వ్యవహరిస్తున్న తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు.మినీ మహానాడు అలాగే మహానాడు కార్యక్రమాలలో కూడా కొందరు సీనియర్లకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వకపోవడం కూడా చర్చకు దారి తీస్తుంది. ఇప్పుడు యువతకు ఎక్కువగా మంత్రి పదవులు ఇవ్వడం జరిగింది. సీనియర్ లు అయినా కొందరు నాయకులు యువ మంత్రుల వద్దకు వెళ్లి తమ పనుల కోసం గంటలు కొద్ది వేచి ఉండడం అవమానంగా



భావిస్తున్నారు.మరి దారుణమేంటంటే కొందరు సీనియర్లకు ఎన్నికలలో ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వకపోవడం కూడా జరిగింది.పార్టీ తర్వాత వారికి ఏదో సర్ది చెప్పింది. అధికారంలోకి వచ్చాక సరైన అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది.పార్టీ అధికారంలోకి వచ్చింది సీనియర్లకు ఇచ్చిన హామీలను పార్టీ అధిష్టానం తుంగలో తొక్కింది.దీంతో కొంత మంది సీనియర్లు తమ అసంతృప్తిని బహిరంగంగానే వ్యక్త పరుస్తున్నారు. పలు సమావేశాలలో తమ గళాన్ని వినిపిస్తున్నారు. టిడిపి క్యాడర్లో అసంతృప్తి జ్వాలలు ఎప్పటికప్పుడు పెరుగుతున్నాయి. ఉత్తరాంధ్ర టిడిపి లో ముసలం ప్రారంభమైనట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో జీవీఎంసీ లో జరిగిన కార్పొరేటర్ ఎన్నికలలో టిడిపి చాలామంది కొత్త వాళ్లకు అవకాశం ఇచ్చింది. అప్పుడే పార్టీలో నేతల మధ్య రగడ మొదలయ్యింది. సీనియర్లను పక్కన పెట్టారంటూ కొందరు బాహటంగానే మాట్లాడారు. ఇప్పుడు రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో కూడా టిడిపి నుంచి మళ్లీ కొత్త వాళ్లకు ఛాన్స్ ఇవ్వాలని భావిస్తున్నట్లు ప్రచారం జరగడంతో టిడిపిలో అంతర్మథనం మొదలైంది.రాష్ట్రస్థాయి నాయకులకే పార్టీలో సరైన గుర్తింపు లేనప్పుడు ఇంకా వార్డు స్థాయి నాయకులకు పార్టీలో ఎలా అవకాశాలు వస్తాయి అంటూ కొంతమంది వాపోతున్నారు. ఏమైనా అంటే పొత్తు ధర్మంలో భాగంగా కొంత త్యాగం చేయాల్సిన అవసరం ఉందని అధిష్టానం చెబుతూ వస్తుంది.ఏదేమైనప్పటికీ కూడా ఉత్తరాంధ్ర టిడిపి సీనియర్లలో చాలామంది అధిష్టానం వ్యవహార శైలిపై మండి పడుతున్నారు. తమకు సరైన న్యాయం జరగలేదు అంటూ వాపోతున్నారు. పార్టీ అధిష్టానం అంతర్గతంగా నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తే కొంతమేరకైనా నష్ట నివారణ జరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.




## విమానాశ్రయంలో నారా లోకేష్‌న్ కలిసిన ప్రగడ



**అచ్యుతాపురం,జూన్ 9, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, మరియు ఆర్టిజిఎస్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు నారా లోకేష్ను విశాఖపట్నం విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు.

## కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి

### సీఐటీయూ ఆర్ రాము




**అచ్యుతాపురం, జూన్ 9, మేజర్‌న్యూస్:** ఈ సందర్బంగా జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ను కాపాడుతామని చెప్పిన మాటలు నీటి మూటలుగా మారాయి పోరాడుతున్న కార్మికులపై నిర్బంధం ప్రయోగించి కార్మిక హక్కులను హరించే విధంగా కూటమి చంద్రబాబు ,పవన్ ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తుంది ఇటువంటి విధానాలకు స్వస్తి చెప్పి స్టీల్ ప్లాంట్ కార్మికులను విధుల్లోకి తీసుకొని కార్మిక ప్రయోజనాలను కాపాడాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.

## చెత్త నుంచి సంపద కేంద్రాలు పరిశీలన




**దేవరాపల్లి, జూన్ 9, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తపెంట, వేచలం, ఎన్.జి. నగరం పంచాయతీలను ఇన్ ఛార్జ్ డిప్యూటీ ఎంపీడీఓ అనంత ఉమాదేవి సోమవారం సందర్శించారు. చెత్త సంపద తయారీ కేంద్రాలను పరిశీలించి, షెడ్ నిర్వహణ, తయారుచేసిన సేంద్రియ ఎరువుల అమ్మకం తదితర అంశాలపై సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులతో చర్చించారు. సచివాలయ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రొంగలి వెంకటరావు (నీలమ ), సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రతిభ అవార్డు నవదీప్ సూర్య కు అభినందనలు



**మునగపాక, జూన్ 9, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పదవ తరగతిలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రకటించిన సైనింగ్ స్టార్ అవార్డుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాగలాపల్లి, కి చెందిన పి నవదీప్ సూర్య ఎంపిక కావడం జరిగినది. ఈ విద్యార్థికి జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ సీఎం రమేష్, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా 20వేల నగదు, మెడల్ మరియు సర్టిఫికెట్ అందజేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్మల్ల సురేంద్ర, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, హై స్కూల్ కమిటీ చైర్మన్ పొలమరశెట్టి మురళి నూకలయ్య పాల్గొన్నారు . ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రైవేటు కార్పొరేట్ స్కూలుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని అన్నారు విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, పాల్గొన్నారు

## వైసీపీ నుంచి జనసేనలో చేరికలు



**మునగపాక, జూన్ 9, మేజర్‌న్యూస్:** మండలంలో వెంకటాపురం గ్రామంలో సుందరపు ధనలక్ష్మి ఆధ్వర్యంలో సుమారు 50 మంది వైసీపీ కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమక్షంలో జనసేన పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు, కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు వైసీపీ కార్యకర్తలకు నచ్చి మన జనసేన పార్టీలో జాయినింగ్ అవుతున్నారని, మొన్న రాజుపేట గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు మన జనసేన పార్టీలో జాయిన్ అయినా విషయం తెలిసిందే, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతిపక్షం లో పోటీ చేసే అభ్యర్థులు లేకుండా చెయ్యాలని అన్నారు, ఈ కార్యక్రమంలోమండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరుశురాం, కాళ్ల చంద్రమోహన్, మొల్లేటి ఆనంద్,ఆడారి శ్రీకాంత్,కోయిలడ గంగాధర్, ఎల్లపు సంతోష్, కర్రి వాసు,వీర మహిళ సరోజిని, సరస్వతి తదితరులు పాల్గొన్నారు

## షైనింగ్ స్టార్ అవార్డులు అందుకున్న విద్యార్థులు



**దేవరాపల్లి, జూన్ 9, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి మండలానికి చెందిన ఆరుగురు విద్యార్థులు అనకాపల్లిలో నిర్వహించిన షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి రవీంద్ర, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీ వి జి కుమార్ చేతుల మీదుగా మెడల్, ప్రశంసా పత్రం, రూ.20వేలు చెక్కును అందుకున్నారు. అవార్డులు అందుకున్న వారిలో గుంపాన ఉదయ్ కుమార్ (590), ముకుర్తి దేవానంద్(578), బి.హర్షిత (567), చెరుకూరి మౌనిష(560), శ్రీనాథ జయకృష్ణ (549), పెంట జయశ్యామ్ కుమార్(521) ఉన్నారు. 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ప్రభుత్వం అందించిన ప్రోత్సాహకాలను అందుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 14 ఫిర్యాదులు



**నర్సీపట్నం, జూన్ 9, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో భాగంగా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు పరిష్కారం చూపడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని నర్సీపట్నం ఆర్డిఓ వి వి రమణ అధికారులను ఆదేశించారు. ప్రజలు అందించే వినతులను అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య పూర్వాపరాలు తెలుసుకొని ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 14 ఫిర్యాదులు అందా యి. ముఖ్యంగా భూ సమస్యలపై ఫిర్యాదులు అందుతున్నాయని కార్యాల య సిబ్బంది తెలిపారు . కాగా సోమవారం నాటి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులలో భూ సమస్యలకు . వితంతువు పెన్షన్. సరిహద్దు తగాదాలు. ఉన్నాయి. కుటుంబ గొడవలు. రేషన్ కార్డులు , సంక్షేమ పథకాల కోసం ఫిర్యాదులు స్వల్పంగా వచ్చాయి. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎల్ రామారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల అవగాహన ర్యాలీ



**పరవాడ, జూన్ 9 ,మేజర్‌న్యూస్:** అర్హత కలిగిన ఉపాధ్యాయులు, అన్ని వసతులతో కూడిన ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించాలని అవగాహన కల్పిస్తూ మేజిక్ బస్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వాడ చీపురుపల్లి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ప్లకార్డ్ లతో నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ మాజీ చైర్మన్ పెదపాటి పద్మావతి మాట్లాడుతూ నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్, యూనిఫాం, షూస్, రుచికరమైన నాణ్యమైన మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నారన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా గుణాత్మకమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించడానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో మ్యాజిక్ బస్ సంస్థ నుండి గాయత్రి, మండల స్వప్న, వసంత, నిర్మల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఠాగూర్ లాబరేటరీ ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలి

### సిఐటియు నాయకులు గని శెట్టి డిమాండ్




**పరవాడ, జూన్ 9, మేజర్‌న్యూస్:** పరవాడ ఫార్మాసిటీలో ఠాగూర్ లాబరేటరీ లో ఆదివారం రాత్రి జరిగిన విష వాయువులు పీల్చడం వలన సింహాచలం అనే కాంట్రాక్ట్ కార్మికుడు అస్వస్థతకు గురయ్యారు. దీనిపై సమగ్ర విచారణ చేసి సింహాచలం కోలుకునే వరకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పరిశ్రమ గేటు వద్ద మీడియాతో మాట్లాడుతూ సింహాచలం క్లీనింగ్ పనులు నిర్వహిస్తూ ఎండిసి సాల్వెంట్తో క్లీనింగ్ చేస్తున్న సందర్భంలో వాయువు విడుదలై అస్వస్థతకు గురైనట్లు కార్మికులకు తెలిపారని దీనికి కారణం పై సమగ్రమైన విచారణ చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. సింహాచలం కోలుకునే వరకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అలాగే ఆయనకి వైద్య కాలంలో పూర్తిస్థాయి వేతనం చెల్లించాలని గని డిమాండ్ చేశారు. కూడా ఈ పరిశ్రమలో జరిగిన ప్రమాదంతో 39 మంది అస్వస్థత గురయ్యారని భద్రతా ప్రమాణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కార్మికులకు న్యాయమైన భద్రతా పరికరాలు ఇవ్వాలని సక్రమమైన మాస్కులు అందించాలని డిమాండ్ చేశారు.

## యోగాతో శారీరక మానసిక ఆరోగ్యం



**బాడంగి, జూన్ 9, మేజర్ న్యూస్:** ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో, మండలంలోని లక్ష్మీపురం పంచాయతీలో సోమవారం యోగాంధ్ర కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం కూటమి ప్రభుత్వం మరియు కలెక్టర్ ఆదేశాల మేరకు, రాష్ట్ర టీడీపీ ఎస్.టి. సెల్ జనరల్ సెక్రటరీ, గజరాయుని వలస ఎంపిటిసి పాలవలస గౌరు, గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించారుఈ సందర్భంగా ఎంపీటీసీ గౌరు మాట్లాడుతూ "యోగాను ప్రతిరోజూ దినచర్యలో భాగం చేసుకుంటే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. యోగాపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి. గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి ప్రేరణతో, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని, రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సమగ్ర ప్రణాళిక చేపట్టారు" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు చేసి గ్రామంలో ప్రజలకు యోగ పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.

## విజన్-2047 సాధనకు సమిష్టిగా కృషి చేద్దాం




**నెల్లిమర్ల, జూన్ 9, మేజర్ న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు రూపొందించిన విజన్-2047 సాధనకు సమిష్టిగా కృషి చేద్దామని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విజన్-2047 నెల్లిమర్ల నియోజకవర్గ కార్యాలయాన్ని ఎమ్మెల్యే సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. విజన్ లక్ష్యాలను అధికారులకు వివరించారు. ప్రత్యేకాధికారి డి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ రామకృష్ణ రాజు, తహశీల్దార్ సుదర్శనరావు, నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, జనసేన పార్టీ నాయకులు చనమల్లు వెంకటరమణ, యడ్ల గోవిందరావు, అప్పికొండ రవికుమార్, రవ్వా నాని, కరుమజ్జి గోవింద్, భాస్కర్ పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్ సాహితికి హోంమంత్రి అనిత చేతుల మీదుగా పురస్కారం



**పూసపాటిరేట, జూన్ 9, మేజర్ న్యూస్:** మండలంలోని కోనాడ జపి ఉన్నత పాఠశాలకు చెందిన సాహితికి హెూంమంత్రి అనిత చేతులమీదుగా సోమవారం ప్రత్యేక పురస్కారాన్ని అందుకున్నారు స్థానిక కలెక్టరేట్లో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, కలెక్టర్ అంబేద్కర్ సమక్షంలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన వారిని సైనింగ్ స్టార్స్ గా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవార్డులను అందించగా, అందులో భాగంగా కోనాడ జపి ఉన్నత పాఠశాలకు చెందిన సాహితీ పూసపాటిరేగ మండలంలోనే అత్యధిక మార్కులు సాధించి మండల టాపర్ గా నిలవడంతో సాహితీని అభినందిస్తూ హెూం మంత్రి అనిత ప్రశంసా పత్రంతో పాటు పురస్కారాన్ని అందిస్తూ అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో ఉన్నత చదువులు చదివి రాష్ట్ర ప్రతిష్టను ఇనుమడింప చేయాలని ఈ సందర్భంగా సాహితీని మార్గ నిర్దేశం చేశారు.

## సంపూర్ణ ఆరోగ్యం... యోగాతోనే సాధ్యం



**తెర్లాం జూన్ 9 ( మేజర్ న్యూస్):** ప్రతి మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలంటే అది యోగాతోనే సాధ్యమని తెర్లాం మండల తాసిల్దార్ జి హేమంత్ కుమార్ పిలుపునిచ్చారు సోమ వారం మండల కేంద్రం నుంచి గ్రామంలోకి భారీ ర్యాలీ నిర్వహిం చారు ఈ సందర్భంగా ఎంపీడీవో రేగి రాంబాబు మండల విద్యాశాఖ అధికారి త్రినాధ రావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ మానవహారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తాసిల్దార్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మనిషి ఆరోగ్యం కోసం ఉదయాన్నే యోగా కార్యక్రమాన్ని చేసిన వారికి ఎలాంటి అనారోగ్యాలు రావని అన్నారు. ముఖ్యంగా 40 ఏళ్ల దాటిన ప్రతి ఒక్కరు యోగాను నేర్చుకోవాలని తద్వారా ఆరోగ్య భద్రత కల్పించుకోవాలని కోరారు. అదే విధంగా ఎంపీడీవో రేగి రాంబాబు విద్యాశాఖ అధికారి జె .త్రినాధ రావు లు మాట్లాడుతూ ఈనెల 21న దేశవ్యాప్తంగా జరగనున్న యోగ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరుగునుందని ఆ కార్యక్రమాన్ని కూడా విజయ వంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు .కార్యక్రమంలో పలు ప్రభుత్వ ప్రైవేటు సంస్థల అధి కారులు అనధికారులు రెవెన్యూ మండల పరిషత్ విద్యా కార్యాల యాల సిబ్బంది గ్రామ సచివాలయ ఉద్యోగులు అంగన్వాడీలు వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు ర్యాలీలో పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 యాక్షన్ ప్లాన్ యూనిట్‌ను ప్రారంభించిన చైర్మన్ శరత్



**బొబ్బిలి, జూన్ 09: మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆదేశాల ప్రకారం అలాగే బొబ్బిలి శాసనసభ్యులు యొక్క సూచనలు మేరకు బొబ్బిలి ఎంపీడీవో ఆఫీస్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర 2047 బొబ్బిలి విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ను సోమవారం ప్రారంభించారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ ఆర్. శరత్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు, మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి, తహసీల్దార్ ఎం. శ్రీను, ఎంపిడిఓ పి. రవికుమార్ పాల్గొన్నారు.




# మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం



**పూసపాటిరేగ, జూన్ 9, మేజర్ న్యూస్:** 10 ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రీతిపి కనుబారిచిన సైనింగ్ స్టార్స్ కార్యక్రమానికి పార్వతిపురం విచ్చేసిన సందర్భంగా విజయనగరం బైపాస్ రహదారి వద్ద విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు సోమవారం ఘన స్వాగతం లభించింది. మంత్రి లోకేష్ కు ఎం ఎస్ ఎం ఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో పాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మంత్రికి ఘన స్వాగతం పలికిన వారిలో ఉన్నారు మంత్రి లోకేష్ కు పలురు మహిళలు హారతుల పట్టి విజయ తిలకం దిద్దారు నియోజకవర్గానికి చెందిన తెలుగు యువత తమ్ముళ్లతో పాటు నాయకులు కార్యకర్తలు కూడా లోకేష్ ను కలిసేందుకు భారీగా ర్యాలీలను నిర్వహించారు.

ఈ సందర్భంగా లోకేష్ అక్కడ విచ్చేసిన జన సందోహం మధ్య ప్రజల నుంచి అర్జీలను కూడా స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు లోకం నాగ మాధవి, అతిధి విజయ గజపతి, కళా వెంకట్రావు, కోళ్ల లలిత కుమారి, మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు, విజయనగరం జిల్లా తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు కిమిడి నాగార్జున జిల్లా చెందిన పలువురు నాయకులు, తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

# పిల్లల నడవడిక చాలా ముఖ్యం

## షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవంలో హోంమంత్రి అనిత



**విజయనగరం కలెక్టరేట్, జూన్ 09 , మేజర్ న్యూస్:** చదువు, కుటుంబం, కెరీర్ తో పాటు పిల్లలకు మంచి నడవడిక కూడా ముఖ్యమని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పిల్లలు కోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేస్తారని, పిల్లలు విజయం వెనుక తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంటుందని, తల్లి దండ్రులే పిల్లలకు మంచి స్నేహితులని ఆమె తెలిపారు. విజయనగరం వై జంక్షన్ వద్ద ఎస్ కన్వెషన్ లో జరిగిన షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానం కార్యక్రమంలో హెూం మంత్రి ముఖ్య ఆతిధిగా పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్ధులకు అవార్డులను ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు చదువే భవిష్యత్తు, చదువే పెట్టుబడియని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే మార్గంలో జాగ్రత్త వహించాలని సూచించారు. మన కళ్ళ ముందు కనపడే గొప్ప వారి నుండే స్ఫూర్తి పొందాలని అన్నారు. విద్యార్థుల ప్రయాణంలో అనేక మంది కలుస్తారని, కొంత మంది కొన్ని రకాలుగా ప్రభావితం చేస్తారని, పిల్లలు జాగ్రత్త వహించి మంచిని గ్రహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని, విద్య విలువ తెలిసిన విద్యా శాఖా మంత్రి లోకేష్ వారిని ప్రోత్సహించడానికే ఈ అవార్డులను, నగదును అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రూపొం దించిన విజన్ 2047 తో రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని, రాష్ట్రం దేశం లోనే అగ్రగామిగా నిలుస్తుందని, దానిని మీ తరం వారంతా చూస్తారన్నారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన 158 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికీ 20 వెలు చొప్పున చెక్కును, ప్రశంసా పత్రాన్ని, మెడల్ ను బహుకరించారు. ఇందులో 106 మంది బాలికలు , 52 మంది బాలురు ఉన్నారు. 93 మంది ప్రభుత్వ సంస్థల నుండి కాగా 65 మంది ప్రైవేటు సంస్థల నుండి ఎంపిక కాబడ్డారు. విద్యార్థులందరికీ అవార్డులను అందించిన తర్వాత వారితో కలసి మంత్రి అనిత సహా పంక్తి భోజనం చేసారు.




## మహిళల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోండి

**పోలీసులకు పిర్యాదు చేసిన సర్పంచ్ కృష్ణవేణి, ఆమె అనుచరులు**




**కొత్తూరు, జూన్ 9, మేజర్‌న్యూస్:** రాజధాని మహిళలలు వేశ్యలని సంభోదిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసు కోవాలని కోరుతూ మండల కేంద్ర మైన కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణ వేణి, ఆమె అనుచరులు కొత్తూరు పోలీసులకు పిర్యాదు చేశారు.సాక్షి మీడియా చానల్ ముసుగులో కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజు లు అమరావతి రైతులను కించపరుస్తూ వేశ్యలు గా అనుచిత వ్యాఖ్యలు చేశారని,ఇటువంటి వారిని ప్రోత్సహిస్తున్న సాక్షి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని తెలుగు మహిళలు డిమాండ్ చేశారు.రాజధాని అభివృద్ధి వారికి కన్పించడం లేదా అని ప్రశ్నించారు.సర్పంచ్ కృష్ణవేణి తో మాజీ ఉప సర్పంచ్ చోడవరపు శైలజ,ముగితి లక్ష్మీ, సంధ్యారాని, సుజాత,సర్పంచ్ ప్రతినిధి లక్ష్మణ రావు , ఆగతముడి మాధవరావు ,చింతాడ కోటి, మాతల గాంధీ, టోంపల తిరుపతి రావు,,ముగితి కృష్ణ ,పెద్దిన కులశేఖరాల్వార్ ,కోపరేటివ్ సొసైటీ మాజీ డైరక్టర్ కుంచాల నూకరాజు, సి హెచ్ రాము తదితరులు పాల్గొన్నారు.

## మా భూమి ఆక్రమించుకున్న వారిపై చర్యలు చేపట్టండి..

**- జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో మొరపెట్టుకున్న దళిత కుటుంబం**




**జలుమూరు, జూన్ 9, మేజర్‌న్యూస్:** దళితులు ఇళ్ల స్థలాలు లు ఆక్రమించుకున్న పెత్తందారులు నుండి రక్షించండి. కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్ లో వినతి. జలుమూరు మండలం టెక్కలపాడు గ్రామంలో దివ్వలస వెంకటరమణ అనే దళితుడి ఇళ్ల స్థలాన్ని ఆ గ్రామ అగ్రకుల పెత్తనదారుడు చెంచుల కృష్ణమూర్తి ఆక్రమించుకుంటూ వేధిస్తున్నారని చంపుతామని బెదిరిస్తున్నారని శ్రీకాకుళం కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్ లో సోమవారం నాడు భార్యాభర్తలు నిరసన తెలియజేస్తూ కలెక్టర్ కు వినతి పత్రం అందిస్తూ మొరపెట్టుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1976లో నా తండ్రి దివ్వలస బోడ్డుకి ప్రభుత్వం ఐదు సెంట్లు స్థలం ఇచ్చిందని దానిలో 1994 సంవత్సరంలో ఆ ఇంటి స్థలానికి పక్కా ఇల్లు నిర్మించారని దాంట్లో మా తండ్రి వారసులైన మేము నివాసం ఉంటున్నామని మా ఇంటి పెరట్లో ఒక సెంటు స్థలం మా గ్రామ అగ్రకుల పెత్తందారుడు చెంచుల కృష్ణమూర్తి ఆక్రమించుకున్నారని దీంతో పాటుగా మా ఇంటి ప్రహరీ గోడలు బుల్డోజర్లతో రాజకీయ నాయకులు మద్దతుతో ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మా ఇంటి స్థలంతో పాటుగా చెరువు గర్భం భూమి కొంత ఆక్రమించుకొని కొంత రోడ్డు రోడ్లు కూడా ఆక్రమించుకున్నారని ఈ విషయాలు అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని దీనిపై దర్యాప్తు చేయడం లేదని ఇంకా కబ్జాలు ఎన్ని చేసినా అధికారులు ఈ విషయంపై అధికారులకు తెలియపరిచిన మమ్ము చంపుతామని మా కుటుంబాన్ని ఇబ్బందులు గురిచేస్తామని బెదిరిస్తున్నారని ఈ సమస్యపై జలుమూరు ఎమ్మార్వో కు, ఉన్న స్థాయి అధికారులు జిల్లా కలెక్టర్ కు ఆర్డిఓ కు గత ఆరు మాసాలుగా మొరపెట్టుకున్న ఆ సమస్య పరిష్కారం చేయలేదని మా స్థలాన్ని ఆక్రమించుకొని మమ్ము బెదిరించడంతో ప్రాణభయముతో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నామని మమ్మల్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఇప్పటికైనా మా కుటుంబాన్ని ఆదుకొని ఆక్రమించుకున్న ఇంటి స్థలాన్ని తిరిగి ఇప్పించే విధంగా అధికారులు చొరవ చూపకపోవడంతో మా మనసు కలిగించి వేస్తుందని బాధతో వేడుకుంటున్నామని ఆవేదన వ్యక్తపరిచారు. ఉన్నత స్థాయి అధికారులు దీనిపై దృష్టి పెట్టాలని మొరపెట్టుకుంటున్నారు.

## షైనింగ్ స్టార్ కు అభిందించిన కేంద్ర మంత్రి



**కొత్తూరు, జూన్ 9, మేజర్‌న్యూస్:** కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల షైనింగ్ స్టార్ ఒకేషనల్ విద్యార్థిని విద్యార్థిని గొర్లె జ్ఞానేశ్వరి ని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమం లో అభినందించారు, ఆయన తో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్,ఇంటర్మీడియట్ డి వి ఇ ఓ అభినందనలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ విద్యా రంగం లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో వెయ్యి మార్కులకు 954 సాధించిన జ్ఞానేశ్వరి కి అవార్డు తో పాటు 20 వేల రూపాయలు నగదు బహుమతి ని కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు అందజేశారు. జ్ఞానేశ్వరిని కళాశాల ప్రిన్సిపాల్ జి ధనుంజయరావు, లెక్చరర్లు, సిబ్బంది అభినందించారు.

## రణస్థలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాప్యము ఎందుకో?

**- తరగతులు ఈ విద్యా సంవత్సరం నుండే ప్రారంభించాలి**

**- దుక్క ఆదినారాయణ సురాజ్య భారత్ అధ్యక్షులు**



**రణస్థలం, జూన్ 9, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలో అన్ని నియోజక వర్గాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు స్థాపన జరిగి అనేక సంవత్సరాలుగా అద్భుతంగా తరగతులు నిర్వహించి ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఉన్నతి విద్యను అందిస్తున్నాయి కాని ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలంలో గతంలోనే మంజూరైన డిగ్రీ కళాశాల తరగతులు నేటికీ ప్రారంభం కాకపోవటం ఈ ప్రాంత విద్యార్థులకు శాపంగా మారింది. డిగ్రీ కళాశాల స్థాపనకు అధికారులు అనేక మార్లు పరిశీలించి, అన్ని వనరులు, సదుపాయాలు అనుకూలంగా ఉన్నప్పటికీ అనుమతుల జాప్యంతో తరగతులు ప్రారంభం కాకపోవటం దురదృష్టకరం. ఈ ప్రాంతం నుండి డిగ్రీ చదవాలంటే 30-40 కిలోమీటర్లు దూరం గల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ కళాశాలకు వెళ్ళాలి. సీటు రాకపోతే ప్రయివేట్ కళాశాలను ఆశ్రయించాలి. నిరుపేదలైన ఈ ప్రాంతవాసులు ఫీజులు కట్టలేక, ప్రయాణ ఖర్చులు భరించలేక దూరభారంతో పిల్లలను చదువు మధ్యలోనే ఆపేస్తున్నారు. ముఖ్యంగా ఈ సమస్య ఆడపిల్లలకు మరీ శాపంగా మారింది. ఇకనైనా అధికారులు ఈ కళాశాల విద్యపై దృష్టిపెట్టి ఈ విద్యా సంవత్సరం నుండే తరగతులు నిర్వహించాలని కోరుతున్నాం. ఈ సమస్యను రాష్ట్ర విద్యాశాఖా మంత్రివర్యులు నారా లోకేష్ గారి దృష్టికి తీసుకెళ్ళటం జరుగుతుంది.

## యోగాపై అవగాహన ర్యాలీ




**ఆమదాలవలస, జూన్ 9, మేజర్‌న్యూస్:** నేషనల్ యోగా డే వారోత్సవాల్లో భాగంగా ఆమదాలవలస మండల కేంద్రంలో మండల స్థాయి అధికారులు అంతా కలిసి సోమవారం యోగాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేయడం వలన ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని సూచించారు. యోగాను ప్రతి ఒక్కరు దిన చర్యగా మార్చుకోవాలని తెలియజేశారు. ప్రతిరోజు యోగా చేయడం వలన మానవునిలోని ఉన్న అనారోగ్య సమస్యలను ఎటువంటి ఖర్చులు లేకుండా పరిష్కరించుకోవచ్చునని తెలియజేశారు. యోగా చేయడం వలన వచ్చే ఉపయోగాలు గురించి ప్రభుత్వం ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట్రావు, సూపరిండెంట్ ఎస్. వాసుదేవరావు, ఈపిఓపిఆర్డి గోపాలరావు, ఏపీవో లక్ష్మీనరసమ్మ, ఏపీఎం నారాయణరావు, ఐసిడిఎస్ పిఓ అనూరాధ, ఆర్ఐ గోవిందరావు, ఈసీ రాము, ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## సాక్షి ఆస్తుల ధ్వంసం అధికార దుర్నీతికి పరాకాష్ట : ధర్మాన కృష్ణదాస్



**పోలాకి, జూన్ 9, మేజర్‌న్యూస్:** సాక్షి ఛానల్‌లో అమరావతి పై జరిగిన చర్చను వివాదాస్పదంగా చిత్రీకరిస్తూ, టిడిపి కార్యకర్తలు ఛానల్ కార్యాలయాలపై దాడులకు దిగిన తీరును తీవ్రంగా ఖండిస్తూ వైఎస్సార్సీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ స్పందించారు. ఇది అధికార దౌర్జన్యానికి పరాకాష్టగా అభివర్ణించారు. ఒక చర్చా కార్యక్రమాన్ని కారణంగా చూపి, ఆస్తుల ధ్వంసం, ఉద్యోగులపై దాడులకు పాల్పడడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. చర్చలో వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజుపై పోలీసులు ఫిర్యాదులు తీసుకున్నా, సాక్షి యాజమాన్యం వాటికి తమకు సంబంధం లేదని ఇప్పటికే వివరణ ఇచ్చింది, అయినా దాడులు కొనసాగుతున్నాయి అని ధర్మాన పేర్కొన్నారు. చట్టపరంగా ఎలాంటి చర్యలైనా తీసుకోవచ్చు, కానీ మీడియా ఆస్తులపై దాడులు చేయడం పునరావృతం కానే ఉండకూడదు. ఇది ప్రజాస్వామ్యానికి గాయంగా భావించాలి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కొమ్మినేని ని విడుదల చేయాలని డిమాండ్ చేసిన ధర్మాన, ప్రస్తుతం రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తోందని, రాజకీయ ప్రత్యర్థులను అణచివేయడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగిస్తున్నదని మండిపడ్డారు.

## ఆరోగ్యవంతమైన సమాజానికి యోగా దివ్య ఔషధం

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**




**నరసన్నపేట, జూన్ 9, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల కేంద్రంలో యోగాంధ్ర ప్రచారంలో భాగంగా మండల స్థాయి అవగాహన ర్యాలీ సోమవారం ఉదయం నిర్వహించారు.శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, నేటి ఒత్తిడి నివారణ యోగాతోనే సాధ్యమని, చిన్నల నుండి పెద్దల వరకు యోగ అవగాహన చేసుకోవాలని అన్నారు. ప్రపంచ దేశాలకు భారతదేశ యోగలో భారతదేశమే గురువని, ప్రపంచంలో భారతదేశానికి యోగాలో ప్రత్యేక గుర్తింపు ఉందని, పురాతన గ్రంథాలలో సైతం యోగ ప్రస్తావన ఉందని, ఆరోగ్యవంతమైన సమాజానికి యోగా దివ్య ఔషధం అని అన్నారు. ఈ ర్యాలీలో తాహాసిల్దార్ టి. సత్యనారాయణ, ఇన్చార్జ్ ఎంపీడీవో రేణుక, ఆయుష్ వైద్యాధికారి వి. సీతామహాలక్ష్మి, యోగా ట్రైనర్ ఎస్ రవి, హరి ప్రసాద్, సుప్రజా, రమణ పట్టణంలోని టిడిపి నాయకులు ప్రజలు ర్యాలీలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మర్రిపోలేరమ్మ అమ్మవారి సంబరాలు



**మెలియాపుట్టి, జూన్ 9, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండల కేంద్రం లో శ్రీ మర్రి పోలేరమ్మ అమ్మవారి సంబరాలు ఘనముగా జరుగుతున్నాయి. ఇందులో భాగముగా సోమవారం గాంధీ రెడ్డి ఇంటి వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు జరిపించారు. పలువురు అమ్మవారిని దర్శించుకున్నారు. రాత్రి అమ్మవార్లకు గ్రామ పోరా వీధులలో డప్పు వాయిద్యాలతో , బాణసంచా కాల్చుతూ భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,గ్రామస్తులు, మహిళలు, బంధువులు , ఆలయ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులు తొలగింపులు ఆపాలి

## తగరపువలస లో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తా రోకో




**భీమునిపట్నం, జూన్ 9, మేజర్‌న్యూస్:** స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపులు ఆపాలని తొలగించిన వారందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సి పి యం జోన్ కమిటీ ఆధ్వర్యంలో తగరపువలస సి ఐ టి యు కార్యాలయం నుండి తగరపువలస మార్కెట్ కు చేరుకొని రాస్తారోకో చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జోన్ కార్యదర్శి ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నాలుగున్నర సంవత్సరాల నుంచి కార్మికులు ప్రజలు ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పోరాడుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 11440 కోట్ల రూపాయలు ప్యాకేజీ కేంద్రం నుండి తీసుకొచ్చామని చెబుతున్నారు. కర్ణాటకలో స్టీల్ ఫ్యాక్టరీ కి 15 వేల కోట్లు రూపాయలు ప్యాకేజీ ఇచ్చింది విశాఖ స్టీల్ ప్లాంట్ లో కార్మికుల్ని 3,100 మందిని ఉద్యోగాల నుండి తొలగించడం ఏమిటి? అదే కర్ణాటక స్టీల్ ఫ్యాక్టరీలో ఒక ఉద్యోగిని కూడా కాంట్రాక్ట్ కార్మికుల్ని కూడా తొలగించడం లేదు. ఇందులో పరమార్థం ఏమిటి అంటే విశాఖ స్టీల్ ప్లాంట్ రివైవల్ ప్యాకేజీ ఇస్తే కాంట్రాక్ట్ కార్మికులు తొలగించాలా మన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ బలహీనం చేయడానికి పర్మనెంట్ కార్మికులను వీఆర్ఎస్ ఇచ్చి 1200 మందిని ఇంటికి పంపారు. కేంద్ర ప్రభుత్వం 19.34 లక్షల కోట్లు కార్పొరేట్ సంస్థలకు పెట్టుబడిదారులకు మోడి బకాయిలు రద్దు చేసినట్లు 2024 డిసెంబర్ 20 తేదీన పత్రికల్లో వచ్చింది ఇది ఎవడబ్బ సొమ్ము స్టీల్ ప్లాంట్ కు డబ్బు ఇస్తే కాంట్రాక్ట్ కార్మి ఉద్యోగాలు తొలగిస్తారా ఇదేనా మీ ప్రజా పాలన అని మూర్తి నిలదీశారు. తొలగించిన కార్మికుల్ని వెంటనే విధుల్లోకి తీసుకొని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ మానుకోవాలని హెచ్చరించారు. లేని ఎడల పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంపన సూర్యనారాయణ, పెంట రాజు, చిన్నారావు,రాము, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి బీచ్ లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలి

## జోనల్ కమిషనర్ కి వినతి



**భీమునిపట్నం, జూన్ 9, మేజర్‌న్యూస్:** భీమిలి బీచ్ లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని పర్యాటకులకు సదుపాయాలు కల్పించాలని సోమవారం భీమిలి జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడు కి వినియోగదారుల సంక్షేమ సేవా సంఘం తరుపున వినతి పత్రం అందించారు. సంస్థ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.ఎస్.నాయుడు. పి.రాజేంద్రప్రసాద్ వర్మ ఇతర నాయకులు సంతకాలు చేశారు. బీచ్ రోడ్డు లో బోరింగ్ వేయించాలని. దుకాణాలను ఫుట్ పాత్ కి ఎదురుగా పెట్టాలని. ఫుట్పాత్ ఆక్రమణలు తొలగించాలని. పోయిన పాడైన విగ్రహాలను పునరుద్దరణ చేయాలని రిటైనింగ్ వాల్ నిర్మించాలని కోరారు. భీమిలి లో వివిధ ప్రాంతాల్లో ఉన్న స్పీడ్ బ్రేకర్స్ కి ప్రమాదాలు జరగకుండా రంగులు వేయాలని మరో వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమం లో సంస్థ నాయకులు.పిన్నింటి ఎర్రయ్య రెడ్డి. మైల పల్లి లక్ష్మణ రావు టి.భీమారావ్. ఎమ్.సూర్య శ్రీనివాస్ బొట్ట సూరిబాబు.టి.కోటేశ్వర రావు. ఎల్.ఆదినారాయణ.ఎస్. జోగారావ్. పి.వి.ఎస్. ఎన్. రాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సమస్యల్ని పరిష్కరిస్తామని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చారు.

# కేజీహెచ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఐ.వాణి బాధ్యతలు స్వీకరణ

- రోగుల సంరక్షణ కోసం కృషి చేస్తాను
- ట్రీట్మెంట్ ప్రమాణాలను మెరుగుపరచడమే నా ప్రధాన లక్ష్యం
- కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టరు ఐ.వాణి..

**విశాఖపట్నం, జూన్ 9, మేజర్‌న్యూస్:** కింగ్ జార్జ్ ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్‌గా అదనపు డీఎంఈ క్యాడర్ లో ప్రసూతి, స్త్రీల విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఐ.వాణి సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు.



ప్రస్తుతం సూపరింటెండెంట్‌గా ఉన్న ఆర్థోపెడిక్స్ ప్రొఫెసర్ హెచ్ఓడి డాక్టర్ పి. శివానంద నుండి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఆసుపత్రిలోని ముఖ్య అధికారులు మరియు సిబ్బందిలో సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ యు. శ్రీ హరి (ఎండి హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్), అడ్మినిస్ట్రేటర్ శ్రీ బి.వి. రమణ గ,డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ జి. మెహర్ కుమార్,డిప్యూటీ సూపరింటెండెంట్లు డాక్టర్.డి. రాధాకృష్ణన్, డాక్టర్ వి. రవి,డాక్టర్. ఎల్. లోకనాధ్ రావు,డాక్టర్ జి. వాసవి లత, అసిస్టెంట్ డైరెక్టర్ బి.ఎస్. సుమతి తో పాటు ఇతర వైద్య మరియు మినిస్టరియల్ సిబ్బంది పాల్గున్నారు.కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి మాట్లాడుతూ రోగుల సంరక్షణ, ట్రీట్మెంట్ ప్రమాణాలను మెరుగుపరచడమే తన ముందున్న ప్రధమ లక్ష్యమని, తద్వారా కేజీహెచ్ ఉన్నతి సాధించి మరియు ఇతర సంస్కరణల ద్వారా ఆసుపత్రి ప్రతిష్టను ఇనుమడింపజేయడం లో అందరి సిబ్బందీ సహాయ సహకారాలు అందజేయాలని తద్వారా కేజీహెచ్ ను మరింత ఉన్నతికి తీసుకెళ్దామని ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# 13వ వార్డులో యోగాంధ్ర వేడుకలు

- కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో...



**ఆరిలోవ, జూన్ 9, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు ఆరిలోవ చివరి బస్ స్టాప్ నుంచి స్థానిక కూటమి నాయకులు, మహిళలు యువత కలిసికట్టుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగ డే వేడుకలకు మద్దతుగా ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలని యోగ ద్వారానే మానసిక ఒత్తిడి శారీరిక ఒత్తిడి తగ్గుతాయని ఈ సందర్భంగా వార్డు వీధిలలో తిరుగుతూ ప్రజలకు చైతన్యం కలిగించారు, మన దేశ ప్రధాని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సూచనల మేరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కెల్లా సునీత మాట్లాడుతూ బీపీ షుగర్ లో ఆస్తమాలు అన్ని వచ్చేస్తున్నాయని యోగా అన్నది మన పూర్వీకుల విద్య దానిని కాపాడుకోవడానికి మనమందరం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు అధ్యక్షులు పాత్రకొండ ధర్మరావు, వార్డు సెక్రటరి యల్లమిల్లి సురేష్, క్లస్టర్ ఇన్ చార్జ్ తురకపూడి బాలస్వామి, మహిళ అధ్యక్షురాలు మజ్జి రమణి, మహిళా నాయకులు నల్లాని వరలక్ష్మి, టిడిపి నాయకులు, బిజెపి నాయకులు వడ్డీ నాగరాజు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, అర్పీలు, డ్వాక్ర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 12 వ వార్డులో యోగాంధ్రపై అవగాహన ర్యాలీ



**ఆరిలోవ, జూన్ 9, మేజర్‌న్యూస్:** ఈ నెల 21వ తేదీన విశాఖపట్నం బీచ్ రోడ్ లో నిర్వహించే 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం గురించి 12 వ వార్డు లో అన్ని సచివాలయాల పరిధిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. యోగ చేయడం వల్ల మనం ఎంతో ఆరోగ్యంగా ఉంటూ అనేక వ్యాధులు దూరమౌతాయని. యోగ ప్రతీ ఒక్కరి జీవితంలో దినచర్య కావాలని, యోగ అనేది వయసుతో సంబంధం లేకుండా ఆడ, మగ తేడా లేకుండా ప్రతిఒక్కరు యోగ సెంటర్లలో యోగ నేర్చుకోవాలని ర్యాలీ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు , వార్డు అధ్యక్షులు గాడి సత్యం , జిల్లా పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు ,వార్డు జనసేన అధ్యక్షులు పొట్టి అప్పారావు, కూటమి నాయకులు, ఆర్పీలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడ్ కో గృహ లబ్ధి దారుల సమస్యలను కలెక్టర్ దృష్టి కి తీసుకు వెళతాం

## : జోనల్ కమిషనర్ శేషాద్రి



**గాజువాక, జూన్ 9, మేజర్‌న్యూస్:** టిడ్ కో గృహ లబ్ధి దారుల సమస్యలను కలెక్టర్ దృష్టి కి తీసుకు వెళతానని గాజువాక జోనల్ కమిషనర్ శేషాద్రి పేర్కొన్నారు. సోమవారం గాజువాక జోనల్ కార్యాలయం లో కమిషనర్ శేషాద్రి అధ్యక్షతన టిడ్ కో , టాటా ప్రాజెక్టు, టిడ్ కో గృహ లబ్ధి దారులతో సమావేశం జరిగింది . ఈ సమావేశం లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ టిడ్ కో గృహ లబ్ధి దారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృషికి తీసుకు వెళ్ళారు . జోనల్



కమిషనర్ శేషాద్రి మాట్లాడుతూ టిడ్ కో గృహ లబ్ధిదారుల తమకు కేటాయించిన ఇళ్లకు రిజిస్ట్రేషన్ లు చేసుకొని ,బకాయిలు చెల్లించాలని అన్నారు . టిడ్ కో గృహ లబ్ధి దారుల సమస్యలన్నింటినీ జిల్లా కలెక్టర్ దృష్టి కి తీసుకు వెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు . ఈ సమావేశం లో టిడ్ కో ఈ ఈ సుధాకర్ , ఎ.పి డి ఓ అధికారులు గంగాధర్, దుర్గా ప్రసాద్ పాల్గొనగా ,సిపిఐ పార్టీ నుంచి జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె. వన జక్షి , కె.అచ్యుత రావు , టిడ్ కో గృహ లబ్ధి దారులు పి.అప్పల రాజు, గోపి , భాస్కర్ రావు పాల్గొన్నారు.

## జీవీఎంసీ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో 68 వినతులు



**విశాఖపట్నం జూన్ 9, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పీజీఆర్ఎస్)కు 68 వినతులు వచ్చాయని జివిఎంసి అదనపు కమీషనరు డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమీషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 68 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 08, 3వ జోన్ కు 17, 4వ జోన్ కు 05, 5వ జోన్ కు 12, 6వ జోనుకు 15, 7వ జోనుకు 01, 8వ జోన్ కు 03, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 06 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ు% అకౌంట్సు విభాగమునకు 01, రెవెన్యూ విభాగమునకు 09, ప్రజారోగ్య విభాగమునకు 06, పట్టణ ప్రణాళిక విభాగమునకు 34, ఇంజినీరింగు విభాగమునకు 13, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 04 కలిపి మొత్తంగా 68 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను ప్రతి రోజు పరిశీలిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డా.ఇ.ఎన్.వి.నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, ఫైనాన్సు అడ్వైజర్ మల్లి కాంబ, పర్యవేక్షక ఇంజనీర్లు సంపత్ కుమార్, గోవిందరావు, శ్రీనివాసరావు, డిసిపి లు రామమోహన్, హరిదాస్, యుసిడి పి.ఒ డి.లక్ష్మి, డిపిఓలు ఎం.వీ.డి ఫణి రామ్, విజయ శంకర్ , సివిఒ డా.ఎన్.కిషోర్, బయాలజిస్ట్ సాంబమూర్తి, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, ఆర్.ఎఫ్.ఒ హనుమంతరావు, ఎసిపి లు రామలింగేశ్వరరెడ్డి, ఝాన్సీ లక్ష్మి, శాస్త్రీ పాల్గొన్నారు.


జనం కోసమే

సూర్య

www.suryaa.com

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..

బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594


# నకిలీ పోలీసుల దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)



ఇటీవల నగరంలో ఇటువంటి సంఘటనలు చాలా జరిగాయి. కొందరు నకిలీ పోలీసులను అరెస్టు చేయడం కూడా జరిగింది. అయినప్పటికీ మాయగాళ్లు తమ తీరు మార్చుకోక మళ్లీ నకిలీ పోలీసు అవతారం ఎత్తి ప్రజలను భయపెడుతున్నారు. ఇలా విశాఖ లో అనేక సంఘటనలు జరిగాయి.. మొన్న సుజాత నగర్ నకిలీ సిఐ రమేష్ బాగోతం వెలుగులోకి వచ్చింది.. అలాగే సబ్ రిజిస్ట్రార్ బెదిరించిన నకిలీ ఏసీబీ సీఐ వ్యవహారం తెలిసిందే. అలాగే బీచ్ రోడ్డు లో ప్రేమికుల నుండి రహదారి పై వెళ్లే వాహనదారుల నుండి నకిలీ పోలీసుల పేరుతో దోపిడీ కి తెగబడ్డారు. నేడు పెందుర్తి పరిధిలో తాజా సంఘటన వెలుగు చూసింది. ఇద్దరు నకిలీ కానిస్టేబుల్ యూనిఫామ్ వేసుకొని శొంట్యం రోడ్లో ఒక ఫ్యామిలీ ను అడ్డగించి దర్జాగా పోలీసులమంటూ బెదిరించారు. అంతటితో ఆగకుండా బలవంతంగా వారి నుంచి నగదును దోచుకున్నారు. గట్టిగా మాట్లాడితే అరెస్టు చేస్తామని బెదిరించారు. దీంతో భయపడిన ఆ జంట తమ దగ్గర ఉన్న నగదును వారికి ఇవ్వవలసి వచ్చింది. వారిపై అనుమానం వచ్చిన బాధితుడు గాజువాక, చిన్న గంట్యాడ, స్నేహపురి రోడ్డు ప్రాంతానికి చెందిన కోరాడ జయరాం (27) పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 6న రాత్రి 8:30 గంటల సమయంలో తనకు కాబోయే భార్యతో గాజువాక నుంచి ఎన్ఏడి , అడివరం మీదుగా తన బైక్ మీద విజయనగరం వెళుతుండగా సుమారు రాత్రి 9:30 గంటల సమయంలో పెందుర్తి ఏరియాలో ఎస్ఆర్ పురం వద్ద మూత్ర విసర్జన కోసం తన బైక్ ను ఆపడం జరిగింది. ఇంతలో ఇద్దరు వ్యక్తులు తాము పోలీసులమంటూ అక్కడికి వచ్చారు. ఒక వ్యక్తి ఫుల్ యూనిఫాంలో ఉండగా మరొక వ్యక్తి పోలీస్ జర్కిన్ తో ఉన్నాడు.

ఈ టైంలో ఎక్కడ ఏంటి మీకు పని, ఏమి చేస్తున్నారు ఇక్కడ. మీ ఇద్దరిని అరెస్టు చేస్తామని, బైకు సీజ్ చేస్తామని బెదిరించారు. అలా జరగకుండా ఉండాలంటే తమకు రూ.20వేల రూపాయలు ఇవ్వాల్సిందేనట్టు చెప్పారు. తమ దగ్గర అంత నగదు లేదురూ. 5000 లు మాత్రమే ఉన్నదని చెప్పడంతో జర్కిన్ వేసుకున్న వ్యక్తి తన జేబులో నుంచి ఫోను తీసి క్యూ ఆర్ కోడ్ ఆన్ చేసి రూ. 5000 లు పంపించమని బెదిరించేసరికి బాధితుడు కోరాడ జయరాం భయం తో నగదు చెల్లించాడు. అనంతరం బాధితుడు కి పోలీసులపై అనుమానం రావడంతో వెంటనే పెందుర్తి పోలీస్ స్టేషన్ కు వెళ్లి జరిగిందంతా చెప్పి ఆ నకిలీ పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రారంభించి నకిలీ పోలీసులపై తగు చర్యలు తీసుకుంటామని పెందుర్తి సీఐ సతీష్ బాధితులకు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. విశాఖ లో ఇటీవల కాలంలో నకిలీ గాళ్ళు పెట్రేగిపోతున్నారు. ఇప్పటికైనా విశాఖ పోలీసు కమిషనర్ దృష్టి సారించింది నకిలీ గళ్ళ పై పంజా విసరాలని పలువురు కోరుతున్నారు.

## యోగ దినోత్సవానికి వీఎంఆర్డీఏ సన్నద్ధం






**విశాఖపట్నం, జూన్ 9, మేజర్ న్యూస్ :** విశాఖ లో ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని, విఎంఆర్ డి ఎ ఛైర్పర్సన్ ఎం వి ప్రణవ్ గోపాల్ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర లో భాగంగా సోమవారం పార్క్ ఎం జి ఎం లాన్ లో యోగాసనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది వి. ఎం. ఆర్. డి ఏ ఉద్యోగులు, యోగభ్యాసకులు, యోగా అధ్యాపకులు, నగర వాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీ ఎం ఆర్ డి ఏ జాయింట్ కమిషనర్ కే. రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, బలరామరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగర్ తీరంలో విన్నూత్నంగా తీర్చిదిద్దిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైకత శిల్పం అందరిని ఎంతగానో ఆకట్టుకుంది.

## ఐఎస్ఎస్ ప్రయాణ ముహూర్త బలంపై సందేహాలు

- శాస్త్ర సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం
- బ్రహ్మశ్రీ విశ్వకర్మ లక్కోజు శివరామ వెల్లడి



**విశాఖపట్నం జూన్ 9, మేజర్ న్యూస్:** అత్యంత ప్రతిష్టాకరమైన ఐ.ఎస్.ఎస్ వ్యోమనౌక ప్రయోగ ముహూర్త సమయం అంతగా బాగోలేదని ప్రముఖ వాస్తు, జ్యోతిష పండితులు బ్రహ్మశ్రీ విశ్వకర్మ లక్కోజు శివరామ తెలియజేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఆయన సోమవారం 'సూర్య' దినపత్రికకు అందజేశారు. ఈ వ్యోమగామనౌక ఈనెల 10వ తేదీన ఫ్లోరిడాలోని అంతరిక్ష సంస్థ నాసాకు చెందిన కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి బయలుదేరడానికి సర్వం సిద్ధమైందని, 11వ తేదీ రాత్రి 10 గంటలకు ఈ వ్యోమగామనౌక అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం తో అనుసంధానం అవుతుందని ఈ సమయంలో ముహూర్త బలాన్ని పరిశీలించగా వ్యోమగామనౌక ప్రయాణంలో శాస్త్ర సాంకేతిక సమస్యలు గానీ వాయిదాలు గాని ఆటంకాలు కానీ ప్రభుత్వం నుంచి నిరుత్సాహమైన నిర్ణయాలు కానీ నిలబడే అవకాశం ఉందని అంతేకాకుండా తిరుగు ప్రయాణంలో కొంత నిరుత్సాహం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని శివరామ తెలిపారు. ఏది ఏమైనప్పటికీ ఈ వ్యోమగామనౌక ప్రయోగం విజయవంతం అవ్వాలని అందరం ఆశిద్దామని శివరామ పిలుపునిచ్చారు.

## 8వ జోన్‌లో ప్రతి నెల రెండవ బుధవారం బహిరంగ వేలం నిర్వహణ

**విశాఖపట్నం జూన్ 9, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 8వ జోన్ పరిధిలో గల షాపు రూములకు ప్రతి నెల రెండవ బుధవారం ఉ.గం.11.00 లకు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని 8వ జోన్ జోనల్ కమిషనర్ హేమావతి సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జివిఎంసి 8వ జోన్ (వేపగుంట) పరిధిలో గల షాపు రూములకు జివిఎంసి గజిట్ నోటిఫికేషన్ నెం.07/2025 నందలి మరియు షరతులకు లోబడి షాపు రూములను అప్పగించిన తేది నుండి 3 సంవత్సరముల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు గాను ప్రతి నెల రెండవ బుధవారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ తెలిపారు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు 8వ జోనల్ కార్యాలయం పని వేళలో 8వ జోనల్ కార్యాలయం లోని పర్యవేక్షకును సంప్రదించగలరని జోనల్ కమిషనర్లు తెలిపారు.



# పార్వతీపురం / మన్యం జిల్లా

## మంత్రి లోకేశ్‌ను కలిసిన ఎస్పీ మాధవ్‌రెడ్డి



**పార్వతీపురం, జూన్ 9, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ మంత్రి నారా లోకేష్ జూన్ 9న పార్వతీపురం పట్టనంలోని, రాయల్ కన్వెన్షన్ హాల్ నందు పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సత్కరించుటకు "షైనింగ్ స్టార్స్ అవార్డు" కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడే కార్యక్రమానికి పార్వతీపురం మన్యం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా రాయల్ కన్వెన్షన్ హాల్ నందు జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి రాష్ట్ర విద్యా శాఖ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ మంత్రి నారా లోకేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి సాదర స్వాగతం పలికారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు జరిగేటట్లు చూడాలి



**పార్వతీపురం, జూన్ 9, మేజర్ న్యూస్ :** సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరగాలని వైద్యాధికారి తిరుమల ప్రసాద్, శ్రీకాంత్ అన్నారు. సోమవారం బందలుప్పిప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోగర్భిణీ లకు తనిఖీ లు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీల్లో రక్త హీనత, హైరిస్క్ సమస్యలు తలెత్తకుండా వైద్య సిబ్బంది కృషి చేయాలని వైద్యఅధికారి డాక్టర్ శ్రీకాంత్ సూచించారు. పిహెచ్సిలో , పిఎంఎస్ఎంఎ కార్యక్రమం సోమవారం నిర్వర్తంచి. అన్ని రక్త పరీక్షలు చేసి ప్రిజ%శీ% 10 గురించి అవగాహన కల్పించి గర్భిణీలకు అందజేస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. మాతాశిశు సంరక్షణ కార్డులో ఆరోగ్య తనిఖీలు,వైద్య పరీక్షల వివరాలు పరిశీలించి నివేదికలు హెచ్చు,తగ్గులు గుర్తించి గర్భిణీల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గర్భిణీ ల్లో జ్వర లక్షణాలు గుర్తిస్తే హైరిస్క్ గా పరిగణించి సత్వరమే సమాచారం ఇవ్వాలన్నారు. డీహైడ్రేషన్ కు గురికాకుండా ఎక్కువగా నీరు, ద్రవరూప ఆహారాన్ని తీసుకోవాలని గర్భిణీలకు సూచించారు. పిహెచ్సి లో సాధారణ ప్రసవాలు జరిగేలా సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. రక్త హీనత, హైరిస్క్ సమస్యలకు గర్భిణీలు గురికాకుండా వైద్య, సిబ్బంది. కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ జయగౌడ్, నాగమ్మ, ఎ ఎన్ ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలకొండకు పాలిటెక్నికల్ కాలేజ్ మంజూరు చేయండి



**పాలకొండ, జూన్ 9, మేజర్ న్యూస్:** నియోజకవర్గ కేంద్రం పాలకొండకు పాలిటెక్నికల్ కాలేజ్ మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సోమ వారం జిల్లా కేంద్రం పార్వతిపురం విచ్చేసిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలేజీ మం జూరు కోసం అవసరమైన సమస్యలను వివరించారు. శ్రీకా కుళం లో ఉన్న పాలిటెక్నిక్ కళా శాలకు అధిక సంఖ్యలో పాల కొండ నియోజకవర్గం నుండి వి ద్యార్థులు వెళుతున్నారని వీర్లో ఆర్థిక స్తోమత అంతగాలేని గిరి జన విద్యార్థులు అధికంగా ఉన్నా రన్నారు . అలాగే నియో జకవర్గ కేంద్రం పాలకొండకు పాలి టెక్నిక్ కాలేజ్ మంజూరు చేయ డం ద్వారా ఇక్కడ యువత విద్యార్థి దశలోనే టెక్నికల్ గా విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత విద్యతోపాటు ఆర్థిక స్తోమత కలిగి ఉండడానికి విద్యా శాఖ దోహదం పడుతుందన్నారు. దీనిపై మంత్రి స్పందిస్తూ తప్పనిసరిగా కళాశాల మంజూరు కోసం తగిన చర్యలు తీసుకుం టామని భరోసా కల్పించినట్లు తెలుస్తుంది.

## 11న సీతంపేట వైటిసిలో జాబ్ మేళా

**సీతంపేట జూన్ 9మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా టెన్త్, ఇంటర్ , ఐటి ఐ , ఎనీ డిగ్రీ చదువుకొని 18 నిండి 28 సంవత్సరములు ఉన్నటు వంటి నిరుద్యోగ యువతి మరియు యువకులకు 11న (బుధవారం) ఉదయం 9 గంటల నుండి యూత్ ట్రైనింగ్ సెంటర్ , సీతంపేట నందు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఐటిడి ఏ పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి సోమవారం ఓ ప్రకటన లో తెలిపారు. కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ మరియు యువకులకు తమ వివరములను https://naipunyam.ap.gov.in వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా రెస్యూమే, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్,1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9గంటలకు డ్రైవ్ జరుగు ప్రదేశంలో హాజరు కావలసినదిగా పీఓ ఆ ప్రకటన లో తెల పడం జరిగింది మరిన్ని వివరము లకు 6301275511, 7993795 796లో సంప్రదించగలరు.

# ప్రైవేటు రంగాన్ని మించి ప్రభుత్వ విద్యను తీర్చిదిద్దుతాం

### షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి లోకేష్





**పార్వతీపురం, జూన్ 09, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విద్యావ్యవస్థను ప్రైవేటురంగానికి మించి అద్భుతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో విద్యారంగంలో అనేక సంస్కరణలు తెస్తున్నా, అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నా, సంస్కరణల ద్వారా రాబోయే నాలుగేళ్లలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పదోతరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారిని ప్రోత్సహించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన షైనింగ్ స్టార్స్ అవార్ట్స్ –2025లో భాగంగా పార్వతీపురంలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లాలో పదోతరగతిలో ప్రతిభ కనబర్చిన 95మంది, ఇంటర్మీడియట్ లో ప్రతిభకనబర్చిన 26మందిని మంత్రి లోకేష్ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ... మెరుగైన ఫలితాల సాధనకు వందరోజుల యాక్షన్ ప్లాన్ అమలుచేస్తున్నాం. ప్రభుత్వ జూనియర్ కాలేజిల్లో పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టాం. ఇది సంస్కరణల్లో తొలి అడుగు మాత్రమే. మీరు ఆంధ్రప్రదేశ్ బిడ్డలు, మీ ప్రతిభను గుర్తించే బాధ్యత నాది. రాబోయేరోజుల్లో ప్రభుత్వ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తిరిగి మీ పాఠశాలలకు సేవచేయాలి. మీ జూనియర్లకు గైడ్ చేయడం ద్వారా స్పూర్తినివ్వండి. ఈరోజు మీరుసాధించిన విజయాలు భారతదేశానికి తెలియాల్సిన అవసరం ఉంది. పేదరికం నుంచి బయటపడటానికి చదువే ఏకైక మార్గం. జీవితంలో ఏం కోల్పోయినా చదువును ఎవరూ దూరంచేయలేరు. మీరంతా కష్టపడి బాగా చదివారు. హ్యాట్రిక్ సాధించిన పార్వతీపురం మన్యం జిల్లా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులకు అభినందనలు. మిమ్మల్ని చూసి మేము గర్వపడుతున్నాం. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలనే లక్ష్యంతో అనేక సంస్కరణలు తెస్తున్నాం. పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించాలని ముఖ్యమంత్రి గారి ఆలోచనకు అనుగుణంగా పనిచేస్తున్నాం. మీకు అద్భుతమైన ఫౌండేషన్ ఉంది. అవకాశాలను నిచ్చెనమెట్లుగా ఉపయోగించుకుని మీరు ఉన్నత శిఖరాలకు ఎదగాలి. మీకు ప్రభుత్వం అండగా ఉంటుంది. పదోతరగతి విద్యార్థులకు ఇప్పటినుంచే అసలు పరీక్ష మొదలవుతుంది, దానిపేరే జీవితం. పరీక్ష పెట్టే భగవంతుడే జయించేశక్తి కూడా దేవుడు ఇస్తాడు. కష్టాలు అందరికీ ఉంటాయి, వాటిని అధిగమించి లక్ష్యాన్ని చేరుకున్న వారే విజేతలుగా నిలుస్తారు. విద్యార్థులు ప్రశ్నించడం ద్వారా తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి వయసు 75సంవత్సరాలు. ఇప్పటికీ ఆయనలో ఎక్కడా వయోభారం కనపడదు. మా అందరికంటే స్పీడ్ గా పరుగెడతారు. యువగళం పాదయాత్రలో చంద్రగిరి నియోజకవర్గంలో ఓ తల్లి ఆవేదన చూశాక డ్రగ్స్ వల్ల జీవితాల నాశనం అవుతున్నాయని గుర్తించి డ్రగ్స్ వద్దు బ్రో క్యాంపెయిన్ ప్రారంభించాం. డ్రగ్స్ పై మన ప్రభుత్వం యుద్ధం చేస్తోంది. తప్పుచేస్తే మీతోపాటు తల్లిదండ్రులు ఇబ్బందిపడతారు. మంచిచెడులకు తేడా, తెలుసుకుని ముందుకువెళ్లాలి. పట్టుదల, క్రమశిక్షణ వల్ల మీరంతా ఈ స్థాయికి వచ్చారు. భారతదేశం గర్వపడేలా మీరంతా ఉన్నతస్థానాలకు చేరాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నా. విద్యార్థులు జీవితంలో ఎంత ఎదిగితే అంత ఒదిగి ఉండాలి. మంచి మెంటర్స్ ద్వారా స్పూర్తి పొంది, నిరంతరం నేర్చుకోండి. ముఖ్యమంత్రిగారు మాకు పూర్తిస్వేచ్ఛ ఇస్తారు. ఎన్నికష్టాలు వచ్చినా అందరి అభిప్రాయాలను గౌరవిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. విద్యార్థులు జీవితంలో కష్టమైన మార్గాన్ని ఎంచుకుంటే మంచి ఫలితాలు వస్తాయి. అందుకు నేనే ఉదాహరణ. ఎన్నికల్లో పోటీకి టిడిపి ఎప్పుడూ గెలవని మంగళగిరిని ఎంచుకున్నా. 2019లో ఓడిపోయాను, అయినా పట్టుదలతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని ధైర్యంగా ముందుకు సాగా. అయిదేళ్లు కష్టపడి రాష్ట్రంలో 3వ అతిపెద్ద మెజారిటీ సాధించా. విద్యాశాఖ వద్దని చాలామంది చెప్పారు. ఎన్నికష్టాలు వచ్చినా ఫర్వాలేదని ఈ శాఖనే ఎంచుకున్నా. మార్పు మీ నుంచే రావాలి. మీరు డ్రీమ్ వాల్, గ్రాటిట్యూడ్ వాల్ పై రాసినవి చూశాను. స్కూలు ఎడ్యుకేషన్ కమిషనర్ విజయరామరాజు ప్రతిభ అవార్డు పొంది ఐఎఎస్ అధికారి అయి కమిషనర్ అయ్యారు. జీవితంలో మీ విజయానికి కారణమైన వారిని మరువద్దు. నా మెంటర్ రాజిరెడ్డి గారిని ఇప్పటికీ కలుస్తుంటా. మీ ఉన్నతికి కారణమైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను మరువద్దు. కాలం మారినా గౌరవం తగ్గకూడదు. విద్యార్థులంతా బాధ్యతకలిగిన పౌరులుగా మెలగాలి. విద్యార్థులు జీవితంలో ఎన్ని పరీక్షలు ఎదురైనా వ్యక్తిత్వాన్ని వదులుకోవద్దు. నూరుశాతం అక్షరాస్యతకు మిషన్ అ..ఆ..లిటరసీ రేటుపై ఇటీవల వచ్చిన రిపోర్టు చూసి ఆశ్చర్యపోయా. ఎపి దేశంలో అత్యంత దిగువన ఉంది. రాబోయే నాలుగేళ్లలో నూరుశాతం అక్షరాస్యత లక్ష్యంగా మిషన్ అక్షర ఆంధ్రను ప్రకటించాం. మంచివిధానాలతో విద్యారంగాన్ని ముందుకు తీసుకెళతాం. భారత్ శాంతియుత దేశం. పెహల్గావ్ మారణాకాండకు సమాధానంగా ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రధాని ముష్కరులకు సరైన గుణపాఠం చెప్పారు. ఆపరేషన్ సిందూర్ లో మురళీనాయక్ ను కోల్పోయాం. ఆయన తల్లిదండ్రులకు ఒకేఒక బిడ్డ. ఏదైనా జరిగితే భారత్ నా వెనుక నిలుస్తుందని చెప్పిన ధీరోదాత్తుడు మురళీనాయక్. అటువంటి జవాన్లు బార్డర్ లో మనకోసం నిలబడుతున్నారు వారికి అండగా మనం నిలబడాలి. ప్రధాని ఏ పిలుపునిచ్చినా దేశభక్తిని చాటాలి, ఇప్పటివరకు 25ఉగ్రదాడులు జరగ్గా, తొలిసారి మోడీజీ నేతృత్వంలో సరైన గుణపాఠం చెప్పాం, వందే మాతరం అంటూ లోకేష్ విద్యార్థులతో కలసి నినదించారు. ఈ సందర్భంగా డ్రీమ్ వాల్, యాంబిషన్ వాల్, గ్రాటిట్యూడ్ వాల్ పై విద్యార్థినీ, విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తీకరించారు. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అయి దేశానికి సేవచేస్తానని భీమిని ఎపి మోడల్ స్కూలు విద్యార్థిని జి.జితు, ఐఎఎస్ అధికారిని అవుతానని జి.జగదీష్, టీచర్ నై ఉత్తమ పౌరులను తయారుచేస్తానని భీమిని కెజిబివి జూనియర్ కాలేజి విద్యార్థిని సిహెచ్ ప్రియాంక, ఇంజనీరింగ్ చదివి దేశాభివృద్ధిలో కీలకమైన రోడ్లు వేస్తానని బోదెల జ్యోత్స్న తమ జీవిత లక్ష్యాలను వాల్ పై రాశారు. డాక్టర్ అయి పేదలకు సేవచేస్తానని నిడగల్లు జడ్ పిహెచ్ ఎస్ స్కూలుకు చెందిన ఆర్.ప్రజ్ఞ, ఎఐ ఇంజనీర్ అవుతానని పాలకొండ తమ్మినాయుడు స్కూలుకు చెందిన వావిళ్లపల్లి గాయత్రి, సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ చదివి చాట్ జిపిటి వంటి నవీన ఆవిష్కరణలు చేస్తానని పాలకొండ సత్యసాయి జూనియర్ కళాశాలకు చెందిన కొమరపు గుణశ్రీ తెలియజేశారు. గ్రాటిట్యూడ్ వాల్ పై పలువురు విద్యార్థులు తమ ఉన్నతికి కారకులైన వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. తాను పిహెచ్ డి చేసి పేరెంట్స్ ను బాగా చూసుకుంటానని కోటిపాం జడ్ పిహెచ్ ఎస్ కు చెందిన కె.లోకేష్ తెలుపగా, పాలకొండకు చెందిన ప్రహర్షిణి మంత్రి లోకేష్, కళాశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపగా, తమపై ప్రత్యేకశ్రద్ధ వహించి, ప్రోత్సహిస్తున్న చంద్రబాబు, లోకేష్ లకు రుణపడి ఉంటానని పాలకొండ సత్యసాయి కాలేజికి చెందిన కొమరపు గుణశ్రీ గ్రాటిట్యూడ్ వాల్ పై రాశారు.

## దరఖాస్తులు పునరావృతం కాకూడదు: సుధారాణి



**పార్వతీపురం, జూన్ 9, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు వచ్చే దరఖాస్తులు పునరావృతం కాకూడదని డి.ఆర్.డి. ఏ. పి డి ఎమ్. సుధా రాణి అన్నారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కు వచ్చే ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి కచ్చితమైన పరిష్కారం చూపించాలని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, ఈ సెక్షన్ సూపరెండెంట్ జి. శ్రీరామ మూర్తి తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. 44 దరఖాస్తులు అందాయి. పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అందిన కొన్ని దరఖాస్తు వివరాలు జియ్యమ్మవలస మండలం అర్నాడవలస గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నామని, వర్షాకాలంలో పిల్లలు స్కూల్ కి వెళ్లలేకపోతున్నారని కావున మా గ్రామానికి రోడ్డు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎం.సురేష్ అర్జీ అందజేశారు. విశాఖ డైరీ కంపెనీ 21 మంది పాడి రైతులకు బోనస్ చెల్లించినప్పటికీ, విశాఖ డైరీ పాచిపెంట గ్రామ ఏజెంట్ పాడి రైతులకు ఇవ్వకుండా నిలుపుదల చేసిన విషయంపై పూర్తి దర్యాప్తు చేసి మాకు రావలసిన బోనస్ ను ఇప్పించాలని మహంతి తవిటి నాయుడు, ఇతరులు దరఖాస్తు సమర్పించారు. పార్వతీపురం పట్టణం బెలగాంలో హెడ్ పోస్ట్ ఆఫీస్ వీధిలో చెత్త కుండి ఏర్పాటు చేయడం వలన పందులు సంచరిస్తున్నాయని వాటి వలన ప్రజలు వ్యాధులు బారిన పడుతున్నారని, పందుల సంచారం బారి నుండి ప్రజలను రక్షించవలసిందిగా గిరి పట్నాయక్, ఇతరులు దరఖాస్తు అందజేశారు. మక్కువ మండలం ఎర్రసామంతవలస గ్రామానికి చెందిన ఆర్.పార్వతమ్మ సర్వేనెంబర్ 101 లో గల భూమిని 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నానని నా యొక్క భూమిని వేరే వారు ఆక్రమించుటకు చూస్తున్నారని, ప్రభుత్వం వారు నా భూమిని రీ సర్వే జరిపించి నా పేరు మీద ఆన్లైన్ చేసి పాస్ బుక్ మంజూరుచేయాలనికోరారుజియ్యమ్మవలస మండలం బిత్రపాడు గ్రామానికి చెందిన ఎ.స్వాతి తన యొక్క కుమారుడికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం స్కూల్లో 6వ తరగతి కి సీట్ ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. పార్వతీపురం మండలం జమ్మిడివలస గ్రామానికి చెందిన అల్లు.కుమారి వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.మక్కువ మండలం చెముడు గ్రామానికి చెందిన జి. మోహన రావు కొత్త రేషన్ కార్డ్ మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. సీతంపేట మండలం సీతంపేట గ్రామానికి చెందిన బి. శ్రీనివాసరావు సర్వేనెంబర్ 8-1, 8-2 లో ఎ.726.82 సెంట్లు విస్తీర్ణం కలిగిన జిరాయితీ భూమికి రీ సర్వే జరిపించి నా పేరు మీద ఆన్లైన్ చేసి 1బి పాస్ పుస్తకం మంజూరు చేయవలసిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్ పాల్, ఉద్యానవన శాఖ అధికారి బి.శ్యామల, జిల్లా గ్రామీణాబివృద్ధి సంస్థ ఎ.పి.డిసత్యంనాయుడు, జిల్లాపశుసంవర్ధకశాఖఅధికారిడా.ఎస్.మన్మధరావు, ,జిల్లా పంచాయతీ అధికారి టి.కొండల రావు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## యోగా జీవితంలో భాగం కావాలి: ఎమ్మెల్యే జగదీశ్వరి




**గుమ్మలక్ష్మీపురం, జూన్ 9 (మేజర్ న్యూస్):** యోగ మనిషి జీవితంలో భాగస్వామ్యం కావాలని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆకాంక్షించారు. గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఎంపీడీవో సాల్మన్ రాజు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నుండి ఎల్విన్ పేట జంక్షన్ వరకు సోమవారం యోగాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక ఆరోగ్యవంతులుగా జీవించాలంటే దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాల్మన్ రాజు, ఎమ్మార్వో ఎన్.శేఖరం, పంచాయతీ, సచివాలయ, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మరో ఏడాదిలో ప్రభుత్వ స్కూళ్లలో సీట్లకు సిఫార్సులు






- సమస్యలపై స్పందించే విద్యామంత్రి లోకేశ్ రావడం అదృష్టం
- షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి అచ్చెన్న
- గిరిజన పాఠశాలలో చదివి మంత్రిస్థాయికి చేరానన్న సంధ్యారాణి
- అభివృద్ధిలో వెనుకబడ్డా విద్యలో ముందున్నామన్న బోనెల

**పార్వతీపురం, జూన్ 09, మేజర్ న్యూస్ :** మరో ఏడాదిలో ప్రభుత్వ స్కూళ్లలో సీట్లకు సిఫారసుచేసే పరిస్థితి వస్తుంది. ప్రభుత్వ విద్యను ఇంకా ముందుకెళ్లడానికి కలిసికట్టుగా పనిచేద్దామని జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... ఏపీలో చిట్టచివరి, అత్యంత వెనుకబడిన జిల్లా పార్వతీపురం మన్యం. ఎక్కువగా గిరిజనులు నివసించే జిల్లా. షైనింగ్ స్టార్స్ అవార్డులకు ఈ జిల్లాను ఎంపిక చేసుకున్నందుకు లోకేష్ బాబును అభినందించాలి. గత పాలకులకు ఇటువంటి కార్యక్రమం నిర్వహించాలన్న ఆలోచన ఎన్నడూ రాలేదు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో మన్యం జిల్లా రాష్ట్రంలో ప్రథమస్థానం వస్తుందని ఎవరూ ఊహించరు. విద్యద్వారానే అన్ని సమస్యలకు పరిష్కారమని గుర్తించి ఎన్టీఆర్, చంద్రబాబు, లోకేష్ ఎన్నో సంస్కరణలు తెచ్చారు. కష్టమైన విద్యాశాఖను పట్టుబట్టి తీసుకున్నారు లోకేష్. గతంలో ప్రభుత్వం సమస్యలపై స్పందించిన దాఖలాలు లేవు, ఎవరినీ వారి సమస్యలు చెప్పుకోనీయలేదు. ఇప్పుడు ప్రతిఒక్కరికీ స్వేచ్ఛ ఇచ్చారు. అయిదేళ్ల పాలకుల వల్ల రాష్ట్రం పూర్తిగా దివాలా తీసి, తీవ్ర నష్టం జరిగింది. వ్యవస్థలు కుప్పకూలాయి. అభివృద్ధి కుంటుపడింది. కష్టాలతో ప్రయాణం ప్రారంభించి ముందుకెళుతున్నాం. సమస్యలపై స్పందించే మంత్రి దొరకడం అదృష్టం. తల్లిదండ్రులు కూడా శ్రద్ధ చూపని విధంగా విద్యార్థులకు మంచి యూనిఫాం డిజైన్ ఇచ్చారు. గత అయిదేళ్లలో దుర్మార్గ ప్రభుత్వం నాడు-నేడు పేరుతో 4,500 కోట్లు దుర్వినియోగం చేశారు, భవనాలు పాడుచేశారు, అసంపూర్తిగా వదిలేశారు. డబ్బు ఖర్చుపెట్టి స్కూళ్ల ఎత్తేశారు. అనాలోచిత నిర్ణయాలతో సమస్యలు వచ్చాయని అన్నారు.

గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ... విద్యార్థులకు స్ఫూర్తినిస్తున్న మంత్రి లోకేష్ ఇక్కడకు రావడం మా అదృష్టం. టెన్త్, ఇంటర్మీడియట్ లో రాష్ట్రస్థాయి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందనలు. లోకేష్ వచ్చాక విద్యారంగంలో పెనుమార్పులు తెచ్చారు. గతంలో బాబుగారు ప్రతి గ్రామానికి స్కూలు, మండలానికో కాలేజి ఉండేలా చర్యలు తీసుకున్నారు. గురుకుల విద్యాలయాలు అన్న నందమూరి తారకరామారావు భిక్ష. ఆయన వల్లే మా విద్యార్థులు చదువు కొనసాగించ గలుగుతున్నారు. అభివృద్ధిలో వెనకబడ్డా విద్యలో మా విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారు. 8 గిరిజన మండలాల్లో ఫోన్ సిగ్నల్స్ సరిగా రావడం లేదు. ఇంటర్నెట్ సమస్య లేకుండా చూడాలని కోరుతున్నా. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో కడుపునింపిన ఘనత లోకేష్ దే. జోగంపేట స్కూలులో ఇద్దరు ఐఐటి, ముగ్గురు ఎన్ ఐటి సీట్లు సాధించారు. చదువుకొని సాధించాలన్న పట్టుదల మా విద్యార్థులకు ఉంది. ప్రోత్సహం ఇస్తే ఉన్నత స్థానానికి చేరుతారు. నేను గిరిజన స్కూలులో చదువుకొని ఈస్థాయికి వచ్చా. ప్రభుత్వ జూనియర్ కాలేజిలు తక్కువగా ఉన్నాయి, నియోజకవర్గానికి ఒక బాలికల జూనియర్ కాలేజి ఇవ్వండి. .

పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మాట్లాడుతూ... పార్వతీపురం జిల్లా ఒరిస్సాకు ముఖద్వారం. తెలుగు, ఒరియా సంస్కృతులు ఇక్కడ ఉంటాయి. అభివృద్ధిలో మేం వెనుకబడ్డాం కానీ, చదువులో వెనుకబడలేదు. టెన్త్ లో గత మూడు సంవత్సరాలుగా అభివృద్ధి చెందిన జిల్లాలను వెనక్కనెట్టి ముందువరుసలో నిలిచాం. మీ ఇన్స్పిరేషన్ తో టీచర్లను సత్కరించాం. ఇక్కడ ఎక్కువమంది ప్రభుత్వ స్కూళ్లు, కళాశాలల్లోనే చదువుతున్నారు. ప్రభుత్వపథకాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంటున్నా జిల్లా మాది. ఐఐటిలో మా ప్రాంత విద్యార్థికి 15వర్యాంకు వచ్చింది. మీ పర్యటనతో మాకు స్ఫూర్తినిచ్చారు. మీ అడుగు మాజిల్లా భవిష్యత్తు, జీవితాలను మార్చుతుందని నమ్ముతున్నాం. గతంలో టిడిపి ప్రభుత్వం సాంఘిక సంక్షేమ గురుకులాలను ఏర్పాటుచేసింది. రాబోయే రోజుల్లో మీ నేతృత్వంలో ప్రభుత్వస్కూళ్లలో సీట్లకోసం ప్రజాప్రతినిధులు సిఫారసు చేసేస్థాయికి ఎదుగుతాయి.

కలెక్టర్ పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ... అత్యధికంగా గిరిజన మండలాలు కలిగి వెనుకబడిన మా జిల్లాల్లో టెన్త్, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించాం. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఒకేషనల్ జూనియర్ కాలేజిల్లో కూడా మంచి ఫలితాలు వచ్చాయి. ఇందుకోసం కృషిచేసిన ఉపాధ్యాయ బృందాలకు అభినందనలు. మా ప్రాంతంలో సగం గిరిజన మండలాలు ఉన్నాయి. ఎక్కువమంది ప్రభుత్వ స్కూళ్లలోనే చదువుతారు. లక్షలో 40శాతం సంక్షేమ పాఠశాలల విద్యార్థులు, వారికి ప్రత్యేకమైన తర్ఫీదు ఇచ్చాం. ఆడపిల్లలు ఎనిమియాతో బాధపడుతున్నారు, వారికి భవిత కార్డు ద్వారా తెలియజేశాం. మెగా పిటిఎం సక్సెస్ ఫుల్ గా నిర్వహించామని చెప్పారు.

# నిత్య జీవితంలో యోగా భాగం కావాలి: ఎంపీడీవో

**గరుగుబిల్లి, జూన్ 9, మేజర్ న్యూస్:** నిత్య జీవితంలో యోగ ఒక భాగం కావాలని యోగా చేయడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు.మండల కేంద్రం లో బుధవారం వెలుగు ఆధ్వర్యంలో యోగాంధ్ర మాసోత్సవాలలో భాగ ముగా యోగా యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు మండల కేంద్రం లో సోమవారం ఆయా వీధులలో ర్యాలీ నిర్వహించడంతో పాటు బస్టాండ్ ఆవరణలో మానవహారం కార్యక్రమమును నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో యోగా ప్రధాన మైనదన్నారు.ప్రతిరోజు యోగా చేయడం వలన మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు.ప్రతిరోజు యోగా చేయడం వలన మానసిక ఉల్లాసము ప్రసాద్నిత ఆరోగ్యం




లభిస్తాయని పేర్కొన్నారు.మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు మాట్లాడుతూ ప్రతీ రోజు యోగా చేయడం వల్ల దీర్ఘకాలిక రోగాలకు చెక్ పెట్టవచ్చని పేర్కొన్నారు.మండల వెలుగు ఏపి ఎం పెదిరెడ్ల అప్పలనాయుడు మాట్లాడుతూ యోగాతో మానసిక ప్రశాంతత ఉంటుందని తెలిపారు. యోగాను దైనందిక జీవితంలో భాగం చేసుకోవాలని ఆనందము ఆరోగ్యం యోగాతోనే సాధ్యమని పేర్కొన్నా రు.గరుగుబిల్లి వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్ చందాన తిరుపతిరావు మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల అనారోగ్య సమస్య లను జయించవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ జె ఈ వంగపండు అఖిల్ నాయుడు, వర్క్ ఇన్స్పెక్టర్ మరిశర్ల భాస్కర రావు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది చింతాడ ఉదయకుమారి, వెలుగు సీసీలు బొంగు రామి నాయుడు,వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, మరియ దాసు, కొప్పర రమేష్, అంగన్వాడీ వర్కర్లు పల్ల కృష్ణవేణి, మహంతి పద్మావతి, మూడడ్ల స్వాతి,తది తరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఆధ్వర్యంలో పంచాయతీల్లో యోగాంధ్ర ర్యాలీ




**సీతానగరం, జూన్ 9, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గుచ్చి మి . సూరంపేట. చినబోగిలి. కాసాపేట. లచ్చయ్యపేట వంటి పల్లు గ్రామ పంచాయతీల్లో యోగాంధ్ర కార్య క్రమంలో భాగంగా ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో మాస్ ర్యాలీ లు నిర్వహించడం జరిగింది . ఈ మేరకు పెదబోగీలు పంచాయతీ పరిధిలో అప్పయ్యపేట గ్రామంలో జరిగిన మాస్ ర్యాలీ కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు యోగ చేయడంతో మానసిక ఒత్తిడి దూర మవు తుందని . యోగా చేయటంతో మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్య వంతులుగా ఉంటారని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు. శ్రీలక్ష్మి. ధనలక్ష్మి. మురళి. తిరుపతి. శశిభూషణ్. సంతోష్. సుధారాణి తో పాటు ఆయా పంచాయతీ కార్యదర్శులు. మహిళా పోలీసులు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



**రామభద్రపురం, జూన్ 9(మేజర్ న్యూస్):** యోగాతో ప్రతీ ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యం పొందుతారని తహసీల్దార్ ఆకుల సులోచనారాణి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం యోగాం ధ్రపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీ డి పి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఎంపీడో రత్నం మండల్ విద్య శాఖ అధికారి తిరుమల ప్రసాద్ హౌసింగ్ ఏ ఇ ఈవో పి ర్ డి వెంకటరమణ ఈవో శ్రీనివాసరావు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ఉద్యోగులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్న ఈ ర్యాలీ మండల కాంప్లెక్స్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాను ప్రతీ ఒక్కరూ ప్రతిరోజూ చేయడం ద్వారా మానసిక ఉల్లాసం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 60 మంది గర్భిణీలకు ఉచిత భోజనం పంపిణీ



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 9 (మేజర్ న్యూస్):** శ్రీశ్రీశ్రీ సత్యసాయి సేవా సమితి జిఎంవలస ఆధ్వర్యంలో 60 మంది గర్భిణీ స్త్రీలకు ఉచిత భోజనాన్ని సోమవారం పంపిణీ చేశారు. స్వామి అనుగ్రహంతో సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రీ సత్యసాయి భజన మండలి, జియమ్మవలస వారి ఆధ్వర్యంలో 60మందిగర్భిణీలు కుభగవాన్ శ్రీ సత్య సాయి మాత ప్రేమమృత ప్రసాదం (భోజనాలు )గర్భిణీ లకు పోలిరెడ్డి దాలినాయుడు పిల్లలు హేమశ్రీ, మరియు పోలిరెడ్డి షణము నాయుడు పుట్టినరోజు సందర్బంగా ఈ భోజనాలను పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జియ్యమ్మవలస డాక్టర్స్ పి.జగదీష్, సాయి ప్రసన్న,హాస్పిటల్ స్టాఫ్, భజనమండలి సభ్యులు పాల్గున్నారు.

## ఎండియు వాహనాలు కొనసాగించాలి



**పాలకొండ, జూన్ 9, మేజర్ న్యూస్:** ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టంగా అమలు చేయాలని, ఎం డి యు వాహనాలను కొనసాగించాలని, నాణ్యమైన సరుకులు అందించాలని కోరుతూ పాలకొండ మండలం డిప్యూటీ తహసిల్దారు కి సిపిఎం పార్టీ నాయుకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దావాల రమణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఎం డి యు వాహనాలు నిలిపివేసి రేషన్ బియ్యం డిపోల వద్ద తీసుకోవడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఎం డి యు వాహనాలు రద్దు చేయడం ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయడమేనన్నారు .దాదాపు 18,500 కుటుంబాలు ఈ వాహనాల్లో పనిచేసి జీవనం సాగిస్తున్నారని ఇప్పుడు వారందరికీ భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎండియు వాహనాలు కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అలాగే చాలామంది పేదలు వివిధ కారణాలవల్ల పనులు చేసుకొని ఎండీయూ వాహనాల ద్వారా బియ్యం తీసుకోకపోతే వారికి డిపోలో దగ్గరికి వెళ్లి రేషన్ సరుకులు తీసుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలతో కూడుకున్న సరుకులు అందించేలా చర్యలు తీసుకోవాలని అలాగే నగదు బదిలీ పథకం అమలు చేయాలని ప్రభుత్వ ఆలోచన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎండీయూ వాహనాలు నడిపించి రేషన్ సరుకులు అందించేలా చర్యలు చేపట్టాలని ,అదే మాదిరిగా రేషన్ డిపోలను కూడా కొనసాగించాల నిఅన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ ప్రతినిధులు కాదరాము, దూసి దుర్గారావు, ఎస్ నాగరాజు ఎన్ గోవిందా, ఎస్ సుధా, పాల్గొన్నారు

## వరి విత్తనాల కొరత లేకుండా అన్ని చర్యలు: మంత్రి అచ్చెన్నాయుడు



**రామభద్రపురం, జూన్ 9, మేజర్ న్యూస్ :** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రాష్ట్రంలో వరి విత్తనాల కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కే. అచ్చెన్నాయుడు తెలిపారు మండల కేంద్రంలో సోమవారం ఆయన కొద్ది సేపు విలేఖర్లతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ముందస్తుగా ప్రతీ జిల్లాకు విత్తనాలు సరఫరాపై లక్ష్యాలు తీసుకొని విత్తనాలు కేటాయించామన్నారు. అలాగే రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందులో భాగంగా గత తెలుగుదేశం హయాంలో మాదిరిగా రైత ఎలకు వ్యవసాయ యంత్ర పరికరాలు రాయితీపై అందిస్తున్నామని తెలిపారు. అలాగే చాలా జిల్లాలకు డ్రోన్లు కూడా కేటాయించామని, వీటి ద్వారా రైతులు సులభంగా ఎరువులు, పురుగు మందులు చల్లుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ నెలలోనే అన్నదాతా సుఖీభవ కింద రైతుల ఖాతాల్లో నగదు జమచేయ ఎడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వహ కార్యదర్శి చింతల రామకృష్ణ, వసంతుల సన్యాసినాయుడు, చింతల చినమ్మతల్లి, కనిమెరక వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ఉల్లాసం, ఉత్సాహం




**బొబ్బిలి, జూన్ 9, మేజర్ న్యూస్:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలను సోమవారం పట్టణం లో నిర్వహించారు. ఇందులో భాగంగా గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల మేరకు బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలో గల అన్ని సచివాలయంలో నిర్వహించిన "యోగాంధ్ర" అవగాహనా ర్యాలీలో భాగంగా కుమ్మరి వీధి సచివాలయంలో నిర్వహించిన అవగాహనా ర్యాలీలో మునిసిపల్ కమీషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ యోగా ఫిట్నెస్ కోసం మాత్రమే కాదు దాని వల్ల శారీరకంగా మరియు మానసికంగా చాలా లాభాలు ఉన్నాయి అన్నారు. శారీరక మరియు మానసిక ఆరోగ్యాలను పెంపొందించడంలో యోగ ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది అన్నారు. భారతదేశంలో కొన్ని వేల సంవత్సరాల క్రితం నుంచి యోగాను అభ్యనిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాంటి యోగాను రోజువారి వ్యాయామంలో భాగం చేసుకోవడం వల్ల మనకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ ర్యాలీలో 14 మరియు 18 వార్డుల కౌన్సిలర్లు మరియు ఇంచార్జీలు, వార్డు ప్రజలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పంపిణీకి వరి విత్తనాలు సిద్ధం



**రామభద్రపురం, జూన్ 9 (మేజర్ న్యూస్):** ఈ ఖరీఫ్ సీజన్లో రైతులకు అవసరమైన వరి విత్తనాలు పంపిణీకి సిద్దంగా ఉన్నాయని మండల వ్యవసాయధికారి వి.వెంకటయ్య తెలిపారు. మ ండల వ్యవసాయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ సబ్సిడీపై విత్తనాలు అందిస్తున్నామని, అవగాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ప్రస్తుతం 1121, ఆర్ ఎల్, సోనామసూరి, సాంబమసూరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు.

## యోగా జీవితంలో భాగం కావాలి




**సీతానగరం, జూన్ 9 మేజర్ న్యూస్:** నిత్య జీవితంలో మనిషి యోగ తో భాగస్వామ్యం కావాలని బూర్జ ఆయుర్వేద వైద్యురాలు హెచ్ హేమక్షి ఆకాంక్షించారు. అధికారుల ఆదేశాల మేరకు ఆమె ఆధ్వర్యంలో బూర్జ సచివాలయం పరిధిలో యోగాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక ఆరోగ్యవంతులుగా జీవించాలంటే దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయం. ఆరోగ్యశాఖ సిబ్బంది. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దాత సహకారంతో గర్భిణీలకు భోజనాలు ఏర్పాటు



**గరుగుబిల్లి, జూన్ 9,మేజర్ న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ప్రతినెల తనిఖీలు నిమిత్తం ఆయా గ్రామాల నుంచి వచ్చే గర్భిణీలకు బురదవెంక టాపురం (బివిపురం) గ్రామానికి చెందిన బొత్స శ్రీహరిరావు ,ఇంద్రాణి దంపతులు సహకారంతో సోమ వారం ఏర్పాటు చేశారు. పి ఎం ఎస్ ఎం ఎ పథక%శీ% కింద ప్రతినెల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు తనిఖీలు నిర్వహిస్తున్నారు.అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దాదాపు అన్ని గ్రామాల నుంచి తనిఖీలు నిమిత్తం ఆశ వర్కర్లు, గర్భిణీలను తీసుకు వస్తుంటారు. తనిఖీలు నిమిత్తం వచ్చిన గర్భిణీ లు తిరిగి ఇంటికి వెళ్ళేందుకు సుమారు మధ్యాహ్నం మూడు గంటలు అవుతోంది.ఈవిషయం తెలుసుకున్న మండల పరిధిలోని బురద వెంకటాపురం గ్రామానికి చెందిన బొత్స శివున్నాయుడు, గౌరమ్మ మరియు బొత్స శ్రీహరి రావు,ఇంద్రాణి దంపతులు ఆయా గ్రామాలనుంచి తనిఖీలు నిమిత్తం వచ్చే గర్భిణీలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించేం దుకు ముందుకు వచ్చారు.ఈమేర కు మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయి దేవసంస్థాన%శీ% ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తనిఖీలు నిమిత్తం పలు గ్రామాల నుంచి వస్తున్న గర్భిణీ లకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించేందుకు దాత అయి నటు వంటి బొత్స శ్రీహరిరావు, ఇంద్రాణి దంపతులు ముందుకు రావడం అభినందనీయమని వైద్య సిబ్బంది పేర్కొన్నారు.అదే విధంగా శ్రీషిరిడి సాయిదేవ సంస్థానం ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించ డం పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అభినందించారు.

## దైనందిన జీవనశైలిలో యోగా భాగం కావాలి



**గరుగుబిల్లి, జూన్ 9 ,మేజర్ న్యూస్:** దైనందిన జీవనశైలిలో యోగా భాగం కావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ఎంపీడీవో పైడితల్లి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ యోగా అభ్యాసానికి ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం ఇవ్వాలని పిలుపునిచ్చారు. “మన దైనందిన జీవనశైలిలో యోగా భాగమైనప్పుడే శారీరకంగా, మానసికంగా ఆనందకర మైన జీవితం సాధ్యమవుతుంద న్నారు. యోగా మన ఆరోగ్యానికి మెరుగైన మార్గమని, యోగ భారతీయ ప్రాచీన సంప్రదాయం అన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యం అని అందుకు యోగ సాధన గొప్ప ఫలితాలు ఇస్తుందనడంలో సందే హం లేదని అన్నారు.యోగా ఆరో గ్యానికి, మానసిక ప్రశాంతతకు, ఒత్తిడిని జయించుటకు గొప్ప సాధనమని పేర్కొన్నారు.జిల్లాలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని, ప్రతి ఒక్కరూ ఇందులో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, గృహ నిర్మాణ శాఖ జేఈ వంగపండు అఖిల్ నాయుడు, మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ మరిశర్ల భాస్కరరావు, వెలుగు సీసీలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు,వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, మరియదాసు, కొప్పర రమేష్, వివోఏలు ఇజ్జురోతు గౌరీ, గొట్టాపు జ్యోతి, వావిలపల్లి స్వాతి, బొబ్బిలి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు సమీక్ష సమావేశం



**బొబ్బిలి, జూన్ 09: మేజర్ న్యూస్:** పురపాలక సంఘ కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు మరియు సిబ్బందితో ఇంజనీరింగ్ పనులపై సోమవారం మున్సిపల్ చైర్మన్ ఆర్. శరత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్ట్యా ఇదివరకే టెండర్లు పిలిచిన పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించి పూర్తిచేసేలా చూడాలని ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు మరియు ఎంపీ లాడ్స్ నిధులు క్రింద చేపట్టిన పనులు వెంటనే చేపట్టి పూర్తిచేయాలని కోరారు. శాఖాపరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పనులు వెంటనే చేపట్టి పూర్తిచేసి పురపాలక సంఘాన్ని అభివృద్ధి పథంలో నిలిచేలా చూడాలని తెలియజేశారు. గౌరవ శాసనసభ్యులు వారి ఆదేశానుసారం గతంలో వచ్చినటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని చైర్ పర్సన్ వారు కాంట్రాక్టర్లకు భరోసా కల్పించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ సిబ్బంది, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి



**రామభద్రపురం, జూన్ 9 (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని అప్పరాజుపేట గ్రామానికి చెందిన ఒక మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందినట్లు ఎస్ఐ వెలమల ప్రసాదరావు తెలిపారు. అతని కథనం ప్రకారం బెవర సింహాచలం (65) అనే మహిళ కడుపునొప్పి తాళలేక గడ్డి మందు తాగిందని, వెంటనే బంధువులు ఆమెను బాడంగి ప్రభుత్వ ఆస ఎపత్రికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విజయనగరం ఆసుపత్రికి తరలించారని, అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందినట్లు తెలిపారు. ఈమెకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని, వీరిద్దరికి వివాహం అయినట్టు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**బొబ్బిలి, జూన్ 09: మేజర్ న్యూస్:** బొబ్బిలి గ్రోత్ సెంటర్ లో బెర్రీ కంపెనీ లో విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందారు. పట్టణ సిఐ కె సతీష్ కుమార్ ఆదేశాలు మేరకు ఎస్ఐ రమేష్ ఘటనా స్థలానికి వెళ్లి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జూన్ 9 వ తేదీ ఉదయం సుమారు 06:30 గంటలు సమయములో బెర్రీ కంపెనీ నందు 3 వి ఫ్లోర్ లో కేసింగ్ వర్క్ ను మహమ్మద్ దిల్ దార్ అన్సారీ తండ్రి రుస్తుం అన్సారీ(25)ముస్లిం , సీబలిబరి, ధన్ బాద్ జిల్లా, జార?ండ్ రాష్ట్రం ఆను అతను వెల్డింగ్ వర్క్ చేస్తూ ప్రమాద వశాత్తు ఎలెక్ట్రికల్ షాక్ తగిలి నందున అబీని ఆసుపత్రి కి తీసుకొని రాగ వైద్యులు చనిపోయి నట్లు తెలియపరచారు. అనంతరం మృతుడు తమ్ముడు అయిన మహమ్మద్ సొహైల్ తండ్ర రుస్తుం అన్సారీ ఏజ్: 22 , ముస్లిం , సీబలిబరి, ధన్ బాద్ జిల్లా, జార్ఖండ్ రాష్ట్రం ఆను అతను, తన అన్నయ్య బెర్రీ కంపెనీ నందు సుమారు 4 సంవత్సరములు నుండి పని చేస్తున్నట్లు తెలిపారు. తన అన్నయ్య మహమ్మద్ దిల్ దార్ అన్సారీ తండ్రి రుస్తుం అన్సారీ, ఎ షిఫ్ట్ డ్యూటి కి వచ్చి బెర్రీ కంపెనీ లో 3 వ ఫ్లోర్ లో కేసింగ్ వర్క్ వెల్డింగ్ చేస్తుండగా ప్రమాదవస్తు ఎలెక్ట్రికల్ షాక్ తగిలి చనిపోయినట్లు పోలీసులు కు తెలిపారు. మృతుడు తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

## ఎంఈఓ -1 ల సమస్యలపై మంత్రి లోకేష్‌కు రాష్ట్ర అధ్యక్షుడు సింహాచలం వినతి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 9 (మేజర్ న్యూస్):** మండల విద్యాశాఖాధికారి- 1 ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి వినతి పత్రం సమర్పించినట్లు ఎంఈఓ 1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం తెలిపారు. సోమవారం విద్యాశాఖ మంత్రి పార్వతీపురం మన్యం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్ళామన్నారు. ముఖ్యంగా ఎంఈఓ -1 లకు సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ కల్పించాలని కోరడం జరిగిందన్నారు. హై స్కూల్ హెచ్ఎంలకు, ఇతర గెజిటెడ్ అధికారులకు సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ ఉండగా మండలంలో దాదాపు 150 నుండి 200 మంది టీచర్లకు డి డి వో గా ఉన్న ఎంఈఓ-1 ల కు సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ లేకపోవడంతో చాలా ఇబ్బందికరంగా ఉందని, ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. అదేవిధంగా ఎంఈఓ -1 లకు 2017 నుండి ఇంతవరకు బదిలీలు నిర్వహించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, కావున బదిలీలు నిర్వహించాలని, జీరో సర్వీస్ తో బదిలీలకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఎంఈఓ -1 లకు రెగ్యులర్ డిప్యూటీ ఈవోలుగా, జిల్లా సెక్టోరియల్ అధికారులుగా, అసిస్టెంట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్లుగా పదోన్నతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, పాఠశాలల సందర్శన, తనిఖీలు విధులు నిర్వహిస్తున్న తమకు వాహన సౌకర్యం కల్పించాలని కోరడం జరిగిందన్నారు. మండల విద్యాశాఖకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు, పరిపాలనా విధులు నిర్వహిస్తున్న క్రమంలో చిన్నచిన్న కారణాలతో ఎంఈఓ 1 లను సస్పెండ్ చేస్తున్నారని, ఇందువల్ల ఎంఈఓలు ఎంతగానో ఇబ్బంది పడుతున్న విషయం మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తమ అసోసియేషన్ డైరీని విద్యామంత్రికి అందజేశామన్నారు. తమ వినతిపై సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి లోకేష్ హామీ ఇచ్చారని, సమస్యలపై సానుకూలంగా స్పందించడం పట్ల విద్యాశాఖ మంత్రి కి ఎంఈఓ 1 అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో నలుగురికి రూ.40వేలు జరిమానా: ఎస్ఐ ప్రసాదరావు



**రామభద్రపురం, జూన్ 9, మేజర్ న్యూస్:** డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ స్థానిక పోలీసులు చేపట్టిన వాహన తనిఖీల్లో పట్టుబడిన వివిధ ప్రాంతాలకు చెందిన 4గురుకు సాలూరు మేజిస్ట్రేట్ హర్షవర్ధన్ ఒక్కొక్కరికి 10 వేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ఇటీవల తమ సిబ్బంది ఆధ్వర్యంలో చేపట్టిన వాహన తనిఖీల్లో గరివిడి,కాకినాడ, కోరప కృష్ణాపురం,గడసాం గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడారని వారిపై కేసు నమోదు చేసి సోమవారం సాలూరు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టగా ఇలా తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిరంతరం తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని తేల్చిచెప్పారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు పై సమాచారం ఇవ్వాలని కోరారు.

## కొట్యాడ పాఠశాల ప్రగతిని కొనసాగించాలని కొత్త హెచ్ఎంను ఉపాధ్యాయులు కోరిన గ్రామస్తులు



**లక్కవరపుకోట, జూన్ 9 ,మేజర్ న్యూస్:** గ్రామంలో గల కొట్యాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రగతిని కొనసాగించాలని పూర్వం ఏ విధంగా అయితే ఉత్తమ ఫలితాలు విద్యార్థులు సాధించారో అదే విధానాన్ని కొనసాగించాలని గ్రామానికి చెందిన పెద్దలు వివిధ పార్టీల నాయకులు కొత్తగా విధుల్లోకి బదిలీపై వచ్చిన హెచ్ఎం జామి అప్పలనాయుడు ఇతర ఉపాధ్యాయులను కోరారు ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతాన్ని పలికారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మండలంలోనూ జిల్లాలోనూ ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తెచ్చేలా ఇప్పటివరకు ఇక్కడ పూర్వ హెచ్ఎం పద్మావతి ఆమె నాయకత్వంలో పని చేసిన ఉపాధ్యాయులు తమ వంతు కృషిని చేశారని తద్వారా కోట్యాడ ఉన్నత పాఠశాలకు ఒక ప్రత్యేకమైన పేరు వచ్చిందని ఆ పేరును నిలబెట్టేలా ఇప్పుడు విధుల్లోకి చేరిన కొత్త ఉపాధ్యాయులు తమ వంతుకృషి చేయాలనీ గ్రామానికి చెందిన పెద్దలు కొట్యాడ మహేష్ రాము జగన్నాథం తదితరులు అలాగే స్కూల్ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు ఈ ఏడాది ఫలితాల్లో జిల్లా సెకండ్ ర్యాంకు విద్యార్థిని సాధించిందని వచ్చే ఫలితాల్లో జిల్లా ఫస్ట్ ర్యాంకు వచ్చేలాగా ఉపాధ్యాయులు విద్యార్థులు కృషి చేయాలని అన్నారు ఈ సందర్భంగా నూతనంగా జాయిన్ అప్పలనాయుడు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తున్నామని అయితే కొట్టాడా గ్రామస్తులు చూపిస్తున్న అభిమానాన్ని ఇంతవరకు ఎక్కడా మేము చూడలేదని ప్రారంభంలోనే ఇంతగా అభిమానిస్తే మేము ఫలితాలు సాధించి పెడితే ఇంకా ఎంత అభిమానంగా చూస్తారో అన్న ఆశాభావం వ్యక్తం చేశారు పాము కూడా శక్తివంతుడు లేకుండా విద్యార్థుల్ల పట్ల అంకితభావంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు నిరంతరం ప్రణాళిక బద్ధంగా అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు పార్టీలకతీతంగా పాఠశాల ఉన్నత కోసం తమవంతు సహాయం అందిస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు హెచ్ఎం కి హామీ ఇచ్చారు.

## గుర్తు తెలియని మృతి దేహం లభ్యం



**సీతానగరం జూన్ 9 మేజర్ న్యూస్:** మండలంలో చినబోగిలి రైల్వే గేట్ సమీపంలో గుర్తుతెలియని ముద్దేహం లభ్యమయ్యింది. రైల్వే పోలీస్ అందించిన వివరాలు ప్రకారం గుర్తుతెలియని సుమరు 60 సంవత్సరాల వయస్సు కలిగిన మగవ్యక్తి గుర్తు తెలియని రైలు ఢీకొట్టడం వలన గాని , రైలు నుండి జరగడం వల్ల గాని తగిలినా గాయలతో చనిపోయి ఉంటారని మృతిదేహాన్ని బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచడం జరిగిందని. గుర్తు పట్టిన వారు వెంటనే బొబ్బిలి రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ బి. ఈశ్వరరావు సెల్ నంబర్ 830990138, 9491813163, 94906 17089 నెంబర్లకు తెలియజేయాలని కోరారు .

## అభ్యుదయ విద్యార్థికి షైనింగ్ స్టార్ అవార్డును అందజేసిన హోం మంత్రి అనిత



**బొబ్బిలి,జూన్ 09: మేజర్ న్యూస్:** బొబ్బిలి అభ్యుదయ పాఠశాలకు చెందిన పక్కి సాయి విజయ్ 2024-25 ఏడాదికి పదవ తరగతి పరీక్షలల్లో 596/600 మార్కులు సాధించి రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరిచిన కారణంగా బిసి డి విభాగంలో షైనింగ్ స్టార్ అవార్డు ప్రకటించింది. ఆ అవార్డు సోమవారం విజయనగరంలో హెూంశాఖా మంత్రివర్యులు వంగళపూడి అనిత, విజయనగరం నియోజకవర్గ ఎమ్మెల్యే అతిధి గజపతి మరియు కలెక్టర్ అంబేద్కర్ చేతులమీదుగా ఎస్ కాన్వెంక్షన్స్ లో అవార్డుతో సత్కరించారు. సాయి విజయ్ ని పాఠశాల కరస్పాండెంట్ గేదెల కూర్మి నాయుడు(నాని), ప్రిన్సిపాల్ శారదా, సిబ్బంది మరియు విద్యార్థులు అభినందించారు.

## హోం మంత్రి అనిత, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న ఎల్కోట మండలం విద్యార్థినిలు




**లక్కవరపుకోట, జూన్ 09: మేజర్ న్యూస్:** మండలంలోని వివిధ పాఠశాల లకు చెందిన విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం సైనింగ్ స్టార్స్ పేరుతో అందిస్తున్న ప్రతిభ అవార్డులకు ఎంపికయ్యారు వీరికి సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర హెూం శాఖ మినిస్టర్ అయిన వి అనిత అలాగే జిల్లా కలెక్టర్ అంబేద్కర్ ల చేతుల మీదుగా మీరు అవార్డులు అందుకున్నారు అవార్డులు అందుకున్న వారిలో జమ్మదవపేట కేంద్రంగా నడపడుతున్న మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు కొట్టాడ ఉన్నత పాఠశాల నుంచి పెదరెడ్ల భాగ్య ఎల్ కోట మోడల్ స్కూల్ నుంచి రొంగలి భాను తేజస్విని రంధి సాయి తేజస్విని చందలూరు పాఠశాల నుంచి పుట్టా గీతం కుమార్ నత్తల తేజ ఎల్ కోట ప్రైవేటు ఉన్నత పాఠశాల శ్రీ చైతన్య స్కూల్ నుంచి రొంగలి సాయి అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న వారికి ఆయా పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు జ్యోతి బా పూలే బి సి బాలికల పాఠశాల నుంచి సబ్బవరపు లిఖిత గేదెల పూజిత కాకినాడ చరిత శ్రీ లు కొత్తవలస మండలం తరుపున అవార్డ్స్ హెూమ్ మినిస్టర్ జిల్లా కలెక్టర్ చేతులు మీద అందుకున్నారు ప్రభుత్వం అన్ని వర్గాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ప్రోత్సాహం ఇవ్వడం మెచ్చు కో దగిన విషయం గా విద్యా వేత్తలు పేర్కొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 యాక్షన్ ప్లాన్ యూనిట్ ను ప్రారంభించిన చైర్మన్ శరత్



**బొబ్బిలి, జూన్ 09: మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఆదేశాల ప్రకారం అలాగే బొబ్బిలి శాసనసభ్యులు యొక్క సూచనలు మేరకు బొబ్బిలి ఎంపీడీవో ఆఫీస్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర 2047 బొబ్బిలి విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ను సోమవారం ప్రారంభించారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ ఆర్. శరత్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు, మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి, తహసీల్దార్ ఎం. శ్రీను, ఎంపిడిఓ పి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విజన్ - 2047 కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కిమిడి



**చీపురుపల్లి జూన్ 9 మేజర్ న్యూస్:** విజన్ - 2047 యాక్షన్ ప్లాన్ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రారంభ కార్యక్రమంలో శాసన సభ్యులు కిమిడి కళావెంకటరావు పాల్గొని ప్రారంభించారు. విజన్ ఏక్షన్ ప్లాన్ - 2047 పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. నియోజకవర్గ విజన్ 2047 అభివృద్ధి ప్రణాళికపై కళా వెంకటరావు మాట్లాడారు. కార్యక్రమంలో డి ఎల్ డి ఓ హేమసుందర్రావు, ఎంపిడిఓ ఎల్ త్రినాధరావు, తహశీల్దార్ ఎన్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## 15 సంవత్సరాలైనా పరిష్కారం కానీ త్రాగునీటి సమస్య: ముప్వల



**బొబ్బిలి, జూన్ 09: మేజర్ న్యూస్:** బొబ్బిలి ప్రజలకు పూర్తిస్థాయిలో త్రాగునీటి సమస్య తీరుస్తామని 2016లో ప్రతిపాదన తెచ్చి 2018 లో ఆ పథకానికి సంబంధించి తారకరామ కాలనీ పాఠశాల ప్రాంగణంలో శంకుస్థాపన చేసిన కొద్ది నెలల్లో ప్రభుత్వం మారిపోవడం వల్ల పనులు ఆగిపోయాయి. 2019లో మరోసారి శంకుస్థాపన చేసిన పథకం నిర్మాణంలో అడుగు ముందుకు పడలేదని బొబ్బిలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు జిల్లా అధికార ప్రతినిధి ముప్వల శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ జనాభా రోజురోజుకు పెరుగుతూ ఉండడంతో వేగావతి నది నుంచి భోజరాజపురం వాటర్ వర్క్స్ ద్వారా నీటిని పంపింగ్ చేసి సరఫరా చేస్తున్న ప్రక్రియకు నీటి కొరత వచ్చినప్పుడల్లా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ తరుణంలో 2018లో సువర్ణముఖి నది నుంచి 93.62 కోట్లతో రూపొందించిన అదనపు త్రాగునీటి పథకాన్ని యుద్ధ ప్రాతిపదిక ప్రారంభించి రాజా నగర్ కాలనీ, పోలీస్ స్టేషన్ ఎదురుగా, స్వామివారి వీధి, ఐటిఐ కాలనీలో 2360 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఐటిఐ కాలనీలో ట్యాంక్ నిర్మాణం పునాదులతో నిలిచిపోయింది. 2024 వేసవి కాలానికి అయినా త్రాగునీటి పథకాన్ని సిద్ధం చేస్తారు అని స్థానికులు అనుకున్నారు. ఈ పథకం పూర్తి అయితే మల్లంపేట గ్రామాలకు త్రాగునీటి సమస్య తీరుతుందని అలాగే పట్టణంలోని 31 వార్డుల్లో కుళాయిల ద్వారా సక్రమంగా నీరు అందుతుందని ఈ అవస్థలన్నీ పోవాలంటే సువర్ణముఖి నీటి పథకం రావాల్సిందని ప్రస్తుతం భోజరాజు పురంలోని వేగావతి నది నుంచి ప్రధాన వాటర్ వర్క్స్ ద్వారా త్రాగునీటిని పూర్తిస్థాయిలో అందించలేకపోతున్నారని పట్టణ జనాభా పెరగడం ప్రజల త్రాగునీటి అవసరాలకు తగ్గట్టుగా రోజు నీటిని సరఫరా చేయలేకపోతున్నారని అన్నారు. 15 సంవత్సరాలైనా త్రాగునీటి సమస్య తీర్చలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటిన ఈ సమస్యపై ఈ వేసవి కాలానికి సంబంధించి ఇప్పటివరకు ఏమీ మాట్లాడక పోవటం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి బొబ్బిలి పట్టణ ప్రజలకు త్రాగు నీటి సమస్య తీర్చాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి



**బొబ్బిలి,జూన్ 09, మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణం తారకరామ కాలనీ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొన్న సంఘటన మహిళ మృతి చెందారు. ఈ సంఘటన సోమవారం జరిగింది. మృతురాలు బలిజిపేట మండలం అరసాడ గ్రామానికి చెందిన సారా లక్ష్మి కేరాఫ్ గుల్ల సత్యం నాయుడు చెందినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేవాలయాల కేంద్రంగా కార్యక్రమాలు జరుగుతూ ఉండాలి



అచ్యుతాపురం,జూన్ 9, మేజర్‌న్యూస్: ప్రతీ గ్రామంలో దేవాలయ కేంద్రంగా వారం వారం భజన,పౌర్ణమికి సామూహిక హారతి, ఏకాదశికి నగర సంకీర్తన వంటి కార్యక్రమాలు జరుగుతూ ఉండాలని సమరసతా సేవా ఫౌండేషన్ యలమంచిలి సబ్ డివిజన్ కార్యదర్శి కొల్లి అప్పారావు అన్నారు. రాంబిల్లి మండలం, కొత్తపేట శివారు రెల్లివీధిలో "సమరసతా సేవా ఫౌండేషన్" ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి సహకారంతో నిర్మించిన దుర్గమ్మ ఆలయం సోమవారం ప్రారంభోత్సవం జరిగింది.రేపు అనగా మంగళవారం భారీ అన్నసంతర్పణ నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ తెలియజేసిందని, గతంలో టిటిడి సహకారంతో "సమరసతా సేవా ఫౌండేషన్" ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ సి,ఎస్ టి మరియు మత్స్యకార గ్రామాలలో 502 దేవాలయాలు నిర్మించటం జరిగినదని , అలాగే ఇప్పుడు 111 దేవాలయాలు నిర్మించటం జరిగిందన్నారు. బాలవికాస కేంద్రం మంజూరు అవుతుందని మాతాజీని ఎంపిక చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి సబ్ డివిజన్ కార్యదర్శి కొల్లి అప్పారావు,మండలం కన్వీనర్ చింతకాయల గగన్ కుమార్,కారే రాముడు ఆలయ కమిటీ సభ్యులు కసింకోట దేవుడు, బంగారి లక్ష్మణ్, అప్పారావు,అర్చకులు కశింకోట శివ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై మహిళ సర్పంచులు ఫిర్యాదు




నర్సీపట్నం, జూన్ 9, మేజర్‌న్యూస్: సాక్షి ఛానల్ డిబేట్‌లో అమరావతి రాజధానిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టులు కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణరాజు లపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి ఆధ్వర్యంలో నాతవరం మండలం ఎర్రవరం గ్రామ సర్పంచ్ సత్యవతి, మాకవరపాలెం సర్పంచ్ శిరీష, నియోజకవర్గానికి చెందిన మహిళలు కలిసి నర్సీపట్నం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఇన్‌చార్జ్ సీఐ రేవతమ్మ, ఎస్సై రమేష్ లకు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యవతి మాట్లాడుతూ "06-06-2025న సాక్షి ఛానల్ నిర్వహించిన డిబేట్‌లో పాల్గొన్న కొమ్మినేని శ్రీనివాసరావు మరియు కృష్ణరాజు 'అమరావతి దేవతలకు రాజధాని కాదు, వేశ్యలకు రాజధాని' అని చేసిన వ్యాఖ్యలు మహిళలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలు మహిళలను అవమానపరిచే విధంగా ఉన్నాయని అన్నారు. ఆ వ్యాఖ్యల ద్వారా ప్రత్యేకంగా దళిత మహిళలను లక్ష్యంగా చేసుకుని అవమానించేలా మాట్లాడడం మాతో పాటు మహిళ సమాజాన్ని అగౌరపరిచారని అన్నారు . అమరావతిలో ఉన్న బౌద్ధ మతస్తూప ప్రాముఖ్యతను తక్కువ చేసి, హిందూ మత దేవతలను అవహేళన చేసేలా చేసిన వ్యాఖ్యలు మతపరమైన చిచ్చుకు దారితీయవచ్చు అని వారు పేర్కొన్నారు. చేబ్రోలు కిరణ్ అనే తెలుగుదేశం పార్టీ కార్యకర్త భారతి రెడ్డిని తప్పుగా మాట్లాడినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ చేబ్రోలు కిరణ్ ను పార్టీ నుండి సస్పెండ్ చేసి అరెస్టు చేయించారు. అదేవిధంగా వీరిని అరెస్ట్ చెయ్యాలని అన్నారు. ఈ వ్యాఖ్యలు ప్రాంతీయ, మత, సామాజిక వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ఉద్దేశంతో చేయబడ్డట్టు అనిపిస్తోంది. "అమరావతి వేశ్యలకు రాజధాని" అని పేర్కొనడం ద్వారా దళిత మహిళలను అవమానించడమే కాకుండా, అమరావతి ప్రజల గౌరవం, ఆ ప్రాంతానికి ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ను హీనపరిచే ప్రయత్నమైంది. సాక్షి ఛానల్ యాజమాన్యం, పాల్గొన్న జర్నలిస్టులు కలసి అమరావతి రాజధాని పరువు తీయటానికి కుట్రపూరితంగా వ్యవహరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మీడియా వేదికగా తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, దళిత మహిళల పట్ల జరిగిన ఈ అన్యాయానికి సంబంధించి సాక్షి ఛానల్ యాజమాన్యంపై మరియు సంబంధిత జర్నలిస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, తాండవ ఛైర్మన్ కరక సత్యనారాయణ, జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య, మండల నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, ఇన్‌చార్జులు సహ నియోజకవర్గానికి చెందిన అనేక మంది మహిళలు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఆధార్ క్యాంపులు- ఎంపీడీవో ఏం ఉషారాణి




మునగపాక, జూన్ 9, మేజర్‌న్యూస్: మండలంలో నిర్దేశించిన గ్రామాలలో ప్రత్యేకమైన ఆధార్ క్యాంపులు ఈనెల 10వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఆయా సచివాలయాల్లో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఏం ఉషారాణి తెలిపారు, ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు బాల ఆధార్, ఫోన్ నెంబర్ లింకు, బయోమెట్రిక్ తదితర ఆధార్ సేవలను ,10 తేదీ మంగళవారం టీ .సిరసపల్లి, చూచుకొండ మునగపాక,11 తేదీ బుధవారం టి సిరస పల్లి, గణపర్తి, తిమ్మరాజుపేట, 12వ తేదీ గురువారం పాటి పల్లి, మెల్లిపాక నాగులపల్లి, 13వ తేదీ శుక్రవారం రాజుపేట,చెర్లోపాలెం,ఒంపోలు గ్రామాల పంచాయతీ కార్యాలయంలో ఆధార్ క్యాంపులను ప్రజలు, చిన్న పిల్లలు, ఉపయోగించుకోవాలని అన్నారు.

## షైనింగ్ స్టార్ అవార్డులు అందుకున్న విద్యార్థులు



నర్సీపట్నం, జూన్ 9, మేజర్ న్యూస్: ఈ ఏడాది మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షలలో అత్యున్నత ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులకు జిల్లావ్యాప్తంగా షైనింగ్ స్టార్-2025 అవార్డులను సోమవారం అందజేశారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలోని పెంటకోట కన్వెన్షన్ హాల్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు అవార్డులతో పాటు ఒక్కొక్కరికి రూ 20 వేల షైనింగ్ స్టార్ -2025 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి తో పాటు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన తోట చిరంజీవి కార్తికేయ, పేరూరి హర్షవర్ధన్, దన్నిన తేజస్విని, పోతల కేశవ ప్రియ, పాడి ప్రశాంత్, మిరియాల నవ్యశ్రీలు షైనింగ్ స్టార్ అవార్డులు అందుకున్నారని మండల విద్యాశాఖ అధికారి 1 చీడిపల్లి తలుపులు తెలిపారు.

## ప్రతిభ అవార్డు అందుకున్న విద్యార్థిని" శ్రీలత"




నక్కపల్లి, జూన్ 9, మేజర్‌న్యూస్: రోలుగుంట మండలం రోలుగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న హెడ్ కానిస్టేబుల్ సురేష్ కుమార్తె శ్రీలత సోమవారం అనకాపల్లిలో జరిగిన ప్రతిభ అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ ,జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ల చేతుల మీదుగా అందుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండలం నుంచి ఎంపికైన శ్రీలతను వారి తల్లిదండ్రులు సురేష్ ,స్వరూప రాణిలను అభినందించారు.

## టిడిఆర్ బాండ్లు వద్దు - నగదు రూపంలో ఇవ్వాలి

### - ఎంపీ సీఎం రమేష్ ను కోరిన బాధితులు



మునగపాక, జూన్ 9, మేజర్‌న్యూస్: అనకాపల్లి బైపాస్ నుంచి అచ్యుతాపురం వరకు సుమారు 14 కిలోమీటర్ల రోడ్డు విస్తరణలో కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం నగదు రూపంలో ఇవ్వాలని స్థానిక అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ను వినతి పత్రం ద్వారా సమస్యను తెలియజేశారు, ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ బాధితుల అకౌంట్ లోనే నగదు జమ చేస్తామని, చెప్పి బ్యాంక్ పాస్ పుస్తకాలు,భూముల యాజమాన్య హక్కుపత్రాలు, తీసుకొని , మరలా ఇప్పుడు టి డి ఆర్ బాండ్లకు సహకరించమని చెప్పడం అన్యాయంగా ఉందని ఎంపీ సీఎం రమేష్ దృష్టికి బాధితులు తెలియజేశారు, వెంటనే ఎంపీ సీఎం రమేష్ స్పందించి వివిఎంఆర్డి అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను తెలుసుకొని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రోడ్డు విస్తరణ బాధ్యతలు భీమరసెట్టి శ్రీనివాసరావు, బొడ్డేడ రామచంద్రరావు, ఆడారి అచ్చం నాయుడు, కర్రి కృష్ణ, బొడ్డేడ సీతారాం, తదితరులు పాల్గొన్నారు

## మండలానికి 27 మంది ఉపాధ్యాయులు రాక



రావికమతం, జూన్ 9, మేజర్‌న్యూస్: మండలంలో వివిధ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించేందుకు సోమవారం 27 మంది ఉపాధ్యాయులు జాయిన్ అయ్యారని ఎంఈఓ తలుపులు తెలిపారు. మండలంలో 60 ప్రాథమిక పాఠశాలలకు గత విద్యా సంవత్సరంలో 165 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహించే వారిని తెలిపారు. సాధారణ బదిలీల్లో భాగంగా వీరిలో 11 మంది ఇప్పటివరకు ఇతర మండలాలకు బదిలీపై వెళ్లిపోయారని చెప్పారు. ఇతర మండలాల నుంచి 27 మంది ఉపాధ్యాయులు రావికమతం మండలం లో విధులు నిర్వహించేందుకు వచ్చేరని వివరించారు.

## మత్స్యకారులు" పుస్తకం ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



నక్కపల్లి, జూన్ 9, మేజర్‌న్యూస్: సముద్రంలో ఉప్పొంగే కెరటాలు మాదిరి తమ మత్స్యకారులు జీవితాలు ఆటుపోటులను ఎదుర్కొంటారని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. పిక్కి కోదండ రావు రచించిన పుస్తకాన్ని ఆసీలమెట్ట కార్యాలయంలో సోమవారం ఉదయం వాసుపల్లి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల గురించి ఎంతో క్షుణ్ణంగా రాసిన కోదండరావుకు, పశ్చిమగోదావరి జిల్లా తణుకు అంబేద్కర్ సాహిత్య అకాడమీ మురాల నవీన్ కుమార్‌లకు అభినందనలు తెలియజేశారు. పుట్టుక- వికాసం - అభివృద్ధి అంశాలపై వారు పడుతున్న ఆవేదన, జీవనశైలి పై పుస్తక రూపంలో విడుదల చేయడం అభినందనీయమన్నారు. మత్స్యకారుల కష్టాన్ని, అనుభవించే ఆనంద క్షణాలను కూడా అక్షర రూపంలో చూపించారన్నారు. ఈ గ్రంథం ఒక కులం చరిత్రను ఎత్తిచూపడం కాదన్నారు. వారి కన్నీటి గాథల్ని మనకెన్నడు మరిచిపోలేని విధంగా మహా కావ్యాన్ని అందించారని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. ఈ మత్స్యకారులంటే కేవలం సముద్రంలో వేటకు మాత్రమే పరిమితం కాకుండా ఎన్నో అద్భుతాలు సృష్టించిన వారిలో వారు కూడా ప్రముఖ పాత్ర వహించారన్నారు. మత్స్యకారుల పిల్లలు భవిష్యత్తు మెరుగుపడాలని, వారు బాగా ఉన్నత చదువులు అభ్యసించి, వారికివారే మత్స్యకారుల తలరాతలు మార్చుకునే విధంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర పై అవగాహన ర్యాలీ



**కొత్తూరు, జూన్ 9, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న చేపట్టే కార్యక్రమానికి మండల పరిషత్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ సోమవారం చేపట్టారు. స్థానిక యంపిడిఓ కార్యాలయం నుండి చేపట్టిన ర్యాలీ లో మండల పరిషత్ సిబ్బంది తో సహా వివిధ శాఖలకు చెందిన అధికార్లు సిబ్బంది పాల్గొన్నారు. ర్యాలీ లో పాల్గొన్న మండల పరిషత్ ఉపాధ్యక్షులు తులసీ వర ప్రశాదారావు మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంప్రజలను ప్రేపించడా నికి ఈ రోజున అన్ని గ్రామ వార్డు సచివాలయాల్లో ర్యాలీ లు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,హెచ్ సి యం ఆదేశించిందని అన్నారు.యోగ అన్నది హిందూ ఆధ్యాత్మిక సాధన లో ఒక భాగమన్నారు.శారీరక సాధనల సమాహారం, వ్యాయామ సాధనల సమహారం అధ్యాత్మిక రూపమన్నారు.స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ లో మానవహారం ఏర్పడి జూన్ 21 న నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమం విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో తులసీ వర ప్రసాదరావు తో సహా యంపిపి సవర సావిత్రి, యంపిడిఓ నీరజ కార్యాలయం సూపరెండెంట్ బివియస్ ప్రసాదరావు (రాంబాబు )వెలుగు, ఉపాధి సిబ్బంది , మరియు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలతో ఉజ్వాల భవిష్యత్తు



**సరుబుజ్జిలి, జూన్ 9, మేజర్‌న్యూస్:** క్రమశిక్షణ, పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఆస్కారం కలుగుతుందని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం పట్టణంలో సోమవారం ఇటీవల విడుదలైన 10వ తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సత్కరించారు. సరుబుజ్జిలి మండలం కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన గేదెల తపస్వి, మావుడూరు అమృత, ఆకుల ప్రసన్నకుమార్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి 20000 రూపాయలు, మెడల్ సర్టిఫికేట్ కేంద్ర మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం పై అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయుల కృషితో ఇలాంటి ఫలితాలు సాధ్యమవుతున్నాయని కొనియాడారు. అత్యధిక మార్కులు సాధించడం పై స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మెల్యేలు గొండు శంకర్రావు, బొగ్గు రమణమూర్తి చేతుల మీదుగా ఈ బహుమతులను అందజేశారు. స్కూల్ కరస్పాండెంట్ బెవర హరి నారాయణ, ప్రిన్సిపాల్ బెవర కృష్ణవేణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుణ్ణి పరామర్శించిన ఎమ్మెల్యే మామిడి



**కొత్తూరు, జూన్ 9, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తండ్రి మృతి చెందడం తో విశాఖపట్నం గాజువాకలో శ్రీనివాసరావు ఇంటికి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వెళ్లి ఆయన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే శ్రీనివాసరావు తండ్రి పల్ల సింహాచలం కూడ ఎమ్మెల్యే గా ప్రజలకు సేవలందించారు. మృతుని చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్ధించారు.ఆయనతో సహా పలువురు దేశం పార్టీ అగ్ర నేతలు ఉన్నారు.

## మీడియా కథనాలపై ఫిర్యాదు..



**నరసన్నపేట, జూన్ 9, మేజర్‌న్యూస్:** ఈనెల 6వ తేదీన సాక్షి మీడియాలో కృష్ణం రాజు అమరావతి రైతులను, మహిళలు కించపరుస్తూ వేశ్యలు అనే పదం వాడటం జరిగిందని దానిని ఖండిస్తూ నియోజకవర్గ సమన్వయ కర్త బగ్గు అర్చన ఆధ్వర్యంలో తెలుగు మహిళ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నరసన్నపేట పోలీస్ స్టేషన్ ఎస్ ఐ కు పిర్యాదు చేశారు. అంత్రము ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్ర రాజధాని అమరావతి పనులు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతుంటే అది చూసి ఓర్వలేక వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రరెడ్డి, సాక్షి మీడియా తప్పుడు వాక్యాలు, కదనాలు ప్రసారం చేస్తున్నారని, ఆ కోణంలో నే సాక్షి మీడియా డిబేట్ పేరుతో అమరావతి మహిళలు కించపరుస్తూ కృష్ణరాజు మాట్లాడిన మాటలు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వెంటనే కృష్ణంరాజు పై మరియు సాక్షి మీడియాపై తగు చర్యలు తీసుకొవాలని పిర్యాదు చేశారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, పాగోటి ఉమామహేశ్వరీ ,ప్రధాన కార్యదర్శి బలగ భారతి , పార్లమెంట్ సెక్రటరీ గురుబిల్లి ఝాన్సీ ,మహిళ అధ్యక్షరాలు పూచ్చల కల్పన ,మాజీ సర్పంచ్, ఊన్న రాజేశ్వరి మండల సెక్రటరీ లబ్బ ధన లక్ష్మి , గుణుపూరు రామలక్ష్మి ,భూదేవి మరియి పట్టణ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## రాయితీ వరి విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

### -జీరు భీమరావు, రెడ్డి అప్పన్న



**సంతబొమ్మాళి, జూన్ 9, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖద్వారా రాయితీపై అందజేస్తున్న వరివిత్తనాలు సద్వినియోగం చేసుకుని లాభసాటి వరి సాగు చెయ్యాలని సంతబొమ్మాళి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న రైతులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఖరీఫ్2025 రాయితీ వరి విత్తన పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. గౌరవ వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో ఈ ఏడాది రెండు వారాల ముందుగానే వరివిత్తనాలను రప్పించి పంపిణీ చేయడం సంతబొమ్మాళి మండల రైతులకు శుభ సూచకం అని తెలిపారు. వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు మాట్లాడుతూ ప్రస్తుతం BPT5204, MTU7029, MTU1318,MTU1121, MTU1061, MTU1064,MTU1224, RGL2537 వరి రకాలు మొత్తంగా 1380క్వింటాళ్లు .మండలంలోని వివిధ రైతుసేవా కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచామని, రైతులు సత్వరం వినియోగించుకోవాలని సూచించారు. అవసరాన్ని బట్టి అదనంగా వరి విత్తనాలు తెప్పించుటకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి లు చిదపాన ధర్మార్జునరెడ్డి, కర్రి విష్ణుమూర్తి, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, ధూపాన రమణారెడ్డి, లమ్మత చక్రవర్తి, పుక్కళ్ళ శ్రీనివాస్, అల్లు రమేష్, ముద్దపు లచ్చన్న, తంగి రమణమూర్తి, అట్టాడ తిరుపతిరావు,సెవ్వాన ప్రసాదరావు, సూరాడ ధనరాజు, పప్పు కృష్ణారావు, సిమ్మ కృష్ణ, కొండాల కొండయ్యల తో పాటు సంతబొమ్మాళి పిఏసిఎస్ సి ఈఓ మాధురి, వ్యవసాయ విస్తారణాధికారి మెండ పావని, మరియు వ్యవసాయ సహాయకులు బాలక సాయి కిషోర్, దేవాది సాయిరాజు, వాదాల బాలకృష్ణ మరియు గిన్ని భీమారెడ్డి పాల్గొన్నారు.

## బది' లీలలు.. ఒకపక్క ఆరాటం, మరోపక్క పోరాటం..



**నరసన్నపేట, జూన్ 9, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల బదిలీలలో ఇప్పటివరకు గుట్టుగా సాగిన వ్యవహారం, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలతో రోడ్డు ఎక్కింది. ప్రభుత్వం తమకు హామీ ఇచ్చింది మాన్యువల్ గా కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఉధృత పోరాటాలకు ఉపాధ్యాయ సంఘాలు నడుంబిగించాయి. చట్ట వ్యతిరేకమైన చర్య ఇంతవరకు బదిలీలు సాఫీగా కొనసాగాయి కదా, ఎస్జీటీ కౌన్సిలింగ్ కూడా వెబ్ ఆప్షన్స్ లోనే కొనసాగుతుందని, సమయము ఆదా అవుతుంది, పైరవీలు ఉండవు, గతంలో జరిగిన కౌన్సిలింగ్ విధానమే కదా, ప్రస్తుతము వెబ్ కౌన్సిలింగ్ జరిగింది కదా ఇంకా ఎందుకు ఆందోళనలు. స్వయంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించడం పట్ల ఉపాధ్యాయులు నిర్గాంత పోయారు. ఉపాధ్యాయుల ఆక్రోసాన్ని ఇంకా పెంచింది. ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని, ఉపాధ్యాయులు ఆప్షన్స్ ఇవ్వవద్దని, సంఘ నేతలు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఉద్బోధిస్తున్నారు. సందట్లో సడే మియా అన్నట్టు కొంతమంది ఉపాధ్యాయులు ఆప్షన్ ఇచ్చేందుకు సిద్ధపడ్డారు. ఉపాధ్యాయ బదిలీల్లో తమకు అనుకూలమైన ప్రాంతాలు కావాలని, ప్రభుత్వం కల్పించిన అన్ని అవకాశాలను ఉపయోగించుకుని, సీనియారిటీ లిస్టులో ముందుండేందుకు ఉపాధ్యాయ మేధావి వర్గం చేసిన ప్రయత్నాలలో ఆశ్చర్యం గొలిపే వింతలు చోటుచేసుకున్నాయి. ఆరోగ్యరీత్యా కొంతమంది, అనుభవాలు రీత్యా ఇంకొంతమంది, స్పోజ్ కోట రీత్యా ఇంకొంతమంది అవకాశాలు ఉపయోగించుకున్నారు. 8 ఏళ్లకు ఒకసారి ఉపయోగించవలసిన స్పౌజ్ కోట బదిలీలు జరిగిన ప్రతిసారి, ఇటు భార్య, అటు భర్త ఉపయోగించుకుంటున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. నివాస స్థలానికి దగ్గరలో పనిచేయాలనే ఆత్రుతతో అన్ని అవకాశాలు ఉపయోగించుకున్న ఉపాధ్యాయ వర్గాలు తమ ప్రయత్నంలో విజయం సాధించాలనే తాపత్రయంతో రోడ్డెక్కి ధర్నాలు నిరసనలు చేపట్టాయి. ప్రభుత్వం బదిలీలు చేపట్టిన నాటినుండి వెబ్ కౌన్సిలింగ్ వద్దని పోరాటం చేస్తే కొంత ఫలితం దక్కేదేమో? గతంలో వెబ్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు జరిగినప్పుడు ఈ ఉపాధ్యాయ సంఘ నేతలు ఎందుకు ధర్నాలు చేపట్టలేదో అర్థం కాని విషయం. 8 సంవత్సరాలు పూర్తవకముందే బదిలీలు చేపట్టినా నోరు మెదపని నేతలు, నేడు ధర్నాలు పేరిట రోడ్డు ఎక్కడ కొందరికి మింగుడ పడడం లేదు. ప్రతి సమస్యకు రోడ్డు ఎక్కడమే పరిష్కార మార్గముగా ఎంచుకున్న సంఘ నేతలు, గత ప్రభుత్వ పాలకులపై ఎందుకు నోరు మెదపలేదో అన్న సంశయం వ్యక్తం అవుతుంది. బదిలీల కోసం ఎంత ఆందోళన చేపట్టడం కొంతమంది ప్రయోజనాలకే అని కొందరు ఉపాధ్యాయులు వ్యాఖ్యానిస్తున్నారు. నిజంగా నష్టపోయే ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ సంఘ నేతలు ఊరట కల్పించడంలో విఫలమయ్యారనే అపవాదు మోయవలసి వస్తుంది. సుదూర ప్రాంతాలలో పనిచేసే ఉపాధ్యాయ వర్గాలు, ఎప్పుడూ నష్టపోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఖరీఫ్ సీజన్లో రైతులకు అందుబాటు లో ఉండండి



**కొత్తూరు, జూన్ 9, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ సీజన్ లో వ్యవసాయ అధికార్లు రైతులకు అందుబాటులో ఉండాలని వైస్ యంపిపి యల్ తులసి వర ప్రసాదరావు అన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్య లయం లో రైతులకు వరి విత్తనాల ను ఆయన పంపిణీ చేశారు.రైతుల కు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా విత్తనాలు, ఎరువులు , పురుగు మందులు, వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు.ప్రభుత్వం రైతులకిచ్చే సబ్సిడీ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక రైతుల సమస్యలను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టిలో పెట్టి ఆయన కృషి తో పరిష్కారం అయ్యేలా చూస్తామ్మన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అచ్చుతాపురంలో తెలుగుదేశం పార్టీ సమన్వయ సమావేశం



**అచ్యుతాపురం, జూన్ 9, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గం అచ్చుతాపురం నందుగల ఎస్ కే ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఎలమంచి నియోజకవర్గం ఇంచార్జ్ మరియు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొల్లు రవీంద్ర మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు , నియోజవర్గ పరిశీలికులు బోండా జగన్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి లాలం భవాని భాస్కర్ , డీసీఎంఎస్ చైర్మన్ శ్రీ కోటిని బాలాజీ , రాష్ట్ర కార్యదర్శిలు రాజన్న రమేష్ కుమార్ ధూళి రంగనాయకులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ , జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ కుటుంబ సభ్యుల సమస్యలకు బాధ్యత నేను తీసుకుంటానని, త్వరలోనే నియోజవర్గంలో అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామని, కూటమి ధర్మాన్ని పాటిస్తూనే ఏ కార్యకర్తకు అన్యాయం జరగకుండా అండగా ఉంటామని, వైసిపి చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలలోకి తీసుకెళ్లి, మన కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విశాఖ జిల్లాలో 12 మంది ఎమ్మార్వోలు బదిలీ

**విశాఖపట్నం, జూన్ 9, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లాలో పనిచేస్తున్న 12 మంది తహసీల్దారులను వివిధ ప్రాంతాలకు బదిలీ చేస్తూ విశాఖ జిల్లా కలెక్టర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

పెందుర్తి తహసీల్దారుగా పనిచేస్తున్న ఆనంద్ కుమార్ ను అనకాపల్లి జిల్లాకు బదిలీ చేశారు. మాడుగుల తాసిల్దార్ గా పనిచేస్తున్న ఎం భుజంగరావును అనకాపల్లి జిల్లాకు అలాట్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆఫీస్ సూపర్డెంట్ గా పనిచేస్తున్న బి.నాగరాజు అనకాపల్లి జిల్లాకు బదిలీ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపర్డెంట్ గా పనిచేస్తున్న సిహెచ్ తిరుమలరావు ను అనకాపల్లి జిల్లాకు బదిలీ చేశారు. అలాగే ఇదే కార్యాలయంలో సూపరిండెండెంట్గా పనిచేస్తున్న ఎం భాస్కరరావును అనకాపల్లి జిల్లాకు బదిలీ చేశారు. అల్లూరి జిల్లాలో తహసీల్దారుగా పనిచేస్తున్న టీ.రామకృష్ణను పెందుర్తి ఎంఆర్ఓ గా బదిలీ చేశారు. అలాగే వైఎస్ఆర్ జిల్లాలో తాసిల్దార్ గా పనిచేస్తున్న ఎంవీబీ ప్రసాద్ ను విశాఖలోని ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ కార్యాలయంలో స్పెషల్ తాసిల్దారుగా నియమించారు. అలాగే అల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న బీ.వీ.రాణిని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయం సూపర్డెంట్ గా నియమించారు. అలాగే అచ్చుతాపురం తాసిల్దార్ జి.జనార్దన్ ను వైఎస్ఆర్ జిల్లాకు బదిలీ చేశారు. అనంతపురం తాసిల్దారుగా పనిచేస్తున్న పి శ్యాం ప్రకాష్ ను విశాఖ కలెక్టర్ కార్యాలయం సూపరిండెంట్ గా నిర్మించారు. ఎల్ చేతన్ కుమార్ ను ఆనందపురం తహసీల్దారుగా పూర్తి అదనపు బాధ్యతలతో నియమించారు. గాజువాక ఎమ్మార్వో శ్రీవల్లిని బీమా డీఎస్ స్పెషల్ తహసిల్దార్ గా నియమించారు. అలాగే గాజువాక తహసిల్దార్ గా బి శ్రీనివాసరావును పూర్తి బాధ్యతలతో నియమించారు. సీతమ్మధార తహసిల్దారు ఎం రమేష్ మాడుగుల తాసిల్దారుగా నియమించారు. అలాగే ఎస్ ఏ త్రినాథరావును సీతమ్మధార ఎమ్మార్వో గా పూర్తి బాధ్యతలతో నియమించారు.

## యోగా జీవితంలో భాగం కావాలి

### యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ కుమార్



**అచ్యుతాపురం, జూన్ 9, మేజర్‌న్యూస్:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రాల్లో నిర్వహిస్తున్న యోగ సాధన కార్యక్రమాన్ని రాంబిల్లి మండలం ధనదిబ్బలు బౌద్ధ ఆరామాల వద్ద జూన్ 9వ తేదీ సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయా కృష్ణన్, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో శాసనసభ్యులు సుందరపు విజయ కుమార్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమం లో భాగంగా వేల సంవత్సరాల ప్రాచీన బౌద్ధ ఆరామం ధనదిబ్బల వద్ద యోగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతానికి మరల గుర్తింపు రావడం సంతోష దాయకమని తెలిపారు. యోగ సాధన ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని తెలిపారు. యోగ సాధన ద్వారా ఆరోగ్యం బాగుంటుందని, మన మునుపటి తరాల వలె ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ యోగా కార్యక్రమాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్నారని తెలిపారు 12వ తేదీన అచ్యుతాపురం ఎస్ ఇ జెడ్ లో నిర్వహించే జిల్లాస్థాయి మెగా యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రజలందరూ పాల్గొనాలని తెలిపారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో నిర్వహించే ప్రపంచ యోగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శాసనసభ్యులు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి, యితర నాయకులు పాల్గొంటున్న ఈ కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని తెలిపారు. జిల్లా నుండి కనీసం 60వేల మంది హాజరు కావాలన్నారు. జిల్లాకు సంబంధించిన ప్రజలకు రూట్ మ్యాప్ , కేటాయించిన స్థలం వివరాలు తెలియజేయడం జరుగుతుందని, ప్రజలందరూ అక్కడికి స్వచ్ఛందంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. అనంతరం ధనదిబ్బలు బౌద్ధ ఆరామాల వద్ద నుండి కొత్తూరు వరకు యోగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్ అయిషా, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఆర్ శిరీషా రాణి, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కే లావణ్య, జిల్లా పర్యాటక అధికారి కె. మనోరమ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో యోగాంధ్ర ర్యాలీ



**డుంబ్రిగుడ, జూన్ 9, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎంపీడీవో ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సోమవారం యో గాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో నుంచి అరకు పాడేరు ప్రధాన సెంటర్ మూడు రోడ్ల జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ యోగా చేయడం వల్ల ప్రశాంతతతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చు అన్నారు. యోగ చేస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసిల్దార్ ముజీబ్, వైద్య అధికారి రాంబాబు, ఆయా శాఖఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను గుర్తించి,వెన్ను తట్టి ప్రోత్సహించాలి

- జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్
- రాష్ట్ర అభివృద్ధి విద్యతోనే సాధ్యం
- కేంద్ర పౌర విమానయాన శాఖా మాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం,జూన్ 9, మేజర్‌న్యూస్:** ప్రతిభను గుర్తించి, వెన్ను తట్టి ప్రోత్సహించాలని జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇటీవల విడుదలైన ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులకు మండలాల వారీగా ఎంపిక చేసి షైనింగ్ స్టార్స్ అవార్డులతో సత్కరించే కార్యక్రమాన్ని స్థానిక 80 అడుగుల రోడ్డులో గల ఆనందమయి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంఎస్ఎంఈ, ఎస్ఈఆర్పి ఎన్ఆర్ఐ ఎంపర్మెంట్ శాఖామాత్యులు, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కేంద్ర పౌర విమానయాన శాఖా మాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దీనకర్ పుండ్కర్, నరసన్నపేట, శ్రీకాకుళం శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి, గొండు శంకర్ తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు అవార్డులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల్లో మంచి ఉత్సాహం తీసుకురావాలనే ఉదేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దిశా నిర్దేశంతో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను చేపట్టడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా ఛాలెంజ్డ్ విద్యార్థులకు విద్యను అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. భవిష్యత్ కార్యాచరణ దృష్టిలో ఉంచుకొని విజన్ 2047 ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. బాగా చదువుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకే కాకుండా మీ గ్రామానికి, మీ జిల్లాకి తద్వారా రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి అన్నారు. కసితో చదివి గెలుపు సాధించేదిశగా అడుగులు వేయాలని సూచించారు. కేంద్ర పౌర విమానయాన శాఖా మాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా శాఖపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. విద్యా శాఖలో పలు కార్యక్రమాలు జరుగుతుంటాయన్నారు. ఇదొక మంచి కార్యక్రమం అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి అభినందనలు తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు తల్లి దండ్రులతో పాటు ఉపాధ్యాయలకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతి గుర్తించి వారికి మరింత ప్రోత్సాహం అందించే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. భవిష్యత్తులో లక్ష్యాలు చేరుకునేలా సహాయ సహకారాలు అందించాలన్నారు. మీరంతా శ్రీకాకుళం షైనింగ్ స్టార్స్ అన్నారు. దేశాన్ని ముందుకు నడిపించే భాధ్యత ఇప్పటి యువతదే అన్నారు. సాధించిన ప్రగతి చాలు అనుకోకుండా ఇంకా టార్గెట్ ఏర్పాటు చేయనుకోని ముందుకు సాగాలన్నారు. భవిష్యత్ లో ఎటువంటి స్థాయిలో ఉన్న ఒక మంచి వ్యక్తిగా సమాజంలో నిలవాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే విద్యే తోనే సాధ్యమని మన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గుర్తించి ఇటువంటి కార్యక్రమం చేపట్టారన్నారు. ఎంత చదివినా, ఇంకా చదవాలి అనే సంకల్పం కలిగి ఉండాలన్నారు. కొత్త విషయాన్ని తెలుసుకొని ఇంకొందరికి జీవనోపాధి కల్పించే దిశగా అడుగులు వేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు అందుకొని మంచి భవిష్యత్ పొందాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం జిల్లా స్థాయిలో చేపట్టడం జరుగుతుందన్నారు, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి పాల్గొనడం చాలా సంతోంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన డ్రీమ్స్, అచీవ్మెంట్స్ బోర్డ్స్ చూడడం జరిగిందని, విద్యార్థినీ, విద్యార్థులతో మమేకమై రానున్న రోజుల్లో వారి భవిష్యత్ కార్యాచరణ పై ముచ్చటించడం జరిగిందన్నారు. వారి నిర్దేశాలు చాలా బాగున్నాయన్నారు.

## వ్యవసాయ భూముల కు రహదారి సౌకర్యం కల్పించాలి


### రైతులు ఫిర్యాదుపై ఆర్డీఓ స్థలపరిశీలన



**పలాస, జూన్ 9, మేజర్‌న్యూస్:** వ్యవసాయ భూములకు రహదారి సౌకర్యం కల్పించాలంటూ పలువురు రైతుల కోరారు.పలాస మండలం కాంట్రగడ గ్రామంలో రోడ్డు కోసం రైతులు కోరిన ఫిర్యాదుపై పలాస ఆర్డీఓ జె.వెంకటేష్ సోమవారం స్థల పరిశీలన చేశారు. కాంట్రగడ గ్రామానికి చెందిన రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో నిత్యం తాము ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాలు మేరకు ఆర్డీఓ జె.వెంకటేష్ ఆ ప్రాంతాన్ని పరిశీలన చేశారు.ఇదిలా ఉండగా చాలా ఏళ్ల క్రితం ప్రభుత్వం ఆ గ్రామానికి చెందిన కింతలి సరస్వతి అనే మహిళ వద్ద సోషల్ వెల్ఫేర్ పేరుతో స్థలాన్ని తీసుకుందని కాని సంభందిత లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లించకపోవడంతో ఆమె స్వాధీనంలో ఆ స్థలం ఉంది. అయితే ఆమె రహదారి సౌకర్యానికి స్థలం ఇవ్వకపోవడంతో రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలించి దీనిపై పూర్తి నివేదికను కలెక్టర్ కు అందజేయడం జరుగుతుందని ఆర్డీఓ తెలిపారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

### మున్సిపల్ కమిషనర్ రామారావు




**పలాస, జూన్ 9, మేజర్‌న్యూస్:** యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం స్వంతం చేసుకోగలమని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం సోమవారం పురపాలక సంఘం పరిధిలో కమిషనర్ రామారావు ఆధ్వర్యంలో యోగ ర్యాలీ ని నిర్వహించారు.ఈ ర్యాలీ పలాస ఇందిరా చౌక్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ రామారావు మాట్లాడుతూ రోజు ఉదయం ఒక గంట సేపు యోగా చేయటం వలన ఆరోగ్యం బాగుంటుందని, మనసు ప్రశాంతంగా ఉంటుందని, శరీర అవయవాలు అన్ని మంచి కదలికతో ఉంటూ గుండె సక్రమంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. యోగ ర్యాలీ, మానవహారం నిర్వహించి, యోగ విశిష్టతను,యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు.

## మెరకముడిదాం ఎమ్మార్వో ఆకస్మిక బదలీ.!

### కొత్త ఎమ్మార్వో గా సులోచనా రాణీ.!




**మెరకముడిదాం, జూన్ 9, మేజర్‌న్యూస్:** మెరకముడిదాం ఎమ్మార్వో అ రఫీ జాన్ బదలీ అయినట్లు సమాచారం. రామభద్రపురం మండ లానికి బదలీ అయినట్లు తెలిసింది. ఈయన స్థానంలో రామభద్రపురం ఎమ్మార్వో ఆకుల. సులోచనా రాణీ బదలీ పై మెరకముడిదాం మండలానికి వస్తున్నట్లు సమాచారం. ఇక్కడ నుంచి బదలీ పై వెళుతున్న అ రఫీ జాన్ 9 నెలలు మాత్రమే మెరక ముడిదాం మండలం లో విధులను నిర్వహించి తక్కువ సమయంలో బదలీ కావడం విశేషం. గత కొన్ని నెలలుగా ఎమ్మార్వో బదలీ పై అనేక ఊహాగానాలు వచ్చాయి. ఈ నేపథ్యం లో ఎట్టకేలకు ఎమ్మార్వో అజు రఫీ జాన్ బదలీ పై ఉత్కంఠ వీడింది.

## మహిళ రక్తదానం



**పలాస, జూన్ 9, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం మొగిలిపాడు గ్రామానికి చెందిన పుణ్యవతి తల సేమియా తో బాధపడుతున్న శశి ప్రియ అనే సోమవారం చిన్నారికి రక్తదానం చేశారు.ఆ నలుగురు ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల బ్లడ్ ఇస్తున్న సంగతి తెలిసిందే.మొగిలిపాడు గ్రామానికి చెందిన పుణ్యవతి ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేశారు.తన రక్త దానం వల్ల మరో పసి ప్రాణం బ్రతుకుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

## కరవంజ మోడల్ స్కూల్ విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులు




**జలుమూరు, జూన్ 9, మేజర్‌న్యూస్:** ఏ పి మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీ, కరవంజ, లో గత విద్యా సంవత్సరంలో ఇంటర్, 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులను శ్రీకాకుళం ఆనందమయి ఫంక్షన్ హాల్లో అందజేశారు. ఇంటర్ బైపీసీ విద్యార్థిని కూరమాన రూప కు, 10వ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన రావాడ హేమశిరీష కు షైనింగ్ స్టార్స్ కమ్ ప్రతిభ అవార్డ్ కు ఎంపిక ఎంపిక అవ్వడం పట్ల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఘన సన్మానం చేసి 20000/ రూపాయలు నగదు బహుమతి, మెడల్, అప్రిషియేషన్ సర్టిఫికెట్ ప్రధానం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కేంద్రవిమాయాణ శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విద్యార్థిని తల్లి దండ్రులు గోవిందరావు, సత్యవతిలు హాజరు అయినారు, ప్రిన్సిపాల్, స్టాఫ్ ఏ పి మోడల్ కాలేజీ, కరవంజ అభినందించారు.

## షైనింగ్ స్టార్స్ అవార్డులుతో విద్యార్థులతో పోటీతత్వం పెరుగుతుంది




**కోటబొమ్మాళి, జూన్ 9, మేజర్‌న్యూస్:** షైనింగ్ స్టార్స్ అవార్డులుతో విద్యార్థులతో పోటీతత్వం పెరుగుతుంది మండల విద్యాశాఖాధికారి సీహెచ్. గోవింద్, ఎల్‌వీ ప్రతాప్‌లు అన్నారు. ఆయన సోమవారం విలేకర్లుతో మాట్లాడుతూ కోటబొమ్మాళి మండలంలో అరుగురు విద్యార్థులు శ్రీకాకుళంలో కేంద్ర విమానయశాఖామంత్రి కింజరాపు రామ్మోహన నాయుడు, జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా షైనింగ్ స్టార్స్ అవార్డులు అందుకున్నారని వారికి ఆయన అభినందనలు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్. కీర్తిక , ఊడికలపాడు ఆదిత్య పాఠశాలకు చెందిన కే. సాయి శ్రీ, కురుడు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్. దుర్గాప్రసాద్, పి. వంశీకృష్ణ (జడ్పీ ఉన్నత పాఠశాల హరిశ్చంద్ర పురం), పీ. భువనేశ్వరి (శ్రీ నలంద హై స్కూల్ కోటబొమ్మాళి) ఈ అవార్డును, నగదు బహుమతులను అందుకున్నారు. వీరికి ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## యోగా తో సంపూర్ణ ఆరోగ్యం




**మెలియాపుట్టి, జూన్ 9, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం కలగాలంటే తప్పనిసరిగా యోగ పట్ల ధ్యాస పెంచుకోవాలని ఎంపీడీవో పండా, తాసిల్దార్ పాపారావు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా సోమవారం మెలియాపుట్టి మండల కేంద్రంలో యోగ అవగాహన ర్యాలీ నిర్వహించారు. మెలియాపుట్టి మూడు రోడ్ల కూడలి వద్ద యోగాంధ్ర పై అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. యోగాతో అనారోగ్యంగా ఉన్నవారు సైతం సంపూర్ణ ఆరోగ్యవంతులు అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ,పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## "వికసిత్ భారత్" వర్చువల్ అవగాహన..



**నరసన్నపేట, జూన్ 9, మేజర్‌న్యూస్:** భారతదేశం స్వాతంత్రం సాధించి 100 సంవత్సరాలు అనగా 2047 నాటికి అన్ని రంగాల్లో ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలపడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచనలకు అనుగుణంగా "వికసిత్ భారత్" ప్రణాళికలు రూపొందించటకై "స్వర్ణాంధ్ర విజన్ 2047" నియోజకవర్గ యూనిట్, జిల్లా యూనిట్లు వర్చువల్ గా ప్రారంభించిన అనంతరం నరసన్నపేట తహశీల్దార్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న నరసన్నపేట శాసనసభ్యులు బగ్గ రమణమూర్తి , నియోజకవర్గ సమన్వయకర్త బగ్గ అర్చన , నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ కలెక్టర్ లావణ్య , నాలుగు మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, విజన్ 2047 టీం పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



**కోటబొమ్మాళి, జూన్ 9, మేజర్‌న్యూస్:** ప్రతి రోజు యోగా చేయటం ద్వారానే మనం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని డిప్యూటీ ఎంపీడీవో జే. ఆనందరావు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు మండల అధికారులు యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంనుంచి రైతు బజారు వరకు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. పలువురు అధికారులు మాట్లాడుతూ యోగా పట్ల ప్రతీ వ్యక్తికి అవగాహన అవసరమని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పవిత్ర, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో జి. హరిప్రసాద్, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు బోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి



**టెక్కలి, జూన్ 9, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అర్బన్ సీఐ అంబటి విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని స్థానిక ఆర్టీసీ డిపో సమీపంలో సోమవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాహదారులతో మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపరాదని, రేష్ డ్రైవింగ్ చేయకూడదని, వాహన పత్రాలు తప్పనిసరిగా వాహనంలో ఉంచుకోవాలని సూచించారు. ఈ మధ్యకాలంలో ఎక్కువమంది మాదకద్రవ్యాలకు బానిసలు అవుతున్నారని, దానిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మాదిగ ద్రవ్యాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది, వాహనదారులు తదితరులు ఉన్నారు.

## అమ్మవారు పండుగ మహోత్సవంలో పాల్గొన్న కె.కె రాజు



**అక్కయ్యపాలెం, జూన్ 9, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గం 25 వార్డు శ్రీశ్రీశ్రీ కనకమాంబ అమ్మవారు పండుగ మహోత్సవంలో పొల్గొని అమ్మవారిని దర్శించుకున్న విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె రాజు , అనంతరం బోతుబంతి హరి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు లో పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు మువ్వల సంతోష్, బోగవల్లి గోవింద్, నూకరాజు, సారిపల్లి సంతోష్, కొమ్ము నాగు, అప్పలరాజు, సూరిబాబు , శివ,మరియు గణేష్ నగర్ శివాలయం హరి బాయ్స్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లా సింహాచలంకి నివాళులు అర్పించిన కె.కె.రాజు



**అక్కయ్యపాలెం, జూన్ 9, మేజర్‌న్యూస్:** గాజువాక శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి మాజీ శాసనసభ్యులు పల్లా సింహాచలం ఇటీవల పరమపదించిన నేపథ్యంలో పల్లా శ్రీనివాసరావును విశాఖ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.కె.రాజు సీతమ్మ పేటలో గల వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా పల్లా సింహాచలం చిత్రపటానికి మూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్రావు,కార్పొరేటర్లు అనిల్ కుమార్ రాజు , వావిలాపల్లి ప్రసాద్, రేయ్య వెంకటరమణ గారు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సేనాపతి అప్పారావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి, మాజీ కార్పొరేటర్ మువ్వల పోలారావు , సీనియర్ నాయకులు ఉడా రవి , ద్రోణ రాజు శ్రీవత్సవ,సతీష్ వర్మ,కిరణ్ రాజు, నీలీరవి, గుజ్జు వెంకటరెడ్డి,మువ్వల సంతోష్, బోగవల్లి గోవింద్,హరి, పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## సంపూర్ణ ఆరోగ్యానికి " యోగ "

### ఎంపీడీవో శ్రీనివాసరావు



**చింతపల్లి, జూన్ 9, మేజర్‌న్యూస్:** యోగా చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం సంప్రా ప్తిస్తుందని చింతపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యు ఎస్ వి శ్రీనివాసరావు అన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా ఈనెల 21న జరగ బోవు యోగా దినోత్సవం పై అవగాహన నిమిత్తం వివిధ శాఖల అధికారులు, ఉద్యోగు లు, గ్రామస్తులతో సోమ వారం చింతపల్లిలో ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ యోగ చేయ డం వలన మనశ్శాంతి తో పాటు సంపూర్ణ ఆరోగ్యం సంప్రాప్తిస్తుందన్నారు. ప్రస్తుత రోజులలో ప్రతి ఒక్కరూ యోగ చేస్తూ ఆరోగ్యా న్ని పరిరక్షించు కోవాలని ఆయన సూచించా రు.ఈ కార్యక్రమంలో డిప్యూ టీ తహసీల్దార్ చంద్ర శేఖర్, తాజంగి వైద్యాధి కారి డాక్టర్ ఉదయ సందీప్, వ్యవసాయ శాఖ ఏ ఓ. శ్రీని వాసరావు, ఉద్యాన శాఖ అధికారి కర్ణ, వెలుగు ఏ. పి. ఎం. శ్రీనివాస రావు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కుమార్, సచివాలయ సిబ్బంది, అధిక సంఖ్యలో, డ్వాక్రా మహిళలు, గ్రామస్తు లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికాభివృద్ధికి పెద్దపీట స్వర్ణాంధ్ర విజన్ 2047



**శ్రీకాకుళం, జూన్ 9, మేజర్‌న్యూస్:** ఆర్థికాభివృద్ధికి పెద్దపీట స్వర్ణాంధ్ర విజన్ అని, నియోజకవర్గ శాసన సభ్యులు గొండు.శంకర్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇతర అధికారులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారని, పది సూత్రాలు ఒక విజన్ పేరిట డాక్యుమెంట్ రూపొందించి జాతికి, రాష్ట్ర ప్రజలకు అంకితమిస్తారన్నారు. 2047 నాటికి ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందని, ముఖ్యంగా అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం ఇవ్వటమే స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారని, పేదరికం లేని సమాజంగా రాష్ట్ర ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేటు భాగస్వామ్యంతో (పీ4 విధానంలో) పేదరిక నిర్మూలన చేయాలని, నాడు విజన్ 2020 సంకల్పంలో భాగంగా ప్రతి ఇంటి నుంచీ ఓ ఐటీ ఉద్యోగి తయారయ్యారయ్యారని, విజన్ 2047లో భాగంగా ఇప్పుడు ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలన్నారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పనే రెండో సూత్రమని, నైపుణ్య శిక్షణ ఇప్పించి, మానవవనరుల అభివృద్ధి చేయటం మూడో సూత్రంలో ప్రధానమని తెలిపారు. తాగడానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని అందిస్తూ, నీటిభద్రతకు ప్రాధాన్యమివ్వాలనే నాలుగో సూత్రంతో కరవు రహిత ఆంధ్రప్రదేశ్?కు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. రైతుకు వ్యవసాయ ఖర్చులు తగ్గించి సాంకేతికత పెంచి, గౌరవంగా జీవించేలా చేసేందుకు వ్యవసాయానికి సాంకేతికతను అనుసంధానిస్తూ ఆరో సూత్రంగా విజన్?లో చంద్రబాబు చేర్చారని, స్వర్ణాంధ్ర విజన్ 2047 రాష్ట్ర దశ దిశను మారుస్తుందని గొండు. శంకర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం భావితరాల భవిష్యత్తును మార్చే డాక్యుమెంట్ ఆవిష్కరణ సరికొత్త చరిత్రకు నాందిపలికారని, కూటమి పరిపాలన ప్రారంభించిన 6 నెలల్లోనే విజన్ డాక్యుమెంట్ రూపొందించి దేశానికి అంకితం చేశామంటే, అది ప్రజల పట్ల తమకున్న బాధ్యతకు నిదర్శనమని, తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్ 1గా, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో ముందుకెళు తున్నామన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పనతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచుతూ, మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేసేలా స్వర్ణాంధ్ర విజన్ ఏర్పాటుకానుందని, పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు – వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాలలో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర, అన్ని దశలలో సమగ్ర సాంకేతికత వంటి 10 సూత్రాలతో విజన్ 2047 రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర 2047 ప్రత్యేక అధికారి, టీం సభ్యులు, మున్సిపల్ కమీషనర్ తోపాటు, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**– 14 అర్జీలు స్వీకరణ**

**– రెవిన్యూ డివిజినల్ అధికారి యం. క్రిష్ణమూర్తి**



**టెక్కలి, జూన్ 9, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి యం. క్రిష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని సోమవారం డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారుల నుండి 14 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. స్వీకరించిన అర్జీలలో రెవెన్యూ శాఖ–09, ప్రజా పరిషత్ ౧01 పంచాయతీ రాజ్ శాఖా –03, మెడికల్ & హెల్త్ –01 తదితర శాఖలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు. అనంతరం అధికారుల సమీక్షలో ప్రజలు సమస్యలను పరిశీలించారు. ప్రజా ఫిర్యాదులో వచ్చిన అర్జీలను వెంటనే పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో డివిజన్ స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రా ర్యాలీకు విశేష స్పందన



**శ్రీకాకుళం, జూన్ 9, మేజర్‌న్యూస్:** ఏపీ ప్రభుత్వం తలపెట్టిన యోగాంధ్రాకు శ్రీకాకుళం జిల్లాలో విశేష స్పందన లభిస్తుందని, శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషుల) నుండి చేపట్టిన యోగాంధ్ర ర్యాలీలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఇతర అధికారులతో కలసి శాసనసభ్యులు గొండు. శంకర్ పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలలో యోగా ర్యాలీలు నిర్వహించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇచ్చిన పిలువుమేరకు నగరంలో ప్రతీపౌరుడూ పాల్గొన్నారని, జూన్ 21 నాటికి 2 కోట్ల మంది భాగస్వామ్యం లక్ష్యంగా పెట్టగా, ఇప్పటికే 1.13 కోట్ల మందికి పైగా నమోదు చేసుకున్నారన్నారు. జూన్ 21వ తేదీన విశాఖ వేదికగా ప్రధాన కార్యక్రమం జరగనుందని, ఇందులో ప్రధాని మోదీ పాల్గొంటారన్నారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందటమే కాకుండా, మన జీవనశైలి లో మార్పులు గమనించవచ్చని, ఆరోగ్యానికి మించిన సంపద ఇంకేమి ఉండదన్నారు. యోగాను దినచర్యలో భాగం చేసుకొని, అందమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని సొంతం చేసుకోవాలని, యోగాంధ్రా వేడుకలను శ్రీకాకుళం జిల్లాలో పండుగవాతావరంలో నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు, కేంద్రమంత్రి కింజరాపు. రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చంనాయుడులు యోగాంధ్రాను విజయవంతం చెయ్యటంలో బాగమయ్యారని, అందుకు మనవంతు సహకారం అందించటం ఆనందంగా ఉందన్నారు. ప్రజల్లో చైతన్యం తేవటానికి, ప్రజా ఆరోగ్యమే ముఖ్య ఉద్దేశ్యంగా చేపడుతున్న యోగాంధ్రా, తప్పకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని అందిస్తుందన్నారు. ఈ యోగాంధ్ర ర్యాలీ ఏడు రోడ్ల కూడలివరకు కొనసాగిందని, నగరంలో పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు, అధికారులు, ప్రజలు పాల్గొని విజయవంతంచేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్డిసి స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులు, మున్సిపల్ కమీషనర్, సిబ్బంది, సెట్శ్రీ మేనేజర్, ఆయుష్ శాఖ అధికారులు, ఇతర జిల్లా అధికారులు, యోగా శిక్షకులలు, యోగా సాధకులు, ప్రజలు పాల్గొన్నారు.

## వైసిపి యాజమాన్యం ప్రతీ మహిళకు క్షమాపణ చెప్పితీరాలి

**– తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు.స్వాతిశంకర్**



**ఎచ్చెర్ల, జూన్ 9, మేజర్‌న్యూస్:** ప్రతీ మహిళకు వైసిపి యాజమాన్యం క్షమాపణ చెప్పి తీరాలని, తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు.స్వాతిశంకర్ అన్నారు. ధర్నాలో భాగముగా గొండు.స్వాతిశంకర్ మాట్లాడుతూ అమరావతి రాజధాని ప్రాంత మహిళల కోసమే కాకుండా, రాష్ట్రంలో ప్రతీ మహిళను జగన్మోహన్ రెడ్డి అనుచరులు అవమానించారని, అసభ్యకరంగా సాక్షి ఛానల్ లో మాట్లాడిన కృష్ణంరాజుని, కార్యక్రమాన్ని నిర్వహించిన కొమ్మినేని శ్రీనివాసరావుని వెంటనే అరెస్ట్ చేయాలని, సాక్షి ఛానల్ యాజమాన్యం భారతీ రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఎచ్చెర్ల సాక్షి కార్యక్రమం వద్ద నిరసన చేపట్టి, రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం, శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ పిలుపుమేరకు, పార్లమెంట్ , నియోజకవర్గం తెలుగుమహిళా అధ్యక్షులు మెట్ట సుజాత, గొండు స్వాతి శంకర్ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ "ఎచ్చెర్ల పోలీసు క్వార్టర్స్" దగ్గర ఉన్న "సాక్షి పార్టీ ఆఫీస్ దగ్గర" ధర్నా కార్యక్రమం నిర్వహించగా కొంత ఉద్రుక్తత చోటుచేసుకుంది. నిన్న నిరసనను తెలియజేస్తూ శ్రీకాకుళం పట్టానపోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన విషయం విదితమే. ఈ కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు, టీడీపీ నాయకులు, తెలుగు మహిళా అధ్యక్ష బృందం, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనే ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**




**కోటబొమ్మాళి, జూన్ 9, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనే ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. మండలం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం రహదారులు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్ అధికారులతో రహదారుల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాల్లో రహదారుల పనులు నిర్ణీత సమయానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం పల్లెలకు పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రాధాన్యతనిస్తోందని, అందులో భాగంగానే మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఇంకా ప్రతిపాదనలు పూర్తి కానివి ఉంటే వేంటనే వాటిని కూడా తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, రహదారుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఏడాది కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాం



**కోటబొమ్మాళి, జూన్ 9, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, అదేవిధంగా భారీ ర్యాలీలు నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కార్యకర్తలకు, నాయకులకు, శ్రేణులకు సూచించారు. ఈ మేరకు సోమవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించి కూటమి ప్రభుత్వానికి అధికారం అప్పగించి అన్ని వర్గాల ప్రజలు ఏడాది పాలనలో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఏడాది కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మెగా డీఎస్సీ, మత్స్యకార చేయూత, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేశామని, గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశామని చెప్పారు. వీటన్నింటినీ ప్రజలకు వివరించాలని నేతలకు సూచించారు. నాలుగు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ కార్యాలయం ప్రారంభం



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 9, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో వీడియో కాన్ఫరెన్స్ కాల్ లో రాష్ట్ర మంత్రివర్యులు అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర మరియు కూటమి నాయకులు మరియు ప్రభుత్వ అధికారులతో కలిసి పాల్గొన్న రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్.

## చరవాణికి స్వస్తి చెప్పి, పుస్తకానికి విలువనివ్వండి

**- ఎమ్మెల్యే గొండు.శంకర్**



**శ్రీకాకుళం, జూన్ 9, మేజర్‌న్యూస్:** చరవాణికి స్వస్తి చెప్పి, పుస్తకానికి విలువనివ్వండని, "పఠనాసక్తి" ప్రతీ విద్యార్థికి కీలకమని, వారి భవిష్యత్ పుస్తకాలతో ముడిపడి ఉందని ఎమ్మెల్యే గొండు.శంకర్ అన్నారు. స్థానిక జిటి రోడ్ లో విద్యార్థి బుక్స్ అండ్ స్టేషనరీ పుస్తకాలయాన్ని, శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు.శంకర్ ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తకాలే ప్రపంచమని, వేసవి సెలవులు ముగియటంతో, మళ్లి పుస్తక బాట పడతారని, పాఠశాల, కళాశాలలో గురువులు చెప్పే పాఠాలు వినటం, ఎంత ముఖ్యమో, ఇంటికి వెళ్ళాక పుస్తకపఠనం కూడా అంతే ముఖ్యమన్నారు. పుస్తకపఠనంతో ఉత్తమ స్థానంలో నిలవటానికే కాకుండా, క్రమశిక్షణ కూడా అలవరుస్తుందని, ప్రతీ విద్యార్థి ముఖ్యంగా చరవాణిలకు దూరంగా ఉండాలని, అవసరమైతే తప్ప వాడకూడదని, చదువు సంబంధిత విషయాలకు మాత్రమే వినియోగించాలన్నారు. అలాగే ఈ పుస్తకాలయంలో విద్యార్థులకు పుస్తకపటన సదుపాయం ఉందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులు సామాజిక మాధ్యమంలో ఎక్కువ కాలం గడుపుతున్నారని, అది మీ బంగారు భవిష్యత్ ను నాశనం చేస్తుందని కౌంటర్ ప్రారంభకులు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా జోన్ కార్యదర్శి కరణం.చిన వెంకటరమణ అన్నారు. ఈ పుస్తకాలయంలో అన్ని పుస్తకాలు లభిస్తాయని ఈ సందర్భంగా యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొర్ను. నాగార్జున ప్రతాప్, ఇతర నాయకులు, కార్యకర్తలు, పుస్తకాలయ యాజమాన్యం పాల్గొన్నారు.

## సహజీవనం చేస్తున్న వ్యక్తి పై మరిగిన నూనెతో దాడి చేసిన మహిళ అరెస్ట్




**పరవాడ, జూన్ 9, మేజర్‌న్యూస్:** సహజీవనం చేస్తున్న వ్యక్తిపై మరిగిన నూనెతో దాడి చేసి పరారైన మహిళను స్థానిక పోలీసులు సోమవారం అదుపులోనికి తీసుకున్నారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత ఏప్రిల్ 22వ తేదీ రాత్రి సుమారు 03:00 గంటల సమయంలో, పరవాడ మండలంలోని సాలపువానిపాలెం గ్రామంలో సాలపు తాతారావు ఇంట్లో అద్దెకు నివసిస్తున్న గండికోట బాలకృష్ణ మరియు నక్క రవణమ్మ అలియాస్ ముంజి రవణమ్మ సహజీవనం చేసేవారు అన్నారు. వారి మధ్య వ్యక్తిగత విభేదాల నేపథ్యంలో, నక్క రవణమ్మ వంటగదిలో ఉంచిన వంట నూనెను పాన్‌లో మరిగించి బాలకృష్ణ ముఖం మరియు కళ్లపై వేసింది అన్నారు. ఈ దాడి కారణంగా బాలకృష్ణకు ముఖం, కళ్లపై తీవ్రమైన కాలిన గాయాలు ఏర్పడ్డాయి. అనంతరం నిందితురాలు రాత్రి సమయంలో అక్కడి నుండి పరారయ్యిందనీ తెలిపారు. సమాచారం అందుకుని కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తు ప్రారంభించమన్నారు. డీఎస్పీ శ్రీ విశ్ను స్వరూప్ మార్గదర్శకత్వంలో సోమవారం ఎస్ఐ వి.సత్యనారాయణ నిందితురాలిని పుడిమడక జంక్షన్, అనకాపల్లి వద్ద గుర్తించి అరెస్టు చేసి, రిమాండ్ నిమిత్తం అనకాపల్లి కోర్టుకు తరలించారని చెప్పారు. బాధితుడు బాలకృష్ణ ప్రస్తుతం చికిత్స పొందుతూ ఉండగా, అతని పరిస్థితి స్థిరంగా ఉందనీ అన్నారు. దాడికి పాల్పడిన రమణమ్మ బాయతుడు బాలకృష్ణకు కూడా నేర చరిత్ర ఉందని ఇద్దరు నరాల చేసే ఒకటయ్యారని గతంలో రమణమ్మ బాలకృష్ణపై యాసిడ్ దాడి చేసిన సంబంధిత కేసు ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా బుర్జా పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉందను అన్నారు. ఇలాంటి నేరచరిత్ర కలిగిన వ్యక్తులకు నివాసం అద్దెకు ఇవ్వడం వల్ల సమాజానికి ప్రమాదకర పరిస్థితులు తలెత్తే అవకాశముంది. అందువల్ల ఇళ్ల యజమానులు తమ ఇళ్లను అద్దెకు ఇచ్చే ముందు అన్ని వివరాలు తెలుసుకునే ఇవ్వాలని అవసరమైతే తమకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో క్యాంటీన్ ప్రారంభం



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 9, మేజర్‌న్యూస్:** కలెక్టరు కార్యాలయ ఆవరణలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలద్వారా ఏర్పాటుచేసిన పకృతి వ్యవసాయ ఉత్పత్తులు స్టాల్, కేంటీన్ లను జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలు, తయారు చేసిన ఉత్పత్తులు వాడకం ఎంతో ఆరోగ్యకరమని తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, వారు పండించిన పంటకు మార్కెటింగు సదుపాయం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగులను, లబ్దిదారులను సంప్రదించి వారికి కావలిసిన సరుకులు వివరాలు ముందుగా తెలుసుకొని వారికి సరఫరా చేయడం ద్వారా అమ్మకాలు పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ. ప్రోజెక్టు అదికారి కె.శచీదేవి, ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రద్దు చేసిన జర్నలిస్టుల చట్టాలను పునరుద్దరించాలి

**జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలి**

**- ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్**



**అనకాపల్లి, జూన్ 9, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన జర్నలిస్టుల చట్టాలను తిరిగి పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బి. వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం అనకాపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. రద్దు చేసిన చట్టాలను పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, జర్నలిస్టులకు వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ జర్నలిస్టులకు వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఒక పక్క పోరాటం చేస్తుంటే మరోపక్క కేంద్ర ప్రభుత్వం ఏకంగా ఈ చట్టాలను రద్దు చేయడం దారుణమని అన్నారు. ఈ చట్టాలను పునరుద్ధరించాలంటూ దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తాయని, ఈ భారీ ఆందోళన కార్యక్రమం లో జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గోవాలని కోరారు. అలాగే ఈనెల 11 న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం అయినప్పటికీ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎటువంటి కృషి చేయలేదని, అక్రిడేషన్లు విషయంలో తీవ్ర జాప్యం, ఇళ్ల స్థలాల విషయం లో నాన్చుడు ధోరణి తదితర అంశాలపై నల్లబ్యాడ్జీలు ధరించి అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు వినతిపత్రం అందచేసి నిరశన తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు శశి, నాగ, యూనియన్ నాయకులు అజయ్, శేఖర్ , గణేష్, గంటా శీను, సురేష్, రామకృష్ణ, నాగు, కోన లక్ష్మణ, నాయుడు, షణ్ముఖ, నానాజీ, హరికృష్ణ, శ్రీను, అప్పారావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి: మంత్రి రాజశేఖర్



**పెద గంట్యాడ, జూన్ 9, మేజర్‌న్యూస్:** సమాజం లో చేసిన సేవలే చిరస్థాయిగా నిలుస్తాయని ఐ.ఎన్.టి.యూ సి జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. సోమవారం అగ్నికుల క్షత్రియ కళ్యాణ మండపం లో ఇంటర్నేషనల్ గ్లోబల్ పీస్ యూనివర్శిటీ (యూ ఎస్ ఏ) నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్న గొందేసి మహేశ్వర రెడ్డి అభినందన సభ జరిగింది . ఈ కార్యక్రమం లో గొందేశీ మహేశ్వర రెడ్డి ని శాలువా ,జ్ఞాపిక తో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమం లో ఐ.ఎన్.టి.యూ సి నాయకులు వై.వి.రమణ , గంట్యాడ పైడిరాజు , పెద్దా డ నాగేశ్వర రావు, శీరపు ఈశ్వర రావు ,కీలాని రమణ , ఎస్ .పెంటయ్య , పిట్ట ప్రకాష్ రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి. ఆనంద్ పాల్గొన్నారు

## పల్లా సింహాచలం కి ఘన నివాళులు అర్పించిన గాజువాక టిడిపి శ్రేణులు



**గాజువాక, జూన్ 9, మేజర్‌న్యూస్:**గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం గాజువాక పార్టీ కార్యాలయంలో స్వర్గీయ పల్లా సింహాచలం చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, 67వ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, 88వ కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు, టిడిపి రాష్ట్ర పార్టీ కార్యదర్శి పుచ్చ విజయ్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు, పాల్తేటి పెంటారావు, సైనీ. రామారావు, వార్డు అధ్యక్షులు నల్లూరి సూర్యనారాయణ, గోమాడ వాసు, సింగూరి అనంత్, జిల్లా మార్కెటింగ్ కమిటీ మెంబర్ స్వర్ణపుడి రాంబాయి, తమరి శివప్రసాద్, పంచదారలు ఉగ్రం, కలపల్లి శ్రీనివాస్ వర్మ, పెంటయ్య అధిక సంఖ్యలో మహిళలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కొండ రాజీవ్ గాంధీని పరామర్శించిన కె .కె రాజు



**అక్కయ్యపాలెం, జూన్ 9, మేజర్‌న్యూస్:** ఇటీవల ప్రమాదంనికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ రాజీవ్ గాంధీని వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె . కె.రాజు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కేజీహెచ్ సమీపంలో గల అఫీషియల్ కాలనీలో వారి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కొండా రాజీవ్ గాంధీ నీ పరామర్శించిన వారిలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి గారు, గాజువాక నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డిగారు, విశాఖ జిల్లా మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి గారు, కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజు గారు, సీనియర్ నాయకులు సతీష్ వర్మ, కిరణ్ రాజు, జీలకర్ర నాగేంద్ర, శ్రీదేవి వర్మ,గాలి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశంలో గొల్ల బాబురావు



**అక్కయ్యపాలెం, జూన్ 9, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం, మద్దిలపాలెం , కృష్ణ కాలేజ్ రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో పి.ఎ.సి సభ్యులు, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబు రావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పటు చేయడం జరిగింది. జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు మాట్లాడుతూ. పి.ఎ.సి సభ్యులు, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు ఒక మంచి రాజకీయ నాయకుడిగానే కాకుండా ఒక మంచి ప్రభుత్వ అధికారిగా మంచి పేరు పఖ్యాతలు సంపాదించుకున్న వ్యక్తి అని అన్నారు. అంతే కాకుండా కూటమి ప్రభుత్వం అభివృద్ధి విషయంలో ఉత్తరాంధ్రకి మరి ముఖ్యంగా విశాఖపట్నం కి చేస్తున్న అన్యాయాన్ని ఒక రాజ్యసభ సభ్యులుగా పార్లమెంటు సాక్షిగా ప్రశ్నించాలని అని కోరారు. రాజ్యసభ సభ్యులు గొల్ల బాబు రావు మాట్లాడుతూ పార్లమెంట్ నిధులను విశాఖ అభివృద్ధి కోసం వినియోగించాలని కోరారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, ఎప్పుడు ఎవరి పిలిచినా అన్ని కార్యక్రమాలకు హాజరవుతూ మీలో ఒకటిగా నిలుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు చైర్మన్ జల్లపల్లి సుబద్ర, శాసన మండలి సభ్యులు కుంభ రవి బాబు , వరుదు కళ్యాణి, సమన్వయ కర్తలు వాసుపల్లి గణేష్ కుమార్ , తిప్పల దేవన్ రెడ్డి , మొల్లి అప్పారావు , మాజీ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి , తైనాల విజయ కుమార్, తిప్పల గురుమూర్తి రెడ్డి, మాజీ నగర మేయర్ గోలగాని హరి వెంకట కుమారి , డిప్యూటీ మేయర్ కోటమూరి సతీష్, పార్టీ కార్యాలయం లో పర్యవేక్షకులు రవి రెడ్డి , రాష్ట్ర అనుబంధ అధ్యక్షులు పెర్ల విజయచంద్ర, పార్టీ ముఖ్య నాయుకులు పి.వి.ఎస్.ఎన్ .రాజు (ఉడా రవి), రొంగాలి జగన్నాధం , గోలగని శ్రీనివాస్ , రవి రాజు , నడింపల్లి కృష్ణం రాజు , సతీష్ వర్మ , మంత్రి రాజశేకర్ , ద్రోణంరాజు శ్రీ వత్సవ , పల్లా చిన్న తల్లి, జిల్లా అనుబంధ అధ్యక్షులు పెడాడ రమణి కుమారి, సనపల రవీంద్ర భరత్, శివ రామకృష్ణ, బర్కత్ అలీ, సకలభక్తుల ప్రసాదరావు, కర్రి రామి రెడ్డి, బోండా ఉమా మహేశ్వరరావు, దేవరకొండ మార్కెండేయులు, పిలా ప్రేమ కిరణ్ , రాయపు రెడ్డి అనిల్ కుమార్, దిలీప్ , మారుతి ప్రసాద్ , కార్పొరేట్లు కొండ బాబు, కటారి అనిల్ కుమార్ రాజు , మువ్వ లక్ష్మి సురశ్ , అల్లు శంకర్ రావు , వావిళ్ళ ప్రసాద్, రెయ్యి వెంకట రమణ , కరజాడ వెంకట నాగ శశికళ, పి.వి.సురేష్ , భూపతి రాజు సుజాత , రాష్ట్ర జిల్లా పార్టీ మరియు అనుబంధ కమిటి సభ్యులు నీలపు కాళిదాస్ రెడ్డి , అల్లంపల్లి రాజ బాబు , వేంపాడ శ్రీనివాస్ రెడ్డి , కిరణ్ రాజు , పల్లా దుర్గారావు, డా.మంచా నాగ మల్లీశ్వరి, ఆల్ఫా కృష్ణ , సత్యాల సాగరిక , నీలి రవి , అప్పన్న , జిల్లకర్ర నాగేంద్ర , బి పద్మావతి శ్రీదేవు వర్మ , జ్యోతి , గంగా మహేష్, కొట్యాడ సూర్య, మహేష్ బాబు , కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 2వ వార్డు సమస్యలపై జోనల్ కమిషనర్ కి వినతి



**భీమునిపట్నం, జూన్ 9, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు, భీమిలీ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ పంచకర్ల సందీప్ ఆదేశాలు మేరుకు 2వ వార్డు పరిధిలోని ప్రజలకు ఎదురవుతున్న నీటి మరియు వీధి లైట్ల సమస్యల పరిష్కారానికి జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు కు వినతి. గత కొంతకాలంగా భీమిలి నియోజకవర్గంలోని 2వ వార్డు సత్యనారాయణపేట ప్రాంత ప్రజలు త్రాగునీటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారు శుద్ధమైన తాగునీటికి విలవిలలాడుతున్నారు. వారికోసం వాటర్ పైపులు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని మనవి. కొరాడపేట గ్రామ ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా వీధి లైట్ల లేక గాఢాంధకారంలో జీవిస్తున్నారు. అక్కడ విద్యుత్ స్థంభాలు కూడా లేకపోవడం వల్ల ప్రజలు రాత్రివేళ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే 18 విద్యుత్ స్థంభాలు మంజూరైనప్పటికీ వాటిపై లైట్లు అమర్చబడలేదు. కావున, వీలైనంత త్వరగా వీధి లైట్లు అమర్చబడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఈ వినతి పత్రం అందజేసిన కార్యక్రమం లో 2వ వార్డు జనసేన అధ్యక్షులు నీలపు శంకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, సెక్రటరీ నలం నాగేశ్వర్ రావు ,జాయింట్ సెక్రటరీ శేషు ,జాయింట్ సెక్రటరీ నర్సింగ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీహెచ్ సూపరింటెండెంట్ కలిసిన ఎమ్మెల్యే



**అక్కయ్యపాలెం, జూన్ 9, మేజర్‌న్యూస్:** ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే , బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిసిన కేజీహెచ్ సూపర్డెంట్ డాక్టర్ వాణి

## వ్యక్తి వికాసానికి క్రీడలు దోహదపడతాయి

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, జూన్ 9, మేజర్‌న్యూస్:** వ్యక్తి మానసిక వికాసానికి, శరీర దృఢత్వానికి క్రీడలు దోహదపడతాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రెమో లయన్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు. మాస్టర్ రెమో యాదవ్ సారథ్యంలో డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భీమిలి గొల్లలపాలెంలో ఉన్న సిడార్ పాఠశాలలో జరిగిన వేసవి కరాటే శిబిరం ముగింపు కార్యక్రమానికి గంటా నూకరాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్స్ సిడార్ పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణ, అసోసియేషన్ అధ్యక్షులు వరహాలుతో కలసి సంయుక్తంగా అందిజేసారు. ఈ సందర్బంగా గంటా నూకరాజు మాట్లాడుతూ వ్యక్తి సామర్థ్యం మెరుగు పడటానికి క్రీడలు చాలావరకు దోహద పడతాయని అన్నారు. అవి విద్యార్థి దశనుండే అలవడేవిధంగా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్బంగా మాస్టర్, అసోసియేషన్ ఫౌండర్ రెమో యాదవ్ యొక్క సేవలను కొనియాడారు. వేసవి శిబిరంలో విద్యార్థులకు ఉచితంగా మార్షల్ ఆర్ట్స్ లో కోచింగ్ ఇచ్చి విద్యార్థుల మనోవికాసానికి దోహద పడిన మొత్తం టీమ్ సభ్యులందరికి ధన్యవాదములు అని గంటా నూకరాజు అన్నారు. సిడార్ పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలతో పాటు చదువు కూడా చాలా ముఖ్యమని అన్నారు. రెండింటిని రెండు కళ్లుగా చేసుకొని అడుగులు వేయాలని అన్నారు. అధ్యక్షులు వరహాలు మాట్లాడుతూ మా అసోసియేషన్ ద్వారా విద్యార్థులకు ఉత్తమమైన మంచి భవిష్యత్తుకు వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేసామని అన్నారు. మాకు అన్ని విధాలుగా సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదములు అని అన్నారు. అసోసియేషన్ ఫౌండర్ రెమో యాదవ్ మాట్లాడుతూ వేసవి శిబిరం ద్వారా సెలెక్ట్ అయిన విద్యార్థులకు పసుపు, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, మెరున్, బ్రౌన్ మరియు బ్లాక్ బెల్టులు అతిదుల చేతులమీదుగా అందించామని అన్నారు. ఇక ముమ్మందు ఉన్నతమైన శిబిరాలను ఏర్పాటు చేస్తామని ప్రతీ ఒక్క విద్యార్ది దీనిని అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేసారు.

## ఎలక్ట్రిక్ వాహనాలకు పెరుగుతున్న డిమాండ్

**ఆరిలోవ, 9 జూన్, మేజర్‌న్యూస్:** క్వాంటం ఎనర్జీలిమిటెడ్, హైదరాబాద్‌కు చెందిన ఈవీ స్టార్టప్, ప్రతిపాదితఫ్యూచర్ సిటీకిసమీపంలో ఉన్న మహేశ్వరంలో తన అత్యాధునిక తయారీ సదుపాయాన్ని విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సదుపాయం ఈ ప్రాంతంలో విస్తృతఉపాధి అవకాశాలను కలిగిస్తూ,పరిశుభ్రమైన, భవిష్యత్తు-సిద్ధంగావుండే పరిశ్రమల కోసం తెలంగాణ విజన్‌కు మద్దతిస్తుంది. 2లక్షల యూనిట్ల వార్షికఉత్పత్తి సామర్థ్యంతో 2.4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో, ఈ సదుపాయం పర్యావరణబాధ్యత కలిగినపారిశ్రామిక మౌలిక సదుపాయాల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నికర-సున్నాప్రాంగణంగారూపొందించబడింది. ఈ వ్యూహాత్మకవిస్తరణ క్వాంటంఎనర్జీ యొక్క వినూత్న ఎలక్ట్రిక్ద్విచక్ర వాహనాలకుపెరుగుతున్న డిమాండ్‌ను ప్రతిబింబిస్తుంది. ఇందులోప్లాస్మా, మిలన్, బిజినెస్ వంటి ప్రస్తుత మోడల్‌లు, భారతీయరహదారులు,వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పనితీరు, స్మార్ట్ ఫీచర్లుచేర్చబడిన కొత్త ఉత్పత్తులు ఉన్నాయి. సందర్భంగామాట్లాడుతూ, మిస్టర్. చక్రవర్తి చుక్కపల్లి, మేనేజింగ్ డైరెక్టర్ - క్వాంటం ఎనర్జీ ఇలా అన్నారు, "మా మహేశ్వరంలోని తయారీ సదుపాయం యొక్క విస్తరణ క్వాంటంఎనర్జీ, భారతదేశంలో ఎలక్ట్రిక్మొబిలిటీ రంగం వేగంగా వృద్ధిచెందుతున్నందున, సాంకేతికంగాఅభివృద్ధి చెందిన,ఇంధన-సమర్థవంతమైన, పర్యావరణబాధ్యత కలిగినఅధిక నాణ్యత గల ద్విచక్ర వాహనాలనుఅంధించాలనే లక్ష్యంగాముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.

## ట్రస్టులో డబ్బులు కట్టి మోసపోయిన బాధితులకు న్యాయం చేయండి

### గిరిజన సంఘం నాయకులు చిరంజీవి, ధనుంజయ్




**చింతపల్లి, జూన్ 9, మేజర్‌న్యూస్:** ఆదివాసీ ట్రస్టు లో డబ్బులు కట్టి మోసపోయిన గిరిజన బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్ర మైన చింతపల్లి ఈ సందర్భం గా శాంతి యుతంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమం అంతర్ల గ్రామ సమీపం నుండి స్థానిక తహ సీల్దార్ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా గిరిజ న సంఘం నాయకులు ఆధ్వ ర్యంలో తహసీల్దార్ కార్యాల యంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఇదే క్రమం లో స్థానిక పోలీస్ స్టేషన్ లో ట్రస్ట్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేస్తు న్నట్లు సంఘం నాయకులు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు, ట్రస్ట్ బాధితులు మాట్లాడారు. ఆదివాసీ ట్రస్టు లో ఐడి ల పేరుతో డబ్బులు కట్టి మోసపోయిన బాధితుల అందరికీ న్యాయం చేయాలని ఈ సందర్భంగా అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు. గిరిజన సంఘం నాయకులు సాగిన చిరంజీవి, పాంగి ధనుంజయ్‌లతో పాటు ట్రస్ట్ బాధితులు, చిక్కుడు అశోక్, వండలం బాలయ్య, కొయ్యం చిన్నబ్బాయి, గోపాల్, అధిక సంఖ్యలో ట్రస్ట్ బాధితులు పాల్గొన్నారు.

## ఆదివాసి ట్రస్ట్ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

### -చైర్మన్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### -గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ



**డుంబ్రిగుడ, జూన్ 9, మేజర్‌న్యూస్:** ఆదివాసి ట్రస్ట్ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి చైర్మన్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి. సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అమాయక గిరిజనుల నుంచి ఐడీలు, సభ్యత్వం, విరాళాలు పేరుతో పదివేల నుంచి 12 వేల రెండు వందల వరకు కట్టించి మీకు మీ కుటుంబానికి, పిల్లలకు ఆర్థికంగా నెలకు కట్టిన ఐడీల బట్టి నెలకు 3000 నుంచి పదివేల వరకు నెలకు ఇప్పిస్తానని చెప్పి పిల్లలకు డాక్టర్లు, లాయర్లు గ్రామంలో మంచి నీటి సదుపాయం కల్పిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి రెండు లక్షల 30 వేల మంది సభ్యుల వద్ద నుంచి సుమారు 100 కోట్ల రూపాయలు వసూలు చేసి అమాయక గిరిజనులకు మోసం చేశారని చెప్పారు. మోసం చేసిన ట్రస్ట్ చైర్మన్ కోర్ర బాబు. బాలం నాయుడు, వైస్ చైర్మన్ కొయ్యం. చిన్న బాబాయ్ ఆస్తులు జప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షుడు పాంగి.

## విద్యా కుసుమానికి ప్రతిభా పురస్కారం



**చింతపల్లి, జూన్ 9, మేజర్‌న్యూస్:** స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ గురు కుల జూనియర్ కళాశాలలో ఎంపీసీ గ్రూప్ లో విద్య నభ్యసించుతున్న విద్యార్థి షేక్ నజీర్ భాషా (హాల్ టికెట్ నెంబర్: 2505213631) ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్స రంలో ప్రతిభ కనబరిచి నందుకు గాను షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ కు ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ మేరకు అల్లూరి జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీ డియట్ కు సంబంధించి 19 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి నందు కు గాను షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు చింత పల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ షేక్ నాజర్ వల్లి కుమారు డు షేక్ రఫీ, కరీమున్నిషా దంపతుల కుమారుడు షేక్ నజీర్ భాషా స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశా లలో (2023- 2025) విద్యా సంవత్స రంలో ఇంటర్మీడియట్ విద్య నభ్య సించి అత్యధిక 914/1000 మార్కు లు సాధించి కళాశాలకు గుర్తింపు తీసుకువచ్చాడు. ఈ నేపథ్యం లో ప్రభుత్వం విద్యార్థి ప్రతిభను గుర్తించి షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం అల్లూరి జిల్లా పాడేరు లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, తెదేపా పాడేరు నియోజకవర్గం గిడ్డి ఈశ్వరి ల చేతుల మీదుగా మెడల్ పాటు ప్రశంస పత్రం, నగదు బహుమతి (చెక్కు)ను అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచా ర్యుడు రామేశ్వరం, కళాశాల అధ్యా పకులు నజీర్ భాషాను అభినం దించారు. కళాశాల ప్రధానా చార్యు డు రామేశ్వరం మాట్లా డుతూ నజీర్ భాషా సాధించిన విజయం తమ కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచిం దన్నారు. విద్యార్థి కృషి, కుటుంబ సహకారం, అధ్యాప కుల ప్రోత్సా హం విజయానికి కారణమని వారు పేర్కొన్నా రు. ఈ సందర్భంగా విద్యార్థి షేక్ నజీర్ భాషా మాట్లా డుతూ తాను సాధించిన విజయా నికి ప్రధాన కారణం, కళాశాల అధ్యాపకులు, కుటుంబం, కళాశాల వాతావరణమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నజీర్ భాషా తండ్రి రఫీ పాల్గొన్నారు.

# రాష్టాన్ని నాలెడ్జి హబ్ తయారుచేయుటకు ఏర్పాట్లు...

## జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర

**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 9, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాలెడ్జి హబ్ గా తయారు చేయడానికి తీవ్రంగా కృషిచేస్తున్నారని అనకాపల్లి జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర ఎక్సయిజ్, భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం ఉదయం అనకాపల్లి పట్టణం స్థానిక పెంట కోట కన్వెన్షన్ హాల్ నందు జిల్లా విద్యా శాఖ మరియు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 - 2025 విద్య సంవత్సరంలో నిర్వహించిన 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో అధ్యదిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన అనకాపల్లి జిల్లాకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ - ప్రతిభ పూరస్కారాలు 2025 అవార్డులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర ఎక్సయిజ్, భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మరియు అనకాపల్లి లోకసభ ఎంపీ సి ఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, అనకాపల్లి, యలమంచిలి శాసనసభ్యులు కొణతల రామకృష్ణ, సుందరాపు విజయ్ కుమార్లతో కలిసి కలసి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ 2024-2025 సంవత్సరంలో విద్యా శాఖ నిర్వహించిన 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో అధ్యదిక మార్కులు సాధించి చక్కని ప్రతిభ కనబరిచి తల్లితండ్రులు కల నెరవేర్చిన విద్యార్థిని విద్యార్థులకు మరియు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాలెడ్జి హబ్ గా తయారు చేయడానికి తీవ్రంగా కృషిచేస్తున్నారని తెలిపారు. ఆరోజు విజన్ 20-20 వల్లా ఎన్నో విప్లవత్మక మార్పులను తీసుకువచ్చిన ఐ టి రంగాన్ని ప్రవేశ పెట్టిన గానత మన ముఖ్యమంత్రి వల్లే సాధ్యం అయింది అన్నారు. ఈ రోజు ప్రపంచం దేశాలలో ఎక్కడ చుసిన మన తెలుగువాడూ ఐ టి రంఘం లో రంస్తున్నారని తెలిపారు. మన ముఖ్యమంత్రి 2014-19 లో విద్యలో వ్యవస్థలో విప్లవత్మకమైన మార్పులు తీసుకురావడం వలన భారతదేశంలో మన రాష్ట్రం 3వ స్థానంలో ఉంటే, గత ప్రభుత్వ 2019-24 లో హయాంలో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వలన విద్యాలో మన రాష్ట్రం 19 వ స్థానంలో ఉందన్నారు. మన తెలుగు వాళ్లలో చాలామంది ఎంఎన్ సి కంపెనీ లలో సి ఈ ఒ లు గా పనిచేస్తున్నారని. భవిష్యత్ లో ఎటువంటి స్థాయిలో ఉన్న ఒక మంచి వ్యక్తిగా సమాజంలో నిలవాలన్నారు. షైనింగ్ స్టార్ కార్యక్రమం ప్రతి ఏడాది కొనసాగుతుందని, ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులకు రూ. 20 వేలు నగదు బహుమతి తో పాటు మెడల్స్, మొమెంటో లు అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో తట్టుకుని నిలబడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు విద్యార్థుల శారీరక, మానసిక దృఢత్వం పెంచడానికి పలు కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. పదవ తరగతి పరీక్షలో 500 నుండి 600 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన జిల్లాలో 24 మండలాల నుండి అన్ని వర్గాల విద్యార్థులను ప్రతిభ మరియు వర్గాలు ఆధారంగా



మండలానికి 6 గురు ఒ సి -2, బీసీ -2, ఎస్సీ -1, ఎస్టీ -1, మరియు జిల్లాలో వికలాంగత్వం కలిగిన విద్యార్థుల 9 మందికి చొప్పున మొత్తం జిల్లాలో 153 మందిని ఎంపిక చేసి ఒక్కో విద్యార్థికి 20 వేల రూపాయల నగదు బహుమతితో పాటు, ప్రశంస పత్రం మరియు మెడల్ తో సత్కరించడం జరిగిందన్నారు. అలాగే జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన వర్గాల వారీగా ఒ సి -6, బి సి -7, ఎస్సీ -5, ఎస్టీ -7, మైనారిటీ -4, మొత్తం 32 విద్యార్థిని విద్యార్థులకు 20 వేల రూపాయల నగదు బహుమతితో పాటు ప్రశంస పత్రం మరియు మెడల్ తో సత్కరించడం జరిగిందన్నారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతల రామ కృష్ణ మాట్లాడుతూ ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అత్యధిక మార్కులు సాధించిన 10వ తరగతి, ఇంటర్మిడియట్ విద్యార్థినీ విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులు అందజేయడం చాలా సంతృప్తిగా ఉందన్నారు. అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్ అయిషా, జిల్లా విద్యా శాఖ అధికారి జి అప్పారావు నాయుడు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి బి సుజాత, సమగ్ర శిక్ష జిల్లా అదనపు ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఆర్ జయ ప్రకాష్ , వివిధ రాష్ట్ర గవర, గృహ నిర్మాణ, వేలమ కార్పొరేషన్ల చైర్మన్లు మళ్ల సురేంద్ర, బత్తుల తతీయ్య బాబు, పి వి జి కుమార్, జిల్లాలో అన్ని మండలాల పాఠశాలల, కళాశాలల ఉపాధ్యాయలు, విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.